

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 342 పేజీలు: 12 వెల: 6.50

'ఆప్'కు బెంగాల్ టిఎంసి మద్దతు

ఇస్రో నూతన సారథిగా నారాయణన్

9లో

# దేశాభివృద్ధిలో ఎపి కీలకం



బుధవారం విశాఖలో జరిగిన బహిరంగసభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి లోకేష్

### ఆంధ్రుల అభిమానం మరువలేను..

### విశాఖలో బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు

### గ్రీన్ హైడ్రోజన్‌కు అధిక ప్రాధాన్యం

### మొబైల్ తయారీలో శ్రీసిటీ ప్రపంచానికే దిక్సూచి

### రాష్ట్రంలో 70 రైల్వేస్టేషన్ల అభివృద్ధి: ప్రధాని మోడీ

### ఇన్ని ప్రాజెక్టులు ఒకేసారి చరిత్రలోనే అపూర్వం: సిఎం చంద్రబాబు

### నిర్భర భారత్, స్వచ్ఛ భారత్ అభివృద్ధి మంత్రాలు: డి.సిఎం పవన్

**విశాఖపట్నం, జనవరి 8, ప్రభాత వార్త:** 'ఆంధ్ర ప్రజల ప్రేమ మరియు అభిమానానికి నా కృతజ్ఞతలు. నా అభిమానాన్ని మీమీద చూపించడానికి అవకాశం ఇప్పుడు లభించింది. సింహాచల లక్ష్మీ నరసింహ స్వామికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను' అంటూ ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మీ ఆశీర్వాదంతో దేశంలో 40 సంవత్సరాల తర్వాత మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోడీ చెప్పారు. 'విశాఖ ప్రజల స్వాగతం చూశాను. చంద్రబాబు చెప్పిన విషయాలను గౌరవిస్తూ, రాష్ట్ర ప్రజలు నాపై చూపిన విశ్వాసాన్ని చెక్కుచెదరనీయనని' ప్రధాని మోడీ భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సహకారం అయితేనే దేశం బాగుపడుతుందని, ఆంధ్ర ప్రజలకు సహకారం అందించడమే తమ లక్ష్యం అని మోడీ అన్నారు. 2047 సంవత్సరానికి రెండున్నర ట్రిలియన్ డాలర్ల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌తో భుజం భుజం కలిపి నడుస్తామని మోడీ చెప్పారు. ఈరోజు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను శంకుస్థాపన, ప్రారంభత్సవాలు చేశాను. ఇది ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్న ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఏపీలో ఐ.టి >>2

**2.08 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు** 2లో



విమానాశ్రయం నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయందాకా జరిగిన భారీ రోడ్‌షోలో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డి. సిఎం పవన్ కల్యాణ్

# ప్రధాని మోడీకి జన నీరాజనం

### రోడ్‌షో పొడవునా ప్రధానికి బ్రహ్మరథంపట్టిన విశాఖవాసులు

**విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖలో నిర్వహించిన రోడ్‌షోలో విశాఖవాసులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్నం చేరుకున్న పిఎం ఐఎన్ఎస్‌డేగా నుంచి సాయంత్రం స్థానిక సిరిపురం జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఓపెన్ టాప్ వాహనంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రోడ్ షో >>2

# ఇంటర్ విద్యలో సంస్కరణలు

### వచ్చే విద్యాసంవత్సరంనుండి ఫస్టియర్ పరీక్షలు తొలగింపు!

### ఇంటర్నల్ మార్కులు, ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు

### తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడి



**విజయవాడ, జనవరి8, ప్రభాత వార్త ప్రతినిధి:** ఇంటర్ విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకొనున్నట్లు ఇంటర్ విద్యామండలి (బిఐఇ) కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌లో ఎన్‌సిఇఆర్టీ పాఠ్యపుస్తకాలు ప్రవేశపెడుతున్నామన్నారు. ఇప్పటికే 15 రాష్ట్రాల్లో ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలను ఇంటర్‌లో ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. సిలబస్, పాఠ్యపుస్తకాలను పూర్తిగా మార్చడంతోపాటు కొత్త సబ్జెక్టుల కాంబినేషన్‌లో మార్కుల విధానంలోనూ మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్నల్ మార్కుల విధానం ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. దీంతో నీట్, జెఇఇ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని వివరించారు.

సైన్స్, ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా ఇంటర్మీడియేట్ విద్యలో సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నామని కృతికా శుక్లా తెలిపారు.. ఇంటర్మీడియేట్ విద్యా మండలి ప్రతిపాదిత విద్యా సంస్కరణలపై బుధవారం తాడేపల్లిలోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యదర్శి కృతికా శుక్లా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో >>2



తిరుపతి విష్ణునివాసం వద్ద టోకెన్లకోసం తోపులాట దృశ్యం

# తిరుపతిలో తొక్కిసలాట: ఆరుగురు మృతి

### దర్శనం టోకెన్ల కోసం విష్ణునివాసం వద్ద భారీ రద్దీ

### నియంత్రణలో పోలీసుల వైఫల్యం

**తిరుపతి,జనవరి 8ప్రభాతవార్త:** వైకుంఠద్వార దర్శన టోకెన్లుకోసం భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రించి కట్టడిచేయడంలో అటు టిటిడి అధికారులు ఇటు పోలీసుయంత్రాంగం ఘోర వైఫల్యంతో ఆరుమంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. భారీగా తరలివచ్చిన భక్తులు తిరుపతిలోని శ్రీనివాసం, >>2

# అమరావతిలో రూ.11,467కోట్ల పనులకు ఆమోదం

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో రూ.11,467 కోట్లతో పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనామోదాన్ని ఇచ్చింది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ నిర్వహించిన వేర్వేరు సిఆర్‌డిఎ అథారిటీ సమావేశాల్లో తీసుకున్న పనులను చేపట్టేందుకు గానూ ప్రభుత్వం ఈ పాలనామోదాన్ని జారీ చేసింది. మొత్తం 20 ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఎకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజధాని పరిధిలోని వివిధ నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు సిఆర్‌డిఎ కమిషనర్‌కు అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. రికార్డు స్థాయిలో అమరావతిలో భవన నిర్మాణం చేపట్టాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.గతంలో నిర్మాణ దశలో ఆగిన పనులను ముందస్తుగా పూర్తి చేసే దిశలో కార్యచరణ సాగుతుంది.ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకురుణం మంజూరు చేయటంతో అమరావతిలో పనుల్ని పరుగెత్తించే >>2

# దేశానికి చారిత్రక అవసరం 'జమిలి'

### జెపిసి ముందు ఎన్డీయె ఎంపీల వివరణ

**న్యూఢిల్లీ, జనవరి 8:** ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం ప్రవేపెట్టిన బిల్లు దేశానికి అత్యవసరమని విధిగా అమలుచేయడంవల్ల అధిక వ్యయం ఆదా అవుతుందని, అంతేకాకుండా దశలవారీగా రాష్ట్రాలు, లోక్‌సభలకు జరుగుతున్న ఎన్నికల వల్ల సుదీర్ఘ వ్యవస్థగా మారుతున్నదని, ఒకేదేశం ఒకే ఎన్నిక బిల్లులు చట్టరూపంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని బిజెపి ఎంపిలు పేర్కొన్నారు. వన్‌నేషన్ వన్‌ఎలక్షన్‌కోసం ఏర్పాటుచేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశం బుధవారం తొలిభేటీ జరిగింది. కమిటీ ఛైర్మన్ పిపిచౌదరి అద్యక్షతన జరిగిన సమావేశంలో లాకమిషన్, న్యాయశాఖ అధికారులు కమిటీ సభ్యులకు సంక్షిప్తంగా బిల్లు అంశాలను వివరించారు. అలాగే బిల్లులో ఉన్న కీలక సెక్షన్లను కూడా వివరించారు. ఎన్డీయే పక్ష సభ్యులు ఈ బిల్లు అత్యవసరమని ప్రకటిస్తుంటే విపక్ష ఇండియా కూటమి పార్టీలసభ్యులు మాత్రం విమర్శిస్తున్నారు.

రాష్ట్రాల హక్కులను ఈబిల్లు హరించి వేస్తున్నదని వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో కోవింద్‌కమిటీ నివేదిక వివరాలనుసభముందు ఉంచారు. సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్‌ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుత ఈ బిల్లు అమలు కువస్తే ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయని ప్రశ్నించారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించిన ^పక్షంలో ఎంతమేర ఆర్థికంగా వ్యయభారం తగ్గుఉతందని, ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయని వివరాలు కావాలని ఆమె కోరారు.




బుధవారం రాజమహేంద్రవరంలో జరిగిన తెలుగుసభలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందజేస్తున్న చైతన్య రాజు. చిత్రంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు

# తెలుగు మాట్లాడేవారికే ఓటు వేయండి

### పాలన తెలుగులోనే జరగాలి

### జిజియులో జరిగిన తెలుగు మహాసభలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో జనవరి 8 ప్రభాతవార్త:** తల్లి లాంటి తెలుగు భాషను కాపాడుకుని, ఆంగ్ల భాష వ్యామోహం తగ్గించుకుంటూ తెలుగు భాష వికాసం ఉద్యమంగా సాగాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు రానివాడు తెలుగువాడే కాదని భాషపోతే శ్వాస ఆగినట్లున్నారు. తెలుగు మాట్లాడే వారికే ఓటు వేయాలని, తెలుగులోనే ఉత్తర్వులు ఉండాలని, తెలుగులోనే పాలన చేయాలని ఆయన అన్నారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) ప్రాంగణంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న 2వ ప్రపంచ తెలుగు మహాసభలు బుధవారం ఘనంగా ప్రారంభమైనాయి. కులపతి కలిదిండి వివి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వెంకయ్య నాయుడు >>2





బుధవారం విశాఖలో జరిగిన ప్రధాని బహిరంగసభకు హాజరైన జనసందోహం

# దేశాభివృద్ధిలో ఏపి కీలకం

>> అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ ఉన్న నైపుణ్యంతో రాష్ట్రం సర్వతో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని నమ్మకం తనకు ఉందని ప్రధాని మోడీ చెప్పారు. దేశంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ కి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని భవిష్యత్తులో పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్ హబ్ని అభివృద్ధి చేసే ప్రాంతాలలో విశాఖ ఒకటిగా నిలుస్తుంది అని అన్నారు. దేశంలోని మూడు రాష్ట్రాల్లో బల్క్ డ్రగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, అందులో విశాఖ ఒకటి అని మోడీ పేర్కొన్నారు. వీటి ద్వారా ఈ రంగంలో పరిశోధనలకు అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతి నవయుగ పట్టణీకరణకు కేంద్రంగా ఉండబోతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేశామని, అలాగే చెన్నై, బెంగళూరు ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధి చేయుట ద్వారా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయని ప్రధాని వివరించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, తయారీ రంగంలో అగ్రగామిగా నిలవాలన్నది తమ ఆకాంక్ష అని మోడీ పేర్కొన్నారు. ఇందుకు శ్రీ సిటీ ప్రపంచంలోని అత్యుత్తమైన ర్యాంకింగ్ సాధించుకుని దేశానికి మొబైల్ తయారీ రంగంలో దిక్సూచిగా నిలవబోతోందని మోడీ చెప్పారు. విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి పునాది వేస్తున్నాం. ప్రత్యేక రైల్వే కావాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి ఈ ప్రాంత వాసులు వినిపిస్తున్నారు. వారి కల ఈరోజు సాకారం అయిందని మోడీ చెప్పారు. ఈ రైల్వే జోన్ రాక వలన ఈ ప్రాంతంలో వ్యవసాయ, ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఏపిలో అమృత భారత స్టేషన్ పథకంలో భాగంగా 70 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని ప్రధాని మోడీ వివరించారు. ఏపికి 7 వందే భారత్, అమృత భారత రైళ్లను కూడా కేటాయించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో మౌలిక సదుపాయాల విప్లవం వలన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. రెండున్నర ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖపట్నం ఎంత దోహదపడుతుందని మోడీ వివరించారు. సముద్ర సంబంధిత అవకాశాలు వినియోగించుకోవడానికి విశాఖలో ఉన్న ఫిషింగ్ హార్బర్ని మరింత అభివృద్ధి చేయబోతున్నామని చెప్పారు. ఆంధ్రాలో మత్స్యకారుల వ్యాపారాలు పెరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, మత్స్యకారులకు అనేక సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. దేశంలోని ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మేలు జరగాలన్న లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పని చేస్తుందని మోడీ వివరించారు.

**నా రాజకీయ జీవితంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎప్పుడు చూడలేదు: చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇంత గొప్ప కార్యక్రమం తాను ఎప్పుడూ చూడలేదని అన్నారు. 'ఇది చారిత్రాత్మకమైన రోజు. రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయల వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయటం ఇది నా రాజకీయ చరిత్రలో మొట్ట మొదటిసారిగా చూస్తున్నాను' అని అన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం భూమి అడిగితే ఇవ్వడానికి ఇష్టపడలేదని గత ప్రభుత్వం అయితే, తమ ప్రభుత్వం 52 ఎకరాల భూమిని ఇచ్చి రైల్వే జోన్ ఏర్పాటుకు అంకురార్పణ చేసింది అని చెప్పారు. ఆసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజలకు దగ్గరైన వ్యక్తి నరేంద్ర మోడీ అని చంద్రబాబు కితాబు ఇచ్చారు. నరేంద్ర మోడీ కేవలం ఉత్తరాదికి పరిమితం కాదు.. దేశం మొత్తం మెచ్చుకునే నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. భవిష్యత్తులో ఈ పార్టీల కలయిక కొనసాగుతుందని అని చంద్రబాబు స్పష్టం చేశారు. హర్యానా, మహారాష్ట్రల్లో ఎన్నికలు జరిగితే అక్కడ తిరుగులేని మెజార్టీతో ఎన్డీఏ గెలిచిందని ఇది నరేంద్ర మోడీ చరిష్మాని చంద్రబాబు మోడీని కీర్తించారు. ఢిల్లీ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని చంద్రబాబు జోస్యం చెప్పారు. అభివృద్ధి, సంస్కరణలు,సుపరిపాలన తో నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. 2029 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో నిలుస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. విభజన తర్వాత ఏపికి న్యాయం జరగలేదని భావించిన నరేంద్ర మోడీ ఏపిని బలోపేతం చేయడానికి మోడీ చర్యలు తీసుకున్నారని చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు అనేక యూనివర్సిటీలను రాష్ట్రానికి కేటాయించారని.. రాష్ట్ర పునర్నిర్మాణానికి మోడీ అందించిన సాయం మరువలేనిదని చంద్రబాబు నాయుడు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నిటినీ పూర్తిగా అమలు చేసే బాధ్యతని తాను తీసుకుంటానని సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తాం అని అన్నారు. విశాఖ, రాష్ట్రానికి ఆర్థిక రాజధానికి అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఫార్మా వంటి అనేక పరిశ్రమలతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలియజేశారు. భీమావరంతి రాజధానికి మీరు శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతో అద్భుతమైన, ఆంధ్రమైన రాజధాని నిర్మిస్తాను. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, నదులను అనుసంధానం చేస్తామని చంద్రబాబు వేదికపై నుంచి మోడీకి తెలియజేశారు. దేశం ఒడిదుడుకుల్లో ఉన్న సమయంలో మోడీ ప్రధానమంత్రిగా బాధ్యత స్వీకరించి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారని అన్నారు. నరేంద్ర మోడీ కేవలం భారత ప్రధాని మాత్రమే కాదని, ఆయన గ్లోబల్ లీడర్ అని కొనియాడారు. విధ్వంస పాలకుల వలన రాష్ట్రం బాగుపడదు. అభివృద్ధిని కాంక్షించే వారిని ప్రభుత్వంలో నిరంతరం కొనసాగేలా ప్రజలు ఆలోచన చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ, ఏపీలో కూటమి ప్రభుత్వాలు అధికారంలు ఉండటే డబుల్ ఇంజన్ స్పీడ్తో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సనాతనం, సత్యంతలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజలతో మమేకమై పనిచేస్తే అది ఆత్మ నిర్భర భారత్ అవుతుంది అని అన్నారు. అదే కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పరిశుభ్రత గురించి తెలియజేస్తూ సాగితే అది స్వచ్ఛభారత అవుతుంది. దేశభక్తి చాటి చెప్పుకుంటున్నాయిస్తే బలిష్టమైన భారతదేశం అవుతుంది. ఒక బలమైన భారత్ కోసం నాలుగున్నర దశాబ్దాలుగా పరితపిస్తూ అవమానాలను భరిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ భారతదేశంలోని బలమైన ఆర్థిక శక్తిగా మోడీ నిలబెట్టారని పవన్ కళ్యాణ్ అన్నారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల ప్రవేశించి రెవెన్యూ మంత్రిగా ఆర్థిక మంత్రిగా మొదలై తెలుగుదేశానికి రథసారథిగా నిలిచి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చాణిక్యుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని నమ్మారు.. నిలబడ్డారు అందుకే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి ప్రాజెక్టు మనకు వస్తున్నది అన్నారు. రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడితో ఏర్పాటు అవుతున్న ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తుంది అందుకు మోడీకి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అమరావతి రాజధానికి సహకారం, హైవేల నిర్మాణానికి పెట్టుబడులు, రక్షిత మంచినీటి ప్రాజెక్టులు మంజూరు, మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా నరేంద్ర మోడీ రోడ్ల నిర్మాణానికి బొరవ తీసుకున్నారంటే అది చాలా గొప్ప విషయం అని అన్నారు. ఏ రాష్ట్ర, ఏ ప్రాంతం వెనకబడి ఉండకూడదనే ఆలోచనతోనే ఇంత భారీ పెట్టుబడులు ఉత్తరాంధ్రకు ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. అభివృద్ధికి ఆస్కారమే లేదు అని చెప్పుకునే పరిస్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రప్రదేశ్ అనే చెప్పే స్థితికి తీసుకొచ్చారు. దీనికి సమర్థవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ రాష్ట్రానికి అండగా మోడీ ఉండటమే కారణమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ప్రధాని మోడీకి దీర్ఘాయుష్షు ఇవ్వాలని, లక్ష్మీ నరసింహ స్వామి ఈ దేశాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ న.మో ప్రధాన మంత్రి అర్థం మార్చారు. నమో పేదవాళ్లకు విశ్వాసం.. నమో పేదల చిరునవ్వు నమో అన్నదాతల కళ్ళలో ఆనందం. అసమర్థ పాలన వలన రాష్ట్రం విడిపోయింది.అలాంటి సమయంలో మన రాష్ట్రానికి మోడీ ఆక్సిజన్ అందించారని లోకేష్ చెప్పారు. పోలవరంతో సహా అనేక ప్రాజెక్టులకు నిధులు విడుదల చేశారని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్ట్ పనులు వేగవంతం అయ్యాయి. వెయ్యి రూపాయలు పెన్ పెన్షన్ పెంచడానికి గత ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టిందని.. కానీ ఒకే ఒక సంతకంతో చంద్రబాబు వెయ్యి రూపాయలు పెన్షన్ని పేదలకు అందించారని లోకేష్ తెలియజేశారు. చంద్రబాబు నాయుడు త్వరలో మెగా డీఎస్సీ ప్రకటించబోతున్నారని చెప్పారు.

## ప్రధాని మోడీకి జన నీరాజనం

>> లో పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రధాని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రజల నుంచి పూల వర్షంతో నీరాజనాలు అందుకున్నారు. సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు సుమారు కిలో మీటరు మేర భారత ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వాహనంపై నుంచి ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసి ముందుకు సాగారు. ఈ రోడ్ షోలో కూటమి నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కాగా మోదీ.. మోదీ..నామస్మరణతో విశాఖ ప్రాంతం మారుమోగింది. మోదీ, చంద్రబాబు, పవన్ రోడ్ షో పట్ల విశాఖ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 2.08 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల వాసులు మునుపెన్నడు చూడని అభివృద్ధిని చూడబోతున్నారు. ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజువేసే స్థితి నుంచి.. ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు క్యూ కట్టే పరిస్థితి ఏర్పడింది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉమ్మడి కృషి ఫలితంగా ఇది సాధ్యమైంద ని చెప్పక తప్పదు. కేంద్రం ఎప్పుడు ఉత్తరాదిపైనే మమకారం చూపిస్తోందని, దక్షిణాదిని విస్తరించిందన్న ఆరోపణకు ప్రధాని మోదీ తెరదించారు. ఏకంగా 2. 08 లక్షల కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టులను ఉత్తరాంధ్రలో నెలకొల్పి దక్షిణాది పట్ల తనకున్న విధేయతను చాటుకున్నారు. ఈ ప్రాజెక్టులన్నీ అందుబాటులోకి వస్తే 70 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. విశాఖ వేదికగా బుధవారం జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ 2. 08 లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం సమీపంలోని పూడిమడక వద్ద అత్యాధునిక ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. హరిత ఇంధనం, సుస్థిర భవిష్యత్తుకు తొలి అడుగు పడింది. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్లో భాగంగా ఇదే తొలి గ్రీన్ హైడ్రో జన్ హబ్. ఈ ప్రాజెక్టు పెట్టుబడి దాదాపు రూ. 1,85,000 కోట్లు. 20 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాల్లో పెట్టుబడి ఇందులో భాగం. తద్వారా, రోజుకు 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థంతో ఇది దేశంలోని అతిపెద్ద సమీకృత గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటిగా మారింది. దానితోపాటు హరిత మిథనాల్, హరిత యూరియా, పర్యావరణ హిత వైమానిక ఇంధనం సహా రోజుకు 7500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులను అందించగల సామర్థం ఉన్న ఈ ప్రాజెక్టు ప్రధానంగా ఎగుమతి మార్కెట్ ను లక్ష్యంగా పని చేస్తుంది. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలన్న లక్ష్యం దిశగా భారత్ కు ఈ ప్రాజెక్టు విశేషంగా సహాయపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో రూ. 19,500 కోట్ల విలువైన వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా పలు ఇతర ప్రాజెక్టులతోపాటు విశాఖపట్నంలో దక్షిణ తీర రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఆరోగ్య, రక్షణ సదుపాయాల కల్పనతోపాటు చౌక ధరల్లో వైద్యాన్ని అందించాలన్న ప్రధాని దార్శనికతలో భాగంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో భారీ ఔషధ పార్కుకు ప్రధానమంత్రి మోడీ బుధవారం శంకుస్థాపన చేశారు.

## ఆరుగురు మృతి

>> బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల, సత్యనారాయణపురంలోని కౌంటర్లవద్ద బుధవారం రాత్రి పెద్దతోపులాటలో క్రిందపడిన భక్తులపై ఇతర భక్తులు తొక్కిసలాటతో ఈ విషాదం జరిగింది. పూర్తిగా టిటిడి ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం అవగాహనలోపంతో, నియంత్రణలో వైఫల్యమే భక్తులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రాత్రి జరిగిన ఈవిషాద సంఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

దర్శన టోకెన్ల కోసం వచ్చి ఇంత భారీగా భక్తులు మృతిచెందడం వైఫల్యంగానే సిఎం పేర్కొన్నారు. కాగా భక్తులను దర్శనాలకు రమ్మని టోకెన్లు జారీకంటే ముందే టోకెన్లు ఇవ్వడంతోనే ఈ తొక్కిసలాట జరిగిందనేది అక్కడ ప్రత్యక్షసాక్షుల భక్తుల మాటలు.వైకుంఠద్వార దర్శన ఉచిత టైమ్స్లాట్ టోకెన్లు కోసం భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య తోపులాట, తొక్కిసలాట జరగడంతోనే ఆరుమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 20మందికిపైగా భక్తులు తీవ్ర అస్వస్థతకు గురవడం జరిగింది.

## 'మాజీ'లకు రేపు ద్వారదర్శనం ఉండదు!

### 11నుండి తొమ్మిది రోజులు అనుమతి

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(రేపు) మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి వెల్లడించింది. వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిది రోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుంది. పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశంఉండదు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు.

# ఇంటర్ విద్యలో సంస్కరణలు

>> తీసుకువచ్చే సంస్కరణల ఫలితాలు 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయమని అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇందుకు జనవరి 26, 2025 లోపు వారి అభ్యంతరాలను, సూచనలను అదే విధంగా విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు పూర్తిగా తొలగించేలా ప్రతిపాదనలు తీసుకొచ్చినట్లు కృతికా శుక్లా వివరించారు. ఇందుకు తల్లిదండ్రుల, విద్యార్థుల అభిప్రాయాలను అనుసరించి నిర్ణయం ఉంటుందన్నారు. సంస్కరణల్లో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరాంతర పరీక్షల తొలగింపు అంశం ప్రతిపాదనల్లో ఉందన్నారు.ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు పూర్తిగా కళాశాలలే సొంతంగా నిర్వహించుకుంటాయన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలనే బోర్డు నిర్వహిస్తుందన్నారు. ఇవన్నీ కేవలం ప్రతిపాదనలేనని విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు తీసుకుని అమలు చేస్తామని తెలిపారు. ఈనెల 26లోగా సంస్కరణలపై సలహాలు, సూచనలు పంపాలన్నారు. ఇంటర్ బోర్డు వెబ్సైట్లో ప్రతిపాదిత సంస్కరణల వివరాలు అందుబాటులో ఉంటాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. 2025-26 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎన్సిఇఆర్టి పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టారని, నీట్, జెఇఇ వంటి జాతీయ స్థాయి పోటీపరీక్షలను దృష్టిలో ఉంచుకుని,మేధావులు,విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సంస్కరణల్లో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా కళాశాలలు అంతర్గతంగా ప్రథమ సంవత్సర పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 26లోగా సంస్కరణలపై సలహాలు, సూచనలు పంపాలని ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా కోరారు. కొత్త ముసాయిదా ప్రకారం ఇంటర్ పరీక్షల విధానంలో కూడా సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు.

ప్రతి సబ్జెక్టులో ఇంటర్నల్ మరియు ప్రాక్టికల్స్ తప్పనిసరన్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, ఖాళీలను పూరించడం, ఏకపద సమాధానాలు వంటి వాటికి మార్కుల్ని ప్రతిపాదించారన్నారు. వ్యాసరూప ప్రశ్నలకు 8 మార్కులకు బదులు 5/6 మార్కులు కేటాయించాలని భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి. సుబ్బారావు, అకడమిక జాయింట్ సెక్రటరీ బి. విజయభారతి, ఈఆర్టీడబ్లూ రీడర్ ఎస్. కృష్ణ కాంత్, పరీక్షల ఓఎస్డీ వీ. రమేష్ తదితరలు పాల్గొన్నారు. ఏపీలో 10వ తరగతి పబ్లిక్, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ ను సైతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి విడుదల చేసిన షెడ్యూల్ విద్యార్థుల మానసిక స్థితికి అనుగుణంగా తయారు చేసినట్లుగా చెప్పవచ్చు. ప్రతి పరీక్షకు ఒకటి లేదా రెండు రోజులు కాల వ్యవధి ఉంచి, విద్యార్థులు మరింతగా సమయం తీసుకుని ఉన్నత మార్కులు సాధించేలా షెడ్యూల్ ప్రకటించారు.ఇక ఇప్పుడు విద్యావ్యవస్థకు సంబంధించి మరో కీలక నిర్ణయాన్ని మంత్రి నారా లోకేష్ తీసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డుకు ప్రభుత్వం ఓ సూచన చేసింది. రానున్న విద్యా సంవత్సరం నుండి ఇంటర్ ఫస్టియర్ పరీక్షలను పూర్తిగా తొలగించేలా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కేవలం ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహించాలని, రెండు సంవత్సరాలు పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం నేపథ్యంలో ఉన్నత విద్య వైపు మక్కువ చూపడం లేదన్న అభిప్రాయం రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విధానం అమలు చేసేందుకు ఈనెల 26 వరకు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి తగిన సలహాలు సూచనలను తీసుకోనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటన జారీ చేసింది.

# పనులకు ఆమోదం

>> దుకు సిఆర్డిఏ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్లు వరుస టెండర్లను జారీ చేస్తున్నాయి. తాజాగా ఈ రెండు సంస్థలు కలిపి రూ.2,514 కోట్ల అంచనాలతో టెండర్లను పిలిచాయి. రాజధానిలో రోడ్ల నిర్మాణం లాంటి ట్రంక్ ఇన్ ఫ్రాతో పాటు, భూగర్భ విద్యుత్ కేబుళ్ల కోసం యుటిలిటీ డక్ట్లు, వరదనీటి కాలువలు, సీవరేజి, అవెన్యూ ప్లాంటేషన్, గెజిటెడ్ అధికారులు, క్లాస్ 4 ఉద్యోగుల అపార్ట్మెంట్లలో మిగిలిన పనులు చేపట్టేందుకు ఈ టెండర్లను జారీ చేశారు.

# రూ. 25 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

### ఆంధ్రా నుంచి తమిళనాడుకు రవాణా, ఆరుగురి పట్టివేత



సరిహద్దుల్లో పట్టుబడిన గంజాయిని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**తడ, జనవరి 8 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి తమిళనాడుకు తరలిపోతున్న 25 లక్షల 50 వేల రూపాయలు విలువైన గంజాయిని బుధవారం సరిహద్దుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలోనాయుడుపేట, గూడూరు డిఎస్పీలు, తడ, చిల్లకూరు పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. తమిళనాడుకు చెందిన ఐదుగురు, పుత్తూరుకు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణా, అందులో పాల్గొన్న వారి నుంచి మూడు కార్లు కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం సాధారణంగానే సరిహద్దుల్లో పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. తడకు అతి దగ్గరలో ఉన్న శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద తనిఖీలు జరుపుతుండగా తమిళనాడు వైపు వెళుతున్న ఒక కారును అనుమానించి పట్టుకున్నారు. ఇందులో 9.5 లక్షలు విలువైన 28 కిలోల గంజాయిని గుర్తించారు. వెంటనే తడ ఎస్ఐ కొండప్పనాయుడు, సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబులు జిల్లా కేంద్రానికి సమాచారం అందించారు. తడ వద్ద పట్టుబడిన నిందితులను విచారించగా, వారు తమకు గంజాయిని అమ్మిన వారి వివరాలు అందజేశారు. తడ పోలీసులకు పట్టుబడిన వారిలో ప్రధాన నిందితుడైన తమిళనాడుకు చెందిన షారుఖ్ఖాన్ గతంలో హత్య కేసు, ఎన్డిపిఎస్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతనితో పాటు గుమ్మిడిపూండి వద్ద స్వామిరెడ్డికండ్రిగకు చెందిన అరుణ్ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. వారిచ్చిన సమాచారం మేరకు పుత్తూరులో గతంలో హోంగార్డుగా పనిచేసి తొలగించబడిన పసుపులేటి గిరిబాబు, తమిళనాడుకు చెందిన ఎం.మదన్కుమార్, పంజనాదన్ అజయ్, ఎం.తిరుబాకరన్లు గంజాయి అమ్మినట్లుగా నిర్ధారించుకొని గూడూరు డిఎస్పీ పరిధిలోని చిల్లకూరు పోలీసుస్టేషన్కు సమాచారం అందించారు. అక్కడ కోట క్రాస్రోడ్డు సమీపంలో కడివేడు గ్రామం వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 72 కిలోల గంజాయి, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ సుమారు 16లక్షలు ఉంటుందని పోలీసులు చెప్తున్నారు. గూడూరు డిఎస్పీ రమణకుమార్, రూరల్ సిఐ కిషోర్బాబు, చిల్లకూరు ఎస్ఐ సురేష్బాబు, రూరల్ ఎస్ఐ మనోజ్కుమార్ తదితరులు అక్కడ ముద్దాయిలను, గంజాయిని పట్టుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి తదితరులు సంఘటన స్థలాలకు వెళ్లి పరిశీలించి పెద్దమొత్తంలో గంజాయిని, ఒకేసారి ఆరుగురు నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను అభినందించారు.ఎస్ఐ కొండప్పనాయుడుతో పాటు హెడ్ కానిస్టేబుల్ నారయ్య, పిసిలు విజయ్, నాగరాజు, శివ కుమార్, సుబ్రహ్మణ్యం, సురేష్ తదితరులను పలువురు అభినందించారు.

# తెలుగు మాట్లాడేవారికే ఓటు వేయండి

>> ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ బ్రిటిషు వారు కొన్ని పదాలు, పేర్లు పలకలేక, చాలా పేర్లు, పదాలు మార్చేసి, తద్వారా మన భాషను, సంస్కృతిని చెడగొట్టారని వాటిని మనం సరిదిద్దుకోవాలన్నారు. ఆదికవి నన్నయ, సాంఘిక సంస్కరణలు తెచ్చిన కందుకూరి వీరేశలింగం, అలాగే ఎందరో పండితులు, సాహితీ వేత్తలు భాషను సుసంపన్నం చేసారని తెలిపారు.తెలుగు వారు తమిళనాడు పదిశాతం, మహారాష్ట్ర రెండు శాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో 13.2 శాతం ఉన్నారని చెప్పారు. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలలో అపార విజ్ఞానం ఉందని వెంకయ్య నాయుడు చెప్పారు. సంస్కృతంలో ఉన్న చాలా విషయాలు తెలుగులోకి అనువదించారని, ఇంకా అలాంటి ప్రయత్నం జరగాలని, సంస్కృతాన్ని రక్షి ంచుకోవాలన్నారు. ఆంగ్లంలో 2లక్షల పైగా పదాల ు మాత్రమే ఉండగా, తెలుగులో ఆరు లక్షల పదాలు ఉన్నాయని, పదాలు విజ్ఞానంతోనే పుడతా యని చెప్పారు. తెలుగు రాకపోవడం వలన నేల ఉసిరి, పునర్వ ఆకు, వంటివి కూడా తెలియని పరిస్థితి వస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఎస్, ఐపీఎస్ అధికారులు, మార్వాడీలు, ఇతర రాష్ట్రాల వాళ్ళ ఆంధ్రాలో ఉంటూ తెలుగు నేర్చుకుని చక్కగా మాట్లాడుతుంటే మనం ఎందుకు నేర్చుకోలేమని ఆయన ప్రశ్నించారు. తెలుగు భాష వికాసం కోసం అందరూ కృషి చేయాలని, ముఖ్యంగా సినిమాలలో కూడా పాటలు రాసేవాళ్ళు, సంభాషణలు రాసేవాళ్ళ తెలుగులోనే రాయాలని, ఆంగ్ల పదాలు వీలైనంత మేరకు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచంలో 600భాషలు అంతరించాయని లెక్కలు చెబుతున్నాయని వెంకయ్య నాయుడు పేర్కొంటూ ఇలాంటి పరిస్థితి తెలుగు భాషకు రాకుండా చూడాలన్నారు. తెలుగును ప్రేమించు, ప్రోత్సహించు, కాపాడు అని ఆయన పిలుపు నిచ్చారు. మన కట్టు బొట్టు, ఆట పాట యాస, గోస అన్నీ కాపాడుకోవాలన్నారు. మరో ముఖ్య అతిథి మహాసహస్రావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు మాట్లాడుతూ ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విధిగా తెలుగు మాధ్యమమే ఉండాలని, అలాగే డిగ్రీ వరకు తెలుగు పాఠ్యాంశం ఉండాలన్నారు. ఇందు కోసం ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు. ఈ సందర్భంగా డా.గరికిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి, రాష్ట్ర అధికార భాషా సంఘ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని కోరినపుడు ఇదే విషయం చెప్పానని అన్నారు. ఈ రెండు పనులు జరగనప్పుడు భాషా సంఘం ఉన్నా ప్రయోజనం లేదని, అలాగే ఈ రెండు అమలయితే భాషా సంఘంతో పనిలేదని ఆయనఅన్నారు. భాషకోసం అందరూ ఉద్యమించాలన్నారు. ఎల్ కె జి యూకేజీ కాకుండా శిశు బాల కేంద్రాలుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. తెలుగు కాకపోతే మరో భాష తీసుకోవచ్చనే అవకాశం ఇవ్వకుండా డిగ్రీ వరకు విధిగా తెలుగు పాఠ్యాంశాలు ఉండి తీరాలన్నారు. నన్నయ దగ్గర నుంచి తెలుగు ప్రముఖులందరినీ కీర్తిస్తూ పద్యాలను ఆయన ఆలపించారు. దీనిలో సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు నా దృష్టిలో తెలుగు మాట్లాడేవాడే వేదపండితుడన్నారు. తెలుగే వేదమురా .. అంటూ గేయం ఆలపించారు. మహాసభలలో పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ సాధారణంగా ఇలాంటి సభలకు 60ఏళ్ళ పైబడినవాళ్ళ హాజరవడం చూస్తామని అయితే విద్యార్థులు, యువత మధ్య తెలుగు మహాసభలు జరపడం అభినందనీయం అన్నారు.

**తెలుగు భాషపట్ల ప్రేమతో మహాసభలు...**

తెలుగు భాష పట్ల అపారమైన ప్రేమ ఉన్నందునే ప్రపంచ మహాసభలను ఇక్కడ నిర్వహిస్తున్నామని చైతన్యరాజు అధ్యక్షోపన్యాసంలో అన్నారు. గత ఏడాది జనవరిలో మూడు రోజులపాటు మహాసభలు జరిపి, ఐదు రోజులపాటు శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు జోడించి చేశామని ఆయన గుర్తుచేశారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఇటీవల విజయవాడలో జరిగినపుడు చేసిన తీర్మానాలపై ప్రభుత్వం స్పందించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈసారి కృత్రిమ మేథ, సాంకేతికత ఉపయోగించి అయోధ్య రాముని నమూనా ఆలయం ఏర్పాటుచేశామన్నారు. ఈ రెండు రోజుల తెలుగు మహాసభలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 09-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
దశమి మ.12.23
భరణి మ.3.06
వర్జ్యం : రా.2.25-3.56
దు.ఉ.10.31-11.16, 2) 2.58-3.43
శుభసమయం: ఉ.8.30-9.00,
సా.4.30-4.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కాలాన్ని క్షణం కూడా వృథా చేయకుండా గడుపుతారు. మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

**వృషభం:**మీ శ్రమ అధికారుల మెప్పును పొందటానికి మాత్రం సమయం పడుతుంది.

**మిథునం:** న్యాయపరమైన చిక్కులలో చిక్కుకున్న మీ వారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది.

**కర్కాటకం:**కొన్ని పనుల విషయంలో ఓర్పు వహించుట చాలా అవసరం. సోదరుల కలయిక.

**సింహం:**పెట్టుబడులకు, పాతవస్తువుల మరమ్మత్తులు సంభవమగును. ధనవ్యయం.

**కన్య :** కనుమరుగైన వస్తువులు దొరికే సూచనలు ఉన్నాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** ఆశించిన ఋణాలు కొంత జాప్యం మీదట లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** లోకం పోకడను తెలియజేసే విధంగా ఒక సంఘటన చోటు చేసుకుంటుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:**దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యూహాలకు ప్రతివ్యూహాలు అమలుచేస్తారు.

**కుంభం:** జాయింట్ వ్యవహారాలలో వివాహ సంబంధములో అనుకోని వ్యక్తి సహకరిస్తాడు.

**మీనం :** క్రయ విక్రయాలను మునుపటి కన్నా వేగవంతంగా చేస్తారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-01Pg3exHMNWJQEP.qxd:09-01Pg3exHMNWJQEP.qxd 01/01/01 8:26 AM Page 1



## వైకుంఠద్వార టోకెన్ల కోసం

# భక్తుల పడిగాపులు



**- 24గంటల ముందే భారీగా తిరుపతికి చేరుకున్న తమిళనాడు, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులు**

**తిరుమల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శన టోకెన్ల కోసం నిర్దేశిత సమయంకంటే 24గంటలు ముందుగానే తిరుపతికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. గురువారం ఉదయం 5గంటలకు వైకుంఠద్వార దర్శన టోకెన్లు 8ప్రాంతాల్లో 90కౌంటర్లలో 1.20లక్షల టోకెన్లు జారీచేయడానికి ముందే బుధవారం మధ్యాహ్నం 12గంటలకే తమిళ నాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు 50వేలమందికిపైగా తిరుపతిలోని ఆయా కేంద్రాల వద్ద తమతమ లగేజీలతో చేరు కున్నారు. తిరుపతినగరంలోని ఇందిరామైదానం, ఎంఆర్‌పల్లిలోని జడ్పీ ఉన్నతపాఠశాల, జీవకోనలోని ఉన్నతపాఠశాల, బైరాగిపట్టెడలోని ఉన్నతపాఠశాల, రామచంద్రపుష్కరిణి కౌంటర్ల వద్ద అశేషసంఖ్యలో భక్తులు రోడ్లపైనే, ఖాళీస్థలాల్లో తిష్టవేశారు. వీళ్ళంతా వారే స్వయంగా వెంట తెచ్చుకున్న భోజనాలు, అల్పాహారం, తాగు నీరుపై ఆధారపడ్డారు. ఇవన్నీ పూర్తిగా ఖాళీచేయడంతో నగరంలోని హోటళ్ళపై ఆధారపడ్డారు. బుధవారం సాయం త్రానికి తిరుపతి నగరంలో బయటినుండి వచ్చిన భక్తులతో కిటకిటగా మారిపోయింది. సాధా రణంగా ఆఫ్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాలను తొలుత తిరుపతి,తిరుమల,రేణిగుంట,చంద్రగిరి, తిరుపతి రూరల్ వాసులకు కేటాయించడం పరిపాటి. ఈ ఏడాది టిటిడి అధికారులు, పాలకమండలి అత్యుత్సాహంతో సర్వసాధారణం గా అన్ని ప్రాంతాలకు చెందిన భక్తులకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో బుధవారం ఉదయానికే భారీగా బయటి ప్రాంతాలనుండి భక్తులు తరలిరావడంతో టిటిడి కూడా చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. రోడ్లపైనే భక్తులు తిష్టవేయడంతో ఆ మార్గాలన్నీ కిక్కి రిసిపోయాయి. తిరుపతి నగరజనం ఇబ్బం దులు తప్పలేదు. గురువారం ఉదయం 5గంటలకు టోకెన్లు జారీచేస్తామని టిటిడి అధికారులు ముందుగానే విస్తృత ప్రచారం చేయడంతో 24గంటల ముందే భక్తులు తరలి వచ్చేశారు. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోకముందే సామాన్యభక్తులు కష్టాలు తప్పలేదు. తొలినుండి టిటిడి అధి కారులు మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీటవేసు ్తన్నామని, చిన్నపాటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పినా ఆ ప్రకటనలు బుధవారం మధ్యాహ్నానికే నీరు గారిపోయాయి. పెరిగిన బయటిప్రాంతాలకు చెందిన సామాన్యభక్తుల తాకిడితో తిరుపతినగరం జనసంద్రంగా మారింది. అర్ధరాత్రి వరకు కౌంటర్లవద్దకు భక్తులను అనుమతించకపోవడంతో విపరీతమైన చలికి వణుకుతూ, పస్తులతో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రశాంతమైన వాతావరణం ఉండే తిరుపతి నగరం బయటిప్రాంతాల భక్తుల రణగొణధ్వనులతో హోరెత్తింది. గోవిందమాల భక్తులు, కాలినడక భక్తులు, సామాన్యభక్తులు టోకెన్లు కోసం తంటాలు పడ్డారు. అటు పోలీసులు ఇటు టిటిడి విజిలెన్స్‌సిబ్బంది కూడా భారీగా తరలివచ్చిన భక్తులతో తలలుపట్టుకోవాల్సి వచ్చింది. గురువారం ఉదయం నుండి వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు 12వతేదీకి కూడా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తామని, బుధవారం టోకెన్లు ఇవ్వబోమని టిటిడి అధికారులు అత్యుత్సాహంతో లక్షలాదిరూపాయలు వెచ్చించి ప్రకటనలు గుప్పించారు. అయితే ఈ ప్రకటనలు కేవలం కాగితాల ప్రకటనకే పరిమితమయ్యాయి. భక్తులు ఎవరూ గమనించేపరిస్థితి లేదనేది బుధవారం మధ్యాహ్నానికి తిరుపతిలో జనసంద్రంచేరడంతో తేటతెల్లమైంది.

## రాష్ట్రంలో 10 నుంచి 12 వరకు గోకులాల ప్రారంభోత్సవాలు..

**విజయవాడ జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన గోకులాలను సంక్రాంతి ఉత్సవాల పేరుతో ఈ నెల 10 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధిశాఖ నిర్ణయించింది. 10న కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించే కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హాజరు కాను న్నారు. మిగిలిన జిల్లాల్లోనూ మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో గోకులాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలె క్టర్లు, డ్వామా పథక సంచాలకులకు సూచిస్తూ పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల కోసం గత ఏడాది అక్టోబరు 14నుంచి 20 మధ్య పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల పేరుతో గ్రామ సభలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు షెల్టర్ల కోసం రాయితీలపై రైతులతో గోకులాలను నిర్మించాలని నిర్ణయించారు.

# తిరుమల సమాచారం

## రేపు తెల్లవారుజామున ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠద్వారాలు!

**- ఉదయం 5గంటల నుండి ప్రముఖులకు స్వామి దర్శనం**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సంద ర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండ ల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శుక్రవారం వేకువ జామున (రేపు)2గంటలకు తెరచు కోనున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాది కార్యక్ర మాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం శ్రీవారి ఆలయ అర్చకులు, అధి కారులు తెల్లవారుజామున 2గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవనున్నారు. ఆ తరువాత ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు ఏకాంతంగా అభిషేకం నిర్వహించి విశేష ఆభరణాల అలంకరణ చేస్తారు. కైంకర్యాలు ముగిసిన తరువాత రేపు ఉదయం 5గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకోనున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పిస్తారు.

-రేపు స్వర్ణరథం: వైకుంఠ ఏకాదశి పర్వదినాన శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు. ఆ తరువాత ఉత్సవమూర్తులు వాహనమండపంలోనే సాయంత్రం 4గంటల వరకు ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

## యువతలో నైపుణ్యాభివృద్ధికి సుజ్లాన్‌తో భాగస్వామ్యం

**విజయవాడ జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ విద్యుత్ రంగంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మంత్రి లోకేశ్ నివాసంలో సంస్థ, ప్రభుత్వ ప్రతినిధులు, అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో క్లీన్ ఎనర్జీ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు యువతకు అందుతాయి. పవన విద్యుత్ రంగానికి అవసరమైన శిక్షణను ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తాం. కొన్ని ఎంపిక చేసిన కళాశాలల్లో ప్రయోగశాలలు ఏర్పాటుచేస్తాం. విండ్ ఎనర్జీ టెక్నాలజీలో అధునాతన పరిశోధన, ఎక్సలెన్స్ సెంటర్లు అందుబాటులోకి వస్తాయి. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉపాధి పొందేలా గ్లోబల్ సర్టిఫికెట్లను అందిస్తాం. అప్రెంటీస్‌షిప్, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు విద్యార్థులను స్థానిక పరిశ్రమలతో అనుసంధానిస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుజ్లాన్ గ్రూప్ సీఈవో జేపీ చలసాని, సీహెచ్‌ఆర్‌వో రాజేంద్ర మెహతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ , బ్లేడ్ టెక్నాలజీ, సివిల్ వంటి కీలక రంగాల్లో 12వేల మందికి శిక్షణ ఇస్తామని తెలిపారు. గ్రీన్ స్కిల్లింగ్‌కు అనుగుణంగా మానవ అవసరాలు భవిష్యత్తు అభివృద్ధి అంచనాలను డేటా ఆధారంగా స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్ట్ విశ్లేషిస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ నైపుణ్య అవసరాలపై ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఆ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్టీ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## 'అనితర సాధ్యుడు' సోమనాథుడు

**- అంతరిక్షం, ఆధ్యాత్మికం రెండు కళ్లు**

**- శ్రీహరికోట, సూళ్లూరుపేటలతో ఎనలేని అనుబంధం**



సమావేశంలో సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జనవరి 8 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ది. మూడేళ్ల పదవీ కాలంలో ఆయన రాకెట్ విజ్ఞానంలో రారాజు అనిపించుకున్నారు. అంతరిక్ష పరిజ్ఞానాన్ని అనితరసాధ్యుడుగా గుర్తింపు పొందారు. 2022 జనవరి 14న అప్పటి ఇస్రో ఛైర్మన్ కె.శివన్ ద్వారా ఎస్.సోమనాథ్ భారత అంతరిక్ష కార్యదర్శి, అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందే కోవిడ్ మహమ్మారి వల్ల ఇస్రో పరిశోధనలు కొంత నత్తనడక నడుస్తున్నాయి. 2020, 2021లలో కేవలం రెండేసి రాకెట్లు మాత్రమే శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. అయితే సోమనాథ్ రావడంతో రాకెట్ ప్రయోగాలు వేగం పుంజుకున్నాయి. ముఖ్యం గా విదేశీ ఉపగ్రహాలను ఎక్కువ సంఖ్యలో శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించారు. కేంద్రప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీతో సన్నిహిత సంబంధాలు సోమనాథ్‌కు కలిసివచ్చాయి. కేరళ రాష్ట్రానికి చెందిన మాధవన్‌నాయర్, కె.రాధాకృష్ణన్‌ల తర్వాత మూడవ శాస్త్రవేత్తగా ఆయన ఇస్రో ఛైర్మన్ అయ్యారు. అంతకుముందు తిరువనంతపురంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేసి పిఎస్ఎల్‌వి రాకెట్ల నిర్మాణం, అనుసంధానంలో టీమ్ లీడర్‌గా వ్యవహరించి ఉన్నారు. జిఎస్ఎల్‌వి, ఎల్‌విఎం3 వంటి భారీ రాకెట్ల నిర్మాణంలో కూడా కీలకపాత్ర పోషించిన సోమనాథ్.. ఇస్రో ఛైర్మన్‌గా దేశానికి ఎనలేని సేవలు అందించారు. సూర్య, చంద్ర గ్రహాల పరిశోధనలో సోమనాథుడు భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించిపెట్టారు. చంద్రయాన్-3 ప్రయోగం ప్రపంచంలోనే తొలిసారి చంద్రుని దక్షిణ ధ్రువంపై ఉపగ్రహం కాలుమోపడం వంటి ఘట్టాలతో ఇస్రోతో పాటు సోమనాథ్ పేరు మార్మోగిపోయింది. ఆదిత్య-ఎల్1 పేరుతో సూర్య పరిశోధనలకు ఒక ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అనే బుల్లి రాకెట్ల ప్రయోగానికి శ్రీకారంచుట్టి ప్రయోగించారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి క్యాపిటల్ ఛైర్మన్ గా మాటూరి రంగనాథ్

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) అమరావతి క్యాపిటల్ సెంటర్ ఛైర్మన్ గా గుడివాడ అమ్మకన్ స్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నాగమల్లేశ్వరరావు ప్రకటించారు. విజయవాడ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. అమరావతి క్యాపిటల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్ సత్యన్నారాయణ, కోశాధికారిగా కెపి కిరణ్, ఉపాధ్యక్షులుగా పట్నాయక్, రాజేష్, సంయుక్త కార్యదర్శిగా వి.వెంకట నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాటూరి రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పట్ల సానుకూలంగా ఉండటం పరిశ్రమకు కలిసి వచ్చే అంశంగా మారిందన్నారు. సింగిల్ విండో విధానంలో అనుమతుల మంజూరు ప్రక్రియ వేగవంతం అయితే భవన నిర్మాతలకు మరింత మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికీ కొన్ని సమస్యలు స్థిరాస్తి రంగాన్ని వెంటాడు తున్నాయని, నారెడ్కో, క్రెడాయ్ వంటి ఇతర అసోసియేషన్లతో కలిసి వీటి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, మంత్రి నారాయణ ఇప్పటికే స్థిరాస్తి సమస్యల పరిష్కారం కోసం ఎంతో చేస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నూతన సంవత్సరం డైరీని ఇరవై సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

## సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత

**- టిక్కెట్లు, టోకెన్లు లేకుంటే ఆలయంలోనికి అనుమతించరు - భక్తులు మాస్కులు ధరించి కొండకు రండి - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వ దినాలతో కలిపి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. టిక్కెట్లు, టోకెన్లు లేని భక్తులకు పదిరోజులు దర్శనాలు ఉండవని, తిరుమలకు వచ్చి ఏర్పాట్లు, స్థానిక ఆలయాలు,సందర్శన ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. దర్శన టిక్కెట్లు, టోకెన్లు పొందిన భక్తులు నిర్దేశిత రోజు, సమయానికి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లో భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాల కల్పనపై బుధవారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్‌తో కలసి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాకు వెల్లడించారు. రేపు ఉదయం 5గంటలకు వైకుంఠ ఏకాదశిన ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 8గంటలనుండి సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించేలా చూస్తామన్నారు. రేపు ఉదయం స్వర్ణరథం, శనివారం ఉదయం చక్రస్నానమహోత్సవం ఉంటుందన్నారు. అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశామని, 7లక్షలమందికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. 2,770సిసికెమెరాలతో తిరుమల అంతటా భద్రత పర్యవేక్షిస్తారన్నారు. ప్రముఖులకు జారీచేసిన దర్శన టిక్కెట్లపైనే పార్కింగ్ సౌకర్యం కూడా సూచించడం జరిగిందన్నారు. ఆ సమయానికి నిర్దేశిత ప్రాంతాలకు చేరుకుని భక్తులు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం చేసుకోవాలని ఛైర్మన్ నాయుడు కోరారు.

## 170మంది సిబ్బందితో ప్రయాగ్‌రాజ్‌లో శ్రీవారి నమూనా ఆలయంలో సేవలు

**- ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన కల్యాణరథం**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభం కానున్న మహాకుంభమేళాలో టిటిడి శ్రీవారి నమూనా ఆలయం నిర్మించిందని, అక్కడ 170మంది సిబ్బందితో ప్రతిరోజూ కైంకర్యాలు జరిపిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. జనవరి 13నుండి ఫిబ్రవరి 26వరకు మహా కుంభమేళా జరిగే సెక్టార్ 6లో శ్రీవారి నమూనా ఆలయం ఉందన్నారు. అక్కడ స్వామివారికి నిత్యకైంకర్యాలు తిరుమల ఆలయం తరహాలోనే జరుగుతాయన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు కల్యాణరథం పంపేందుకు బుధవారం ఉదయం ఆలయం ముందు పూజలు చేసి లాంఛనంగా జండా ఊపారు. జనవరి 18,26,ఫిబ్రవరి 3,12తేదీల్లో నాలుగుసార్లు స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహిస్తామన్నారు. టిటిడి నుండి అర్చకులు, వేదపండితలు, వివిధ విభాగాల సిబ్బంది ప్రయాగ్‌రాజ్‌కు వెళతారన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,,జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, వైఖానస ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పిఎం 'సూర్యఘర్' పథకంతో 300 యూనిట్ల ఉచిత విద్యుత్

**కోటిమందికి సౌరవిద్యుత్ - బిజిలీ యోజన పథకం ద్వారా విద్యుత్ ఉచితం**


**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** సౌర విద్యుత్తు వినియోగదారులకు కేంద్రం సహకారంతో ఏపీ ప్రభుత్వం పలురాయితీలను అందించనున్నది.ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇంధనశాఖ కీలక సమాచారాన్ని వెల్లడించింది. దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ పొందవచ్చు. ఇంతకీ ఈ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? సబ్సిడీ ఎలా పొందాలి? అనే విషయాలను గమనిస్తే సౌర విద్యుత్ ను అందరికీ చేరువ చేసి, సుస్థిర ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో కేంద్రం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా మూడు కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ ఇస్తోంది. ఒక్కో కిలోవాట్‌కు రూ.30వేలు సబ్సిడీని కేంద్రం అందిస్తుంది. 2 కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు అయితే రూ.78 వేలు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. అంటే 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చయితే అందులో కేంద్ర ప్రభుత్వం గరిష్ఠంగా రూ.78 వేలు భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చు.నెలకు 150 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి 1 నుంచి 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని సూర్యఘర్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. 150 నుంచి 300 యూనిట్లు చొప్పున వినియోగించే వారు 2 నుంచి 3 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 300 యూనిట్లకు పైబడి కరెంట్ ను వినియోగించే వారు మూడు కిలోవాట్, ఆ పైబడి సామర్థ్యం కలిగిన సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మూడు కిలోవాట్లకు మించి సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నా గరిష్ఠంగా రూ.78 వేలు మాత్రమే సబ్సిడీగా చెల్లిస్తారు. మిగులు కరెంట్ కావాలంటే నెట్‌మీటరింగ్ ద్వారా విక్రయించుకోవచ్చు సూర్యఘర్ వెబ్‌సైట్ ప్రకారం 1 కిలోవాట్‌కు దాదాపు 120 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రస్తుత వినియోగం ప్రకారం నెలకు రూ.1000 కరెంట్ బిల్లు వస్తుంది. అదే సోలార్ వ్యవస్థ ఏర్పాటు వల్ల అయ్యే ఖర్చు రూ.338 మాత్రమే అవుతుంది. దీంతో సంవత్సరానికి రూ.8వేలు ఆదా అవుతుంది. అదే నెలకు 240 యూనిట్లు వినియోగించే వారికైతే నెలకు రూ.2 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తుందనుకుంటే, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు వల్ల రూ.333 మాత్రమే ఖర్చవుతుంది. ఈ పథకంలో రాదల్చిన వారు పీఎం సూర్యఘర్ పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోండి. ఇందుకోసం మీ రాష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీని సెలెక్ట్ చేసుకోవాలి. ఆపై మీ విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నెంబరు, మొబైల్ నెంబరు, ఈమెయిల్ ఐడీని ఎంటర్ చేయండి. ఇప్పుడు కన్స్యూమర్ నెంబర్, మొబైల్ నంబర్‌తో సైట్ లలాగిన్ అవ్వాలి.

## ఖోఖో 'వరల్డ్ కప్' చీఫ్ రిఫరీగా మడకా ప్రసాద్

**గుడివాడ, జనవరి 8 ప్రభాతవార్త** ఖోఖో వరల్డ్ కప్ చీఫ్ రిఫరీగా గుడివాడ పట్టణానికి చెందిన రాష్ట్ర ఖోఖో సంఘం కన్వీనర్ మడకా ప్రసాద్‌ను నియమిస్తూ జాతీయ ఖోఖో సమాఖ్య సంఘం సమాచారం అందించిందని, రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎం.సీతారామిరెడ్డి మాట్లాడుతూ మడకా ప్రసాద్ ఇప్పటికే ఏషియన్, సౌత్ ఏషియన్, జాతీయ క్రీడల్లో ఖోఖో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారని ఆయన తెలిపారు. ఈ నెల 13 నుండి న్యూఢిల్లీలో జరిగే మొట్టమొదటి ఖోఖో అంతర్జాతీయ పోటీలకు రిఫరీగా నియామకంపై గుడివాడ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

**- తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని తెలంగాణా మంత్రి శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణా ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండాలని కోరారు.

## ఇఎస్ఐ ఆసుపత్రులకు సూపర్ స్పెషాలిటీ హోదా

**మంత్రి వాసంశెట్టి సుభాష్**



**విజయవాడ.జనవరి8.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న నాలుగు ఈ.ఎస్.ఐ ఆసుపత్రుల ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఫ్యాక్టరీల, బాయిలర్ల బీమా వైద్యశాఖ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు ఏపీ కార్మిక శాఖ లేబర్ . ఐ.ఎం.ఎస్ డిపార్ట్మెంట్‌ల సమీక్షా సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 14.5 లక్షలుగా ఉన్న బీమా కార్మికుల సంఖ్యను 25 లక్షలు పెరిగే విధంగా కార్మిక శాఖతో సమన్వయం చేసుకొవాలన్నారు.ఈ సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్స్ లను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఉన్న హాస్పిటల్స్ డిస్పెన్సరీలు దయాగ్నోస్టిక్ సెంటర్ లను పూర్తిస్థాయిలో పనిచేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అవసరమైన సిబ్బందిని, పరికరాలు సమకూర్చటంలో తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలి. ఈ.ఎస్.ఐ.సి అందించే పనులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఎక్కువ ప్రయోజనం పొందుటకు అవసరమైన ప్రతిపాదనలు రెడీ చేయాలి అని సూచించారు. తనిఖీ అధికారులు లేకపోవడం వల్ల ఫ్యాక్టరీలలో, షాపుల్లో పనిచేయు కార్మికులకు ఈఎస్ఐ కార్డ్స్ నమోదు చేయలేకపోతున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైతే స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల తణుకులో అక్కడి ఎంఎల్ఏ, మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడులో హాస్పిటల్స్ ఏర్పాటు చేయమని కోరారు. దానికి అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి నాకు అందజేయాలని తెలిపారు.

## రైల్వే పర్సనల్ విభాగం అధికారుల బదిలీలు

**- గుంతకల్లు డిఎంగా హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్**

**గుంతకల్లు రైల్వే,జనవరి 8,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులను స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధి కారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జీఎం డిప్యూటీ కార్యదర్శిగా పని చేస్తున్న హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌ను గుంతకల్లు డిపిఓగా బదిలీ చేశారు. పర్సనల్,జనరల్ విజి లెన్స్ అధికారిగా పనిచేస్తున్న బి శ్రీనివాస రావును జీఎం డిప్యూటీ కార్యదర్శిగా నియ మించారు. నాందేడ్ డివిజన్‌లో ఏపిఓగా పని చేస్తున్న సోపాన్ విశ్వనాథ్ ఫాడేను విజయవాడ డివిజన్‌లో ఏపిఒ ట్రాఫిక్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎం అనిరూధ్‌ను నాందేడ్ డివిజన్‌లో ఎపిఓగా నియమించారు.

## సాంకేతిక ఆధారంగా వ్యర్థాలు వేరుచేస్తాం

**- కొంతభాగం వ్యర్థాలతో ఎరువు తయారీ: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై గత దశాబ్ధకాలంగా ప్రోగైన వ్యర్థాల నిల్వచేసే డంపింగ్‌యార్డును బుధవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తనిఖీ చేశారు. భారతప్రభుత్వ మాజీ సైంటిఫిక్ సలహాదారుడు జి.సతీశ్‌రెడ్డితో కలసి ఛైర్మన్ కాకులకొండ వద్ద డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఇక్కడ భారీగా నిల్వఉన్న వ్యర్థాలను వేరుచేసి తరలించడంపై దృష్టి పెడతామన్నారు .ముందుగా కొంత వ్యర్థాలను ల్యాబ్‌కు పంపి తనిఖీ చేస్తామన్నారు. ఈ వ్యర్థాలను కొంతభాగం ఎరుగు చేస్తామని, మిగిలిన దాన్ని ఇక్కడ నుండి తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వార్త

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం.

న-ఎమ్. షాగిన్వాన్

# భరోసాకు వెనుకడుగేల?

ఒకప్పుడు ఉవ్వెత్తున ఎగిసిన పంజాబ్ రైతు ఉద్యమానికి కేంద్రప్రభుత్వం దిగివచ్చి మూడు జీఓలను ఉపసంహరించుకున్న చరిత్ర మనకు తెలిసిందే. ఆనాటి నిర్ణయాలు, ఒప్పందాల మీద పెద్దగా నమ్మకం లేక మళ్లీ పంజాబ్ రైతులు ఉద్యమ బాట పట్టారు. ఈసారి పట్టుదల ఏమాత్రం తగ్గినట్లు కనిపించడం లేదు. తాజాగా ఎగసిన రైతుఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్రప్రభుత్వం టక్కు టమార గోకర్ణ విద్యలను ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా రైతుల పంట ఉత్పత్తులకు ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈసారి పంజాబ్ హర్యానా రైతు సంఘాలు ముందుకురికాయి. ఈఒక్క అంశంపై హామీదొరికితే చాలనుకుంటున్నారు. ఈఅంశమే దేశవ్యాప్తంగా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్న ధోరణితో ఎంతో విశ్వాసంతో వారు ఉద్యమిస్తున్నారు. తొలుత శంభూ జంక్షన్ వద్దనున్న రైతు నాయకులకు పోలీసులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అయినా కిసాన్ సంఘాలు పట్టు విడవకుండా తాము నమ్మినదారిలో ఉద్యమిస్తున్నారు. తాజాగా పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరిశిబిరం వద్ద జగ్ జీత్‌సింగ్ దల్లేవాల్ (70) నిరాహారదీక్ష చేపట్టారు. దాదాపు మూడేళ్ల కిందట రైతులకు వ్యతిరేకంగా ఉందని రద్దైన మూడు జీఓలను మళ్లీ మరో రూపంలో దొడ్డిదారిన కేంద్రం తీసుకువస్తోందనే సందేహాలు రైతాంగంలో తలెత్తాయి. గత అనుభవాల రీత్యా కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమాన్ని నిరోధించేందుకు కొత్త కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఎక్కడా చెప్పుకోదగిన సంఘటనలు లేవు. కానీ ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. గత ఏడాది నవంబరు 26 నుంచి రైతు నాయకుడు జగదీష్ సింగ్ దల్లేవాల్‌దాదాపు 43 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆయన శరీరంలోని అన్ని అవయవాలు పని చేయడానికి మొండికేస్తున్నాయి. సుప్రీం మందలింపులు, ప్రభుత్వాలు కదలి రావడం వగైరా అని ప్రయత్నాలు జరిగాయి. కానీఆయన మాత్రం తన నిరాహార దీక్షను వదిలిపెట్టేందుకు సిద్ధంగా లేరు కేవలం 'నిరసన' మాత్రమే అయితే సామదాన భేద దండోపాయాలతో నిరోధించగలిగేవారే కానీ ఆయన చేపట్టిన నిరశన దీక్షను ఆపాలంటే ఆయన సమ్మతి కావాలి. పైగా చుట్టూ ఉన్న రైతు నేతలెవరూ అంగీకరించడం లేదు. దాంతో సుప్రీం కలగచేసుకొని ఆ రైతు నేత సజీవంగా ఉండటం ఇష్టంలేదా!? అంటూ రైతుల్ని మందలించారు. రైతుల అంగీకరిస్తే తప్ప దల్లేవాల్‌కు సరైన చికిత్స అందించలేమని పంజాబ్ హర్యానా ప్రభుత్వాలుసుప్రీంకు మొరపెట్టుకున్నాయి. తాజా పరిణామాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా సుప్రీంకోర్టు వదిలిపెట్టలేదు. వారున్యాయపరమైన కోరికలనే అడుగుతున్నప్పుడు వారితో చర్చించేందుకు సిద్ధమేనన్న సంకేతాలను కూడా ఎందుకు ఇవ్వలేకపోతోందో చెప్పాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. ఈ లోగా రైతు సంఘం నాయకులు తమ సమస్యలను విన్నవించుకుంటామని కోరగా రాష్ట్రపతి ముర్ము కూడా సమయాభావం వల్ల కుదరదన్నారు. మళ్ళీ రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి రాకూడదు. దేశవ్యాప్తంగా రైతుసంఘాలన్నీ కలిసి వస్తేనే మద్దతు ధరకు చట్టబద్ధత సాధించగలమని నిరశన దీక్షలో ఉన్నదల్లేవాల్ కిసాన్ మహా పంచాయత్‌నుద్దేశించి మాట్లాడారు. అంతేకాదు నా ప్రాణం సంగతి సరే, ప్రభుత్వ నిర్ణయాల పట్ల ప్రాణం పోగొట్టుకున్న 7 లక్షల మంది ప్రాణాల కోవలోకి మరికొన్ని ప్రాణాలు చేరకూడదని ఆయన వాదిస్తున్నారు. ఇక దల్లేవాల్ ప్రాణం ముఖ్యమని సుప్రీంకోర్టు చెబుతోంది. పంట ఉత్పత్తులు మార్కెటింగ్ కమిటీ (ఏపిఎంసి) మార్కెట్లను రద్దుచేస్తూ కాంట్రాక్టు సాగును ప్రోత్సహించడాన్ని గతంలో రైతులు వ్యతిరేకించారు. పంజాబ్‌లో ఇలాంటి వ్యవస్థ బలంగా ఉంది. కానీ వాటిని రద్దంటేనే పంజాబ్ రైతులు మండిపడ్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా రైతాంగానికి మేలు చేసేది కాదని సాగు మొత్తం ప్రయివేటు వ్యాపారుల చేతిలోకి వెళ్తుందని ఆందోళనతో ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కొత్త ముసాయిదాను విడుదల చేసింది. దీనిప్రకారం దేశవ్యాప్తంగా ఏకరూప జాతీయ మార్కెట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. నూతన విధానంకింద ఒకే లైసెన్సు, ఒకే రిజిస్ట్రేషన్ వ్యవస్థ, ఒకేసారి చెల్లించేలా ఫీజు ఉండనున్నాయి. ఉత్పత్తి, ఎగుమతిదారులు, రిటైల్ వ్యాపారులు, వ్యవస్థీకృత రిటైల్ వ్యాపారులు నేరుగా విక్రయాలు జరుపుకోవచ్చు. అదేవిధంగా గిడ్డంగులు, శీతల గోదాములను ప్రత్యేక మార్కెట్లుగా గుర్తిస్తారు. అలాగే, ప్రైవేటు ఈ ట్రేడింగ్ వేదికల ఏర్పాటుకు అవకాశం ఉం టుంది. రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ రుసుములను ఒకేసారి నిర్ణయిస్తారు. కేంద్రప్రభుత్వం ఎప్పుడూ ఎలాంటి ప్రతిపాదనలు చేసినా రైతు భాగస్వామ్యం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం కూడా రైతు సంఘాలకు రుచించడం లేదు. దానికితోడు హరివిప్లవ పితామహుడు డా॥ ఎం.ఎస్ స్వామినాథన్ సూచించిన లాభదాయక కనీస మద్దతు ధరలపై ఎలాంటి సూచనలు చేయకపోవడాన్ని బట్టి, దీనిలో ఏదో మతలబు ఉందన్నది రైతుసంఘాల ఆలోచన. మద్దతుధరకు చట్టబద్ధత కావాలని కోరితే మార్కెటింగ్ సౌకర్యాల మీద దృష్టిపెట్టి రైతాంగ వసతులను వనరుల మీద దెబ్బకొట్టే కేంద్రప్రభుత్వ ప్రయత్నాలను రైతు సంఘాలు ఖండిస్తున్నాయి. ఈసారి కూడాప్రభుత్వం రైతుల ఆకాంక్షలతో పట్టుదలకుపోకుండా రైతు సంఘాల సమాఖ్యను సమావేశపరిచి వారిఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం ఉభయ తారకంగా ఉంటుంది.

> వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.
>
> స్వామి వివేకానంద



> విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానాన్ని సంపాదించడం మంచిది.
>
> రవీంద్రనాథ్ టాగూర్



# మాతృభాషపై ప్రపంచ భాషల ఆధిపత్యం

**మాతృ భాషలో బోధన, విజయజ్ఞానాన్ని పెంచుతుంది. అలాగే సృజనాత్మకత పెంపొందుతుంది. మాతృభాష సంపూర్ణంగా వచ్చినట్లయితే ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకొనవచ్చును. ఇతర భాషలు నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు కానీ మాతృభాషను మరవకూడదు, ఇది కొన్ని జాతుల వారసత్వ సంపదను, తరతరాలకు అందించే సాంస్కృత వారసత్వ వారధి. కనుక ప్రపంచంలో అన్ని దేశాలతోపాటు భారతదేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు అనేక భాషలు కాపాడుకోవడం ఆయా జాతుల కర్తవ్యం. భారతదేశంలో అనేక మైన మాండలికాలతో కూడిన మాతృ భాషలు ఉన్నాయి. కనుక ఆ మాతృభాషలో ఉన్న మాధుర్యాన్ని ఎప్పటికీ కాపాడుకోవడం ఆ మాతృభాషల జాతుల కర్తవ్యం.**

తరిగోపుల నారాయణస్వామి

మాతృభాష పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉన్నది. ఎందుకనగా మాతృభాష అంతరించిన రోజున జాతి అంతరించినట్లే. భాష వలన జాతి సంస్కృతి, నాగరికత, చరిత్ర తదితర అంశాలు వారసత్వంగా భాష ద్వారా ఎప్పటికీ ఉంటాయి. మరి ఆ భాష అంతరిస్తే సహజంగానే జాతి నుంచి వచ్చే అన్ని అంశాలు నశిస్తాయి. కనుక మాతృభాష కొరకు అనేక మంది కృషి చేస్తున్నారు. మరి మాతృభాష పట్ల ఆదరణ తగ్గడానికి గల కారణాలను ఒకసారి అవలోకనం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఇది కుటుంబం, సంఘం నుండి మనం మొదట నేర్చుకునే భాష. ఇది మన ఆలోచనలు, భావోద్వేగాలు అనుభవాలను రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, పెరుగుతున్న ప్రపంచీకరణ, పట్టణీకరణతో, అనేక మాతృభాషలు అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఐక్యరాజ్య సమితి అంచనాప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 40శాతం పైగా భాషలు వాడుకలో లేకుండాపోయే, కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఇది సాంస్కృతిక వైవిధ్యాన్ని కోల్పోవడమేకాకుండా, సమాజాల గుర్తింపు వారసత్వాన్ని తుడిచివేస్తుంది. కావున మాతృభాషల పరిరక్షణ, ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరం. మాతృభాషల క్షీణతకు ప్రధాన కారణాలలో ఒకటి ఆంగ్లం వంటి ప్రపంచ భాషల ఆధిపత్యం. ఇంగ్లీషు అంతర్జాతీయ కమ్యూనికేషన్ భాషగా మారినప్పటికీ, అది స్థానిక భాషల అణచివేతకు దారితీసింది. అనేక పాఠశాలలు విద్యాసంస్థలు మాతృభాషల కంటే ఆంగ్లానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇది స్థానిక భాషల వినియోగం ప్రావీణ్యం క్షీణతకు దారితీసింది. మాతృభాషల పతనానికి దోహదపడుతున్న మరో అంశం పట్టణీకరణ. మెరుగైన ఆర్థిక అవకాశాల కోసం ప్రజలు నగరాలకు వెళ్లినప్పుడు, వారు తరచుగా తమ సాంస్కృతిక వారసత్వం భాషను వదిలివేస్తారు. ముఖ్యంగా యువతరం నగరంలో ఆధిపత్య భాషని అవలంబించే అవకాశం ఎక్కువగా ఉంది. దీనివల్ల మాతృభాషల వినియోగం తగ్గుతుంది. అయినప్పటికీ, మాతృభాషలను సంరక్షించడంలో సహాయపడే అనేక కార్యక్రమాలు వ్యూహాలు ఉన్నాయి. బహుభాషా విద్యను ప్రోత్సహించడం అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. ఇందులో పిల్లలకు వారి మాతృభాషలో బోధించడం, ఇంగ్లీషు వంటి ప్రపంచ భాషలతో సహాఇతర భాషలకు పరిచయం చేయడం కూడా ఉంటుంది. బహుభాషా విద్య మాతృభాషలను కాపాడుకోవడమే కాకుండా సాంస్కృతిక వైవిధ్యం సమగ్రతను ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వకార్యాలయాలు, మీడియా పబ్లిక్ సర్వీసెస్ వంటి పబ్లిక్ డొమైన్‌లలో



మాతృభాషల వినియోగాన్ని ప్రోత్సహించడం మరొక వ్యూహం. ఇది మాతృభాషల స్థితిని ప్రతిష్టను పెంచడంలో సహాయపడుతుంది. వాటిని మరింత విస్తృతంగా ఉపయోగించేలా ప్రజలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా మాతృభాషలను పరిరక్షించడంలో సాంకేతికత విశేషమైన పాత్ర పోషిస్తుంది. భాషా డాక్యుమెంటేషన్, ఆర్కైవింగ్ భవిష్యత్తు తరాల కోసం భాషలను సంరక్షించడంలో సహాయపడతాయి. ఆన్‌లైన్ భాషా కోర్సులు, భాషా అభ్యాస యాప్‌లు కూడా మాతృభాషలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మరింత అందుబాటులో ఉంచుతాయి. మాతృభాషలను పరిరక్షించడంలో సమాజ ప్రమేయం భాగస్వామ్యం చాలాకీలకం. భాషా ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భాషా డాక్యుమెంటేషన్ ప్రాజెక్టులు మాతృభాషల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వాటి వినియోగాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. సాంస్కృతిక వైవిధ్యాన్ని కొనసాగించడానికి మాతృభాష పరిరక్షణ అవసరం. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల విద్య మాతృభాషలోనే కొనసాగించుట అత్యవసరం. అలాగే మాతృభాషలోకి వైద్య విద్య, శాస్త్రసాంకేతిక విద్య, ఇతర అనేక రకాల విద్యను మాతృభాషలోకి తర్జుమా చేసి బోధించవలెను. మాతృభాష పూర్తిస్థాయిలో సంరక్షణ పొందవలెను అంటే ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలు కొన్ని విధానాలు కచ్చితంగా పాటించాలి. మాతృభాష బోధన ఫలితంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అలాగే సాధారణ ప్రజలకు అర్థమయ్యే మాతృభాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలి. న్యాయస్థానంలో కూడా వాదనలు మాతృభాషలోనే అర్థమయ్యేటట్లు చూడాలి. మరీ ముఖ్యంగా, దేశంలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగ నియామక ప్రక్రియలు ఆయా రాష్ట్రాల మాతృభాషలోనే జరిపి, నియామక ప్రక్రియను పూర్తి చేయవలెను. మాతృభాషలో బోధన, విజయజ్ఞానాన్ని పెంచుతుంది. అలాగే సృజనాత్మకత పెంపొందుతుంది. మాతృభాష సంపూర్ణంగా వచ్చినట్లయితే ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకొనవచ్చును. ఇతర భాషలు నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు కానీ మాతృభాషను మరవకూడదు, ఇది కొన్ని జాతుల వారసత్వ సంపదను, తరతరాలకు అందించే సాంస్కృత వారసత్వ వారధి. కనుక ప్రపంచంలో అన్ని దేశాలతోపాటు భారతదేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు అనేక భాషలు కాపాడుకోవడం ఆయా జాతుల కర్తవ్యం. భారతదేశంలో అనేకమైన మాండలికాలతో కూడిన మాతృ భాషలు ఉన్నాయి. కనుక ఆ మాతృభాషలో ఉన్న మాధుర్యాన్ని ఎప్పటికీ కాపాడుకోవడం ఆ మాతృభాషల జాతుల కర్తవ్యం. ●

# గురుకులాల సమస్యలు తీరేదెన్నడు?

డాక్టర్ మోటె చిరంజీవి

ఒకప్పుడు గురుకులాలు అంటే నాలుగు గోడల తరగతి గది విజ్ఞానాన్ని అందించే నిధి, గురువులు కొలువుండే సన్నిధి, అజ్ఞాన అంధకారంను తొలగించే దీపం, విజ్ఞాన కుసుమాలను వికసింప చేసే నందనవనం, క్రమశిక్షణను అలవరిచే కుటీరం. కలలను సాకారం చేసే బృందావనం, గమ్యాన్ని నిర్దేశం చేసే గురుకులం, జీవితాలను నిలబెట్టే ఆలయం. ఇప్పుడు గురుకులాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్యలు చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారు. పిల్లల మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపు కోత మిగుల్చుతున్నాయి. పేద విద్యార్థులకు విద్యతోపాటు వసతి, ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలుఅలసత్వం వహిస్తున్నాయి. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్నది. ఏడాదిగా హాస్టళ్లలో అనుమానస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహారం తినిచనిపోవడం వంటి ఘటనలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో విద్యార్థినులు వ్యాధుల బారినపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. దశాబ్దాలుగా సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగుపడకపోగా పాలకుల చిన్నచూపు కారణంగా దిగజారుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయడంతోపాటు కొత్తగా సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాటిలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతులు, సవాలక్ష సమస్యలతో అస్తవ్యస్తంగా ప్రభుత్వగురుకులాలు మారాయి.



సరిపడా గదులులేక కొన్ని, ఉన్నా శిథిలమై పెచ్చులూడే తరగతులు, కురుస్తున్న భవనాలలో భయంభయంగా విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక చాలా చోట్ల విద్యార్థులసంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవు, వాటికి తలుపులు కూడా లేవు. నీటి సౌకర్యం కూడా లేదు. మల విసర్జనకూ బాటిళ్ల తీసుకొని ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో పాములు, తేళ్లు వంటి విషపురుగులూ కుట్టిన సందర్భాలూ లేకపోలేదు. చాలా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించడంలేదు. గతప్రభుత్వం గురుకులాలు, ఆశ్రమ పాఠశాలు, హాస్టళ్లకు సన్నబియ్యంతోపాటు బలవర్ధకమైన పౌష్టికాహారం సరఫరా చేసింది. విద్యార్థులు కూర్చునేందుకు కుర్చీలు, పడుకొనేందుకు గార్మెంట్స్ లేక నేలపైనే కూర్చోబెట్టి క్లాస్‌లు చెప్పడం, రాత్రివేళల్లో అదే నేలపైనే పడుకోబెట్టడడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. దోమలబెడద ఎక్కువగా ఉన్న రాత్రి సమయంలో విపరీతంగా కొడుతున్నాయి అంటున్నారు విద్యార్థులు. వీటి నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలి కోరుకుంటున్నారు. కలుషిత నీటివల్ల విద్యార్థులు పలుమార్లు జ్వరాల బారిన పడుతున్నారు. అలాగే మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా అపరిశుభ్రంగానే ఉంటున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు శుభ్రంచేయించడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తోంది. అలాగే శుచి, రుచికరమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. బెంచీలు లేక విద్యార్థులు నేలపైనే కూర్చొని పాఠాలు వింటున్నారు. డార్మెట్రీలో బెడ్స్ కూడా లేక నేలపైనే పడుకోవాల్సివస్తోంది. వసతి గృహంలో తలుపులు, కిటికీలు లేకపోవడంతో విద్యార్థులు రాత్రి భయపడుతున్నారు. కిటికీలు లేనందు వల్ల దోమలు ఎక్కువగా వస్తున్నాయి. ఇక ఇతర సమస్యలు ఎలాగు తిష్టవేసి కూర్చుని ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో విద్యావ్యవస్థ తెలంగాణలో అంతంతా మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక గురుకులాలు ఏర్పడ్డాయి. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 200 హాస్టల్‌లు కూడా లేవు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సుమారు 1100వరకు గురుకులాలు ఏర్పాటు చేసి, 6లక్షలకు పైచిలుకు విద్యార్థులు చదువుతున్నారు. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన ప్రస్తుత ప్రభుత్వం గురుకులాల విషయంలో, అనేక మంది విద్యార్థులు అస్వస్థకు గురై చనిపోతున్నా పట్టించుకున్న పాపాన పోవడంలేదు. కావలసిన నిధులను కుడా విడుదల చేయడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని విద్యార్థులకు కావలసిన సదుపాయాలు, నాణ్యమైన భోజనం అందించాలి. ●

# ప్రజావాక్కు



## అందరూ నిందితులే

అనేక కారణాలవలన స్కూలువిద్యార్థులు పరీక్షలు తప్పామని, మనస్పర్థలతో భార్యాభర్తలు, పోలీసులు, వృద్ధులు, వ్యాపారులు, రైతులు, ఆర్థికంగానలిగిపోయినవారు, విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇలాంటి వారు అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సెల్‌ఫోన్లనుఅస్తమానూ చూడవద్దని మందలించినందుకు కొందరు, కొనివ్వలేదని మరికొందరు తమవిలువైన జీవితాలను అంతం చేసుకుంటున్నారు. దీనికి ప్రభుత్వ బాధ్యత ఎంత వరకు? అలాగే రోడ్డు ప్రమాదాలు రోజూ జరుగుతున్నాయి. నిర్లక్ష్యంగా వాహనాలనువేగాన్నిమించినడపడం, నియంత్రణనుకోల్పోవడంతో వారేకాక ఇతరులను గుద్దిఅందరూ మరణించడమోతీవ్రగాయాలవడమో సంభవిస్తున్నాయి. రోడ్లు బాగా లేకపోతే ప్రభుత్వాలనుదుయ్యబట్టడం, బాగుచేస్తే వాహనాల వేగం పెంచి ప్రాణాలు తీసుకొవడం. ఇందులో ఎవరు నిందితులంటే అందరూ అని అనాలేమో!

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రాణాలు పోగొట్టుకోకూడదు

ఒకప్పుడు అభిమానులు తమ హీరో గురించి గొప్పగా అనుకునేవారు. అందులోను పౌరాణిక సినిమాల్లో దేవుడి వేషాలు వేసేవారిగురించి చెప్పనక్కర్లేదు. కారణజన్ముడని దివి నుండి భువికి దిగివచ్చిన వారని నిజంగానే దేవుడని భ్రమిస్తు పులాభిషేకంచేసేవారు. చూడటానికి కాలినడకన, ఎడ్లబండ్లలో కొన్ని వందలమైళ్ల దూరం ప్రయాణించి వెళ్లేవారు. ఇప్పుడుకూడా అలానే అభిమానులు తమ అభిమానాన్ని చూపుతున్నారు. సినిమా మొదటిరోజే థియేటర్ వైపు పరు గులు తీస్తున్నారు. అక్కడ జరగరానిది ఏదైనా జరిగితే బాధితులుగా మారుతున్నారు. అభిమానుల కోసం ప్రాణం పోగొట్టుకోవడం ఏమిటి?

-మిథునం, హైదరాబాద్

## ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

ప్లాస్టిక్‌కవర్ల వాడకం పూర్తిస్థాయిలో తగ్గలేదని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ఈ ప్లాస్టిక్ కవర్‌ల వాడకం తగ్గాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను తయారు చేసే కంపెనీలను పూర్తిగా నిషేధించాలి. వాటిస్థానంలో బట్టసంచుల, జూట్‌బ్యాగులుతయారుచేసే ఫ్యాక్టరీలనుఎక్కువగాప్రోత్సహించాలి. ప్లాస్టిక్‌వాడే దుకాణాలపై జరిమానా విధించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## రాయితీల భారం తగ్గాలి!

ముఖ్యమంత్రి గారు ప్రతిఇంటికీ సౌరవిద్యుత్ కుప్పంలో మొదలు పెట్టి రాష్ట్రమంతా అమలు చేస్తామంటున్నారు. అయితే ఈ పథకం అమలు వెనువెంటనే సాధ్యం కాదు. కనుక ముందుగా ఉచిత విద్యుత్, రాయితీ విద్యుత్ పొందుతున్న వారికి అమలు పరిస్తే ప్రభుత్వంపై ఉచిత విద్యుత్ భారం తగ్గుతుంది. అలాగే సంక్షేమ పథకాల్లో అనర్హులను పూర్తిగా తొలగించాలి! సంక్షేమ పథకాలు పొందుతున్న వారిలో నిరుపేదలు, అర్హులను గుర్తించి వారికి ఉద్యోగ, వ్యాపార, వారివారి వృత్తులను లాభసాటిగా నిర్వహించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఇలా ప్రతిసంవత్సరం పదిశాతం మందిని రాయితీ, సంక్షేమ పథకాల అవసరంలేకుండా జీవనం కొనసాగించడానికి మార్గం చూపాలి. పేదరిక నిర్మూలనతో సంక్షేమ పథకాలకు ముగింపు పలకాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కొత్త వైరస్ అప్రమత్తం

గత కొన్ని సంవత్సాలక్రితంచైనా ప్రపంచాన్ని గడగడలాడించింది. కొవిడ్ వైరస్ మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఎందరినో ప్రాణాలను బలి తీసుకుంది. దాని వల్లప్రజలు ఎన్నోవిధాలుగా నష్టపోయారు. ప్రపంచంలో అన్ని రంగాలపై కొవిడ్ ప్రభావం పడింది. తాజాగా ఇప్పుడు కొత్తగా వచ్చిన హెచ్ఎంపీవీ వైరస్ కలకలం రేపుతుంది. దీనివల్ల కలిగే అనర్థాలుఏంటోగుర్తించాలి. దీనిలక్షణాలను పరిగణనలోకి తీసుకోవాలి. దీని గురించి మన దేశంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మన ప్రభుత్వం కూడా దీనిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విదేశీ ప్రయాణాలపై ముఖ్యంగా చైనా నుండి రాకపోకలను నియంత్రించాలి. వీలైతే చైనా నుండి రాకపోకలను తక్షణమే నిషేధించాలి. ప్రజలు కూడా గతంలో మాదిరిగా కొన్ని రోజులు మాస్కులు ధరించడం మంచిది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఉక్కుపాదం మోపాలి

గంజాయిసేవిస్తూ యువత దానికి బానిసలవుతున్నారు. క్షణికావేశంతో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పాఠశాల, కళాశాలవిద్యార్థులు సైతంమత్తుకు బానిసలవుతున్నారు. గంజాయి చ్లాక్లెట్స్ కూడా విక్రయిస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ నిఘా లేకపోవడంతో గంజాయి రవాణాచేసే అక్రమార్కులు సాగుచేసే వారితో ఒప్పందాలు చేసుకొని గంజాయి కొనుగోలు అనుమానంరాకుండా రవాణాచేస్తున్నారు. దీనిపైఉక్కుపాదం మోపాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దశాబ్దాలుగా ఓటు బ్యాంకు రాజకీయాలే!

ఫిజిక్స్ అరుణ్ కుమార్

బీసిలకు రాజ్యాధికారం, చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు, మా వాటా మాకే, బీసీల కులగణన వంటి పతాక శీర్షికల తో మనదేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీలు, మేధావులు, మీడియా సంస్థలు, విద్యావేత్తలు, ఉన్నత విద్యావంతులు, బీసీ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ ఉద్యోగులు, కవులు, రచయితలు తదితరులు చేస్తున్న భావ ప్రకటనలు, సామాన్య ప్రజల మధ్య చర్చలు ఎనిమిది దశా బ్దాలకు చేరువలో వున్న స్వాతంత్ర్య భారతాన్ని నేడు తీవ్రంగా ప్రభావితం చేస్తుందనడం నిర్వివాదాంశం. ప్రపంచానికి భారతదేశం ఓ ఆశా కిరణం అంటూ మన ప్రధాని నరేంద్ర మోడీ, బీసీ డిక్లరేషన్ అంశాలతో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వంటి దేశ నాయకులు సైతం నేటి భవిష్యత్తు భారతంలో బీసీ సమాజం పాత్ర కీలకమని విశ్వసిస్తున్నారు. దాదాపు దేశ జనాభాలో 50 శాతంపైగా వున్న బీసీలు కొన్ని దశాబ్దాలుగా కొంతమంది నాయకుల స్వార్థపూరిత ఓటు బ్యాంకు రాజకీయాలతో విద్య, రాజకీయ, సామాజిక, ఆర్థికరంగాల్లో వెనుకబడి వున్నారని, ప్రజాస్వామ్య లౌకిక భారతంలో సమాన అవకాశాలు పొందలేకపోయారని గణాం కాలతో సహా కొంతమంది మేధావులు, ప్రజాప్రతినిధులు విశ్లేషిస్తున్నారు. చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అవసరమని, మా హక్కుల కోసం మా పోరాటం అంటూ బీసీల పోరుబాట ప్రారంభమైంది. స్థానికసంస్థల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 23శాతం నుంచి 42శాతానికి పెంచాలని డిమాండ్ వినిపిస్తోంది. ఏదిఏమైనా భారత్ లాంటి దేశంలో ప్రజల జీవితాల్లో మార్పు కేవలం రాజ్యాధికారం ద్వారానే సాధ్యపడుతుందని, కొన్ని దశాబ్దాలుగా రాజ్యాధికారం కొంతమంది చేతుల్లోనే వుందని, ఆ తీరు మారి ప్రజల తీర్పుల్లో మార్పు రావాలనే ఆలోచనలు బలంగా వ్యాపిస్తున్నాయి. శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులుగా బీసీలు ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రులుగా, దేశప్రధానమంత్రులుగా వున్నప్పుడే ఆశించిన మార్పు బీసీల జీవితాల్లో కనిపిస్తుందని, అందరికీ సమాన అవకాశాలు ఇస్తూనే, ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహం అందిస్తే మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా మారుతుందని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో అనంత రామన్ కమిషన్ నివేదిక, 1982లో మురళీధర రావు ఏకసభ్య కమిషన్, తెలంగాణ ఆవిర్భావంతర్వాత బి.యస్ రాములు నేతృత్వంలోని తొలి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ వంటివి ఎన్నో విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలు చాలా వెనుకబడి వున్నారని వివరించాయి. నేడు దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి నుంచే బీసీల రాజకీయ చైతన్యం కొత్త మలుపులు తిరుగుతోంది. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో, అసెంబ్లీ, లోక్‌సభల్లో బీసీల గొంతుకలు వినిపించడం లేదు. మనమంతా కలిసి దేశంలో సగం భాగమై వున్నా కూడా "మన పాలన" ఏమయ్యిందంటూ, కారణాలు వెతుక్కుంటున్నారు బీసీలు. ఇన్నాళ్లు కేవలం పనివాళ్లుగానే వుంటూ పాలించే వారిగా ఎదగలేకపోయా మని, కనీసం మన పిల్లల భవిష్యత్తులను మార్చుకుందామని అనుకుంటు



న్నారు. ఒకసారి కొన్ని దశాబ్దాల పరిణామ క్రమం గమనిస్తే కొంత మంది బీసీ నాయకులే తమ స్వార్థపూరిత రాజకీయ పదవులకోసం కొంతమంది అగ్రకులాల రాజకీయ నాయకుల వద్ద బీసీజెండా వాడుకున్నారని, కుల సంఘాల ను త్యాగం చేశారని తెలుస్తుంది. బీసీ కులసంఘాల్లో కూడా కొన్ని కులాలకు చెందిన కొంతమంది నాయకుల ఆధిపత్య ధోరణే నేటి బీసీల అనైక్యత, వర్గపోరుకు కారణమని మేధావులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ స్థాయి అధికారులువంటివారు సైతం అభిప్రాయపడుతున్నారు. అడుక్కోవడం మానేసి అడగడం నేర్చుకోవాలంటున్నారు. కనీసం ఇప్పటి నుంచైనా ఎన్ని జెండాలు మన మధ్య వున్నా "బీసీల ఎజెండానే బీసీల రాజ్యాధికారం" కావాలని తమ సందేశాలను వినిపిస్తున్నారు. బీసీల సంఘటితమే నేడు చారిత్రా త్మక అవసరమని, బీసీల ఐక్యత ఓటు రూపమై బ్యాలెట్ బాక్సులో నిక్షిప్తం కావాలని బీసీల అభ్యున్నతికై పాటుపడే వ్యక్తులను నాయకులుగా మార్చాలని ఆశిస్తున్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని సందర్భాల్లో కొన్ని రాజకీయ వేదికల ద్వారా 'మేము మాత్రమే పాలించగలం' అంటున్న కొంత మంది నాయకులకు 'బహుజనులం.. మేమెం తక్కువకాదని చూపాల్సిన సందర్భం ఆసన్నమైంది. ఒక దగ్గర 'ఆకలితో వున్న నలుగురు వ్యక్తులకు పదిమందికి సరిపడా భోజనం ఇచ్చి, ఇంకో దగ్గర ఆకలితో వున్న ఇంకో 52 మందిలో 25 మందికి సరిపడే భోజనం ఇచ్చి ఆకలి తీర్చుకోమంటే ఎలా? అని ప్రశ్నించే కలాలు, గళాలు కావాలిప్పుడు. ఆకలిబాధ అందరికీ ఒక్కటే అయినప్పుడు న్యాయం జరగాలి. ప్రస్తుత తరుణంలో బీసీల కులసంఘాల నాయకులు వారి రాజకీయ పార్టీల కతీతంగా ఏకాభిప్రాయానికి రావాలి. దీనికై బీసీల మేధావుల ఫోరాలు, బీసీల ఉన్నత విద్యావంతులు, ఉద్యోగులు తదితర బీసీ ప్రముఖులు ముందుకు రావాలి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వున్న బీసీపెద్దలు బీసీల అభ్యున్నతికై తోడ్పాటు అందించాలి. బీసీ యువత వీరి వెంట వుంటూ చర్చలు, సమావేశాల్లో వీరికి మద్దతి వ్వాలి. "ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం చదువు' మాత్రమే అన్న నెల్సన్ మండేలా స్ఫూర్తితో బీసీ కులాల పిల్లలకు జనాభా ప్రాతిపదికన సమాన విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్చలు జరిపి భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టకుండా జాతి సమైక్యత కాపాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో అహింసామార్గంలో శాంతియుత ఉద్యమాలు నడపుతూ బీసీల హక్కులకై అలుపెరగని పోరాటాలు జరగాలి. అంతర్జాతీయ స్థాయి ప్రతిభను ప్రోత్సహిస్తూనే శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా బీసీలు ఏకమై ఓటు రూపంలో ఒక్కటై 'మేమెంతో మాకంత' అంటూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మనదేశ భవిష్యత్తును మా ర్చాలి. అందరికీ తెలిసిందే..! వడ్డించే వాడు మనవాడైతే మనం ఎక్కడున్నా అన్నీ అందుతాయి. ఇప్పుడు మనకు వడ్డించే వాడు మనవాడై, మన పాలకుడైతే మన ప్రజాస్వామ్య ఫలాలు మనకు అందుతాయి. గంటలు గంటలు చర్చలు, రాజకీయ నాయకులపై విమర్శలు మాని, గతాన్ని వదిలేసే మౌనంగా బీసీలు ఐక్యమయ్యే పనులు చేస్తూపోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీల వాణి ఓటురూపమై ప్రతిధ్వనిస్తే బీసీల ప్రాతినిధ్యం అన్నిరంగాల్లో త్వరలోనే ఈ దేశం చూస్తుంది. ప్రస్తుతం యస్.సి, యస్.టి వారిరాజకీయ, సామాజిక చైతన్యం సంఘటితంవంటి అంశాలను బీసీలు ఆదర్శంగా తీసుకొని జనాభా ప్రాతిపదికన అన్నిరంగాల్లో అందరికీ సమాన అవకాశాలు కోసం అడుగులు వేయాల్సిందే. ●

# ఎన్టీఆర్ ఐలాండ్‌కు కొత్త రూపు

### - గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడి
### - ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు

**గుంటూరు కార్పోరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని బస్టాండ్ ప్రాంతం వద్ద ఉన్న ఎన్టీఆర్ ఐలాండ్ కు కొత్త రూపు తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని, దీని కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. బుధవారం



గుంటూరులోని బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ సర్కిల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సర్కిల్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. కొంతకాలంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సర్కిల్‌కు కొత్త కళ తీసుకొస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని, అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే మైనార్టీలకు సిఎం చంద్రబాబు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ చిస్టీ, శంకరి శీను, మీరావలి, సలీం, హఫీజ్, జమీర్, అన్వర్, చిన్న, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన వార్డుల్లో అభివృద్ధి బాటలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,జనవరి 8,ప్రభాతవార్త :** పశ్చిమ నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి గురైన డివిజన్లలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభివృద్ధి బాటలు వేస్తున్నారు.అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలపై దృష్టి పెట్టి కోట్లాది రూపాయలతో



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శ్రీకారం చుట్టారు.బుధవారం 21వ డివిజన్ లో రూ.1కోటి 91లక్షల 40వేలు భారీ నిధులతో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో భారీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని,తొలి నుండి అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలపై దృష్టిపెట్టానని,ఇందులోభాగంగానే నిత్యం అభివృద్ధి పనులపై సమీక్షలు చేసి,పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నికల ప్రచార సమయంలో తాను ఈ డివిజన్‌లోకి వచ్చినప్పుడు కనీసం సరైన రోడ్లు లేవని, పారిశుద్ధ్యం పడకవేసిందని దీని వలన తాము తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారని,గెలిచిన అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించానన్నారు.ఈ డివిజన్‌లో మెగా శానిటరీ డ్రైవ్ నిర్వహించానని,నిత్యం డ్రైనేజీ తొలగింపు జరుగుతుంద న్నారు. గతేడాది ఆగస్టు నెలలో కోదండ రామయ్యనగర్ 2,3లైన్లలో 80లక్షలతో 600మీటర్ల సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు.21వ డివిజన్‌లో ఆదర్శవంతమైన డివిజన్‌గా తయారు చేస్తానన్న మాటకు కట్టుబడి,మొత్తం రూ.2,71,40, 000లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని,పశ్చిమ నియోజక వర్గంలో ఎక్కడా కూడా రోడ్ల,డ్రైన్ల సమస్యలు లేకుండా, నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# శారదా నికేతనం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

**గుంటూరు విద్య,జనవరి 8,ప్రభాతవార్త :** జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన-2025లో "గగనియాన్ మిషన్" అను అంశంపై స్థానిక బ్రాడీపేటలోని శారదా నికేతనం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ



తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎం.డి.అనీషా ,ఎస్,ఈర్శిత రూపొందించిన నమూనా రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని జాతీయస్థాయి పోటీకి ఎంపికవ్వడం ఎంతో అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రేణుక అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినలును,గైడ్‌టీచర్ ఆరీఫ్‌బేగ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.ఉషాకుమారి పాఠశాలను సమర్థవంతంగా క్రమశిక్షణతో నిర్వహిస్తున్నారన్నారు.ప్రత్యేకంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుల సహాకారంతో కృషి చేస్తున్నారని గత ఏడాది మంచి ఫలితాలు సాధించారని,ఈ ఏడాది కూడా ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ ఏ.తిరుమలేష్,ఎంఈఓ అబ్దుల్ ఖుద్దూస్,ఉర్దూ డిఐ, ఎం.డి.ఖాశీం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ జనవరి 8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ లో గల టిడిపి కార్యాలయంలో వైద్య ఖర్చుల నిమిత్తం 7 లక్షల 24 వేల



232 రూపాయల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆయా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరై సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని విధాల చేయూతనిస్తున్నారని ఆమె అన్నారు. మరో పక్క హార్ట్ , కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతకర వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ క్రింద ప్రభుత్వ నిధులు విడుదల చేస్తుందన్నారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్‌ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కోడిపందాలు నిర్వహించుట చట్టరీత్యా నేరం

**కంచికచర్ల జనవరి 8 ప్రభాతవార్త :** కోడిపందాలు నిర్వహణపై నాలుగు శాఖలను అనుసంధానం చేసుకొని స్థానిక ఎంపిడిఓ ఆఫీస్‌లో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సంయుక్త సమావేశంలో రెవెన్యూ మండల పరిషత్ పోలీస్ మరియు పశు సంక్షేమ శాఖఅధికారులతో కమిటీ ఏర్పరిచారని తెలిపారు. ఈ సందర్భంగా కంచికచర్ల మండల తహశీల్దార్ పి జాహ్నవి మాట్లాడుతూ కోడిపందాల నిర్వహణ చట్టరీత్యా నేరమని మరియు హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి వ్యవహరించాలని తెలిపారు. సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గ్యాంబ్లింగ్ యాక్ట్ ప్రకారం మరియు సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకుమారి ఇటిపిఆర్ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త

# సంక్రాంతి సంబరాలపై ప్రత్యేక సమావేశం

**గుంటూరు కార్పోరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తెలుగు సంప్రదాయాలను నేటి తరానికి తెలియచేసేలా నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా అధికారులు, పుర ప్రముఖులతో ఏర్పాటు చేసిన



ఆర్గనైజింగ్ కమిటీలు కృషి చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై జీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తెలుగు సాంస్కృతి, సాంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. చిన్నారుల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరిని అలరించేలా సంబరాలను రూపొందిస్తున్నామన్నారు. అధికారులు, నగర ప్రముఖులతో ఏర్పాటు చేసిన వివిధ నిర్వహణ కమిటీల ద్వారానే సంబరాల నిర్వహణ జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు తెలియజేశారు.

# ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

### -300మందితో ముక్కోటి బందోబస్తు

**మంగళగిరి,జనవరి 8,ప్రభాతవార్త :** ఈనెల 10వ తేది మంగళగిరి పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే ముక్కోటి ఏకాదశికి 300మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు



గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు.బుధవారం మంగళగిరి నరసింహుని ఆలయం వద్ద ఏర్పాటుచేసిన క్యూలైన్లు,ఇతర సౌకర్యాలను సిబ్బందితో కలసి పరిశీలించారు.భక్తుల రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు పటిష్ట ంగా చేపట్టాలని అధికారులకు ఎస్పీ వివరించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో రామకోటి రెడ్డి ముక్కోటి కి సబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కి వివరించారు.కార్యక్రమంలో పట్టణ,రూరల్ సిఐలు వినోద్‌కుమార్, వై.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి కొండపల్లి దర్గా ఉరుసు మహోత్సవాలు

**ఇబ్రహీంపట్నం,జనవరి 8 (ప్రభాతవార్త) :** కొండపల్లి విటిపిఎస్ ప్రాంగణంలో ప్రఖ్యాతిగాంచిన హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెల 9వ తేదీ నుంచి 10, 11 తేదీలలో మూడు రోజుల పాటు జరుగునున్నాయి. అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య తెలిపారు. ఇక్కడ ఇరుకుగా ఉన్న వంతెన వలన ఉరుసు మహోత్సవానికి వచ్చే వృద్దులు, వికలాంగులు, మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చొరవతో విటిపిఎస్ అధికారులతో మాట్లాడి కాలినడక దారి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఇప్పటికే ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవ కమిటీ ఛైర్మన్ అల్తాఫ్ బాబా, కమిటీ సభ్యులు స్వయంగా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కుల మతాలకు అతీతంగా లక్షలాదిగా భక్తులు హాజరై బాబా వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ మూడు రోజుల పాటు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అందరి విజ్ఞప్తి మేరకు కాలినడకన దారి ఏర్పాటు చేసినట్లు విటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు తెలిపారు.

# చారిత్రాత్మక సంపదను భద్రంచేస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల,జనవరి 8,ప్రభాతవార్త:** చారిత్రాత్మక సంపదను భద్రంచేస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన పర్యాటకశాఖ రాష్ట్ర ఉన్నతాదికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయు నాటి దేవాలయాలు చోళులు నాటి దేవస్థానాలను వారసత్వ సంపదగాబాపట్ల జిల్లాలో ఉన్నాయన్నారు. చారిత్రాత్మకమైన దేవస్థానాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు.బాపట్ల సూర్యలంక బీచ్ కి రెండు లక్షల మంది ప్యాటకులు ఒకే రోజు వస్తుంటారన్నారు.బాచ్‌నిఅభివృద్ధిచేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు.దస్తులు మార్చుకోవడానికి, మురుగుదొడ్లు ,స్నానపు గదుతాగునీటి సౌకర్యం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు.బీచ్‌లో హెచ్‌పివి పైప్ ఏర్పాటుతో పర్యాటకులు సురక్షితంగా సముద్రంలో మునగడానికి వీలుగా



ఉంటుందన్నారు.ఇందుకు సంబందించి ప్రతిపాధనలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలన్నారు. రూ.1,650 కొబ్బరి మొక్కలునాటడమే లక్ష్యంగా చర్యలు తీసకుంటున్నామన్నారు. చిన్నగంజాం మండలంలో కాకతీయుల నాటి మోటుపల్లి బీచ్ వద్దనే వీరభద్ర స్వామి అలయం ఉందన్నారు. అనాటి అభయ శాసనం అలయం వద్దని ఉందన్నారు.2000 సంవత్సరాల క్రితం నాటి బుద్ధస్తూపం భట్టిప్రోలు మండలంలో ఉందన్నారు.వేటపాలెం మండలంలో సుమారు 200 సంవత్స క్రితం నాటి సౌరస్వతం గ్రందాలయం ఉందన్నారు.మహాత్మాగాంధీ ఇక్కడికు వచ్చి పరిశీలించినట్లు విరించారు.బాపట్ల పట్టణంలోవెయ్యేల క్రితంచోళులు నిర్మించిన అనాటి బావున్నారాయన స్వామి దేవాలయం ప్రాచుర్యంలో ఉందన్నారు. అలాగే అద్దంకి పట్టణంలో బాగ్లముఖి దేవి శక్తిపీఠం పేరళి గ్రామంలో పార్యటకులు బోట్లతో షికారు చేయడానికి సౌలభ్యం ఉందన్నారు. పర్యాటక శాఖద్వారా నిదులు కేటాయించి వీటిని అభివృద్ధిచేస్తే బాపట్లజిల్లా పర్యాటకప్రాంతంగా మారుస్తుందన్నారు. వీటినిప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.నిదుల కేంద్రానికి నివేదిక పంపాలన్నారు.ఈ సమావేశంలోపార్యటక శాఖఅపరేషన్‌రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పద్మావతి,శివషరమ్ తదితరులుపాల్గొన్నారు.

# 10న పెన్షన్ అదాలత్

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 8,ప్రభాతవార్త :** కృష్ణ,గుంటూరు,ప్రకాశం జిల్లాల్లోఉన్న భవిష్యనిధి పెన్షనర్లు వారి ఫిర్యాదులు,దర్యాప్తులు నేరుగా భవిష్యనిధి కార్యాలయంలో జనవరి 10వ తేది ఉదయం 11గంటలకు పెన్షన్ అదాలత్ మరియు ప్రయాస్ వెబినార్ లో సమర్పించుకోవచ్చని అసిస్టెంట్ పిఎఫ్ కమీషనర్ (పెన్షన్),భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం విజ్ఞప్తి చేస్తుంది.పిఎఫ్ కార్యాలయానికి రాలేకపోతే ఆన్‌లైన్ ద్వారా ,వాట్స్‌యాప్ ద్వారా పెన్షన్ అదాలత్‌కు పంపించాల్సిందిగా కోరుతున్నారు.తమ ఫిర్యాదులు,దర్యాప్తులు,సమస్యలు,ఇబ్బందులు పోస్టు ద్వారా కూడా పంపించవచ్చని తెలిపారు.

# చౌకధరల దుకాణాదారుల రాత పరీక్ష వాయిదా

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 8,ప్రభాతవార్త :** నేడు (09.01.2025)స్థానిక రెవెన్యూ కళ్యాణమండపంలో జరుప నిర్ణయించబడిన చౌకధరల దుకాణాదారుల నియామకం కొరకు రాత పరీక్ష,రాష్ట్ర హైకోర్టులో దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌ల వలన వాయిదా వేయడం జరిగింది.రాత పరీక్ష తేది తదుపరి తెలియజేయబడుతుందని,అభ్యర్థులు గమనించాలని ఆర్డీఓ కార్యాలయంలో తెలియజేస్తుంది.

# పల్లెలలో రహదారులకు నూతన శోభ

**ఇబ్రహీంపట్నం,జనవరి 8 (ప్రభాతవార్త) :** ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం వచ్చిన గ్రామాలలో రహదారులు "పల్లెపండుగ్గతో నూతన శోభను



సంతరించుకుంటున్నాయని, పల్లెలు ప్రగతిబాట పడుతున్నాయని మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ అన్నారు. "పల్లెపండుగ్గకార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో రూ.85 లక్షలతో నూతనంగా నిర్మించిన రహదారులను శాసనసభ్యులు కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలపాడు గ్రామ అభివృద్ధికి మరో రూ.1.5 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో బిసి ఏరియాలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. "పల్లెపండుగ్గ కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో తొలివిడత రూ.22.5 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులతో గ్రామాలలో విస్తృతంగా రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పలు చోట్ల నిర్మాణాలు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పాటుపడుతూ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మూలపాడు గ్రామస్తులు ఏర్పాటు చేసిన సంక్రాంతి రంగవల్లులు, గంగిరెద్దుల ఆటలు అందరినీ అలరించాయి.

# జిల్లా పరిధిలో కోడిపందాలు, జూధాలు గాని ఆడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు

**నందిగామ జనవరి 8 ప్రభాతవార్త :** విజయవాడ సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ఎలాంటి కోడి పందాలకు, కాసినో, జూదల వంటి వాటికి ఎక్కడా అనుమతులు ఇవ్వలేదని విజయవాడ రూరల్ డిసిప మహేశ్వర రాజు తెలిపారు. బుదవారం నాడు నందిఆమ సబ్ డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయం ఆవరణలో గంజాయి కేసుకు సంబందించిన వివరాలు అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కడా కూడా కోడిప ందాలకు కాసినో జూదల వంటి వాటిని జరగకుండా నిరోదించడానికి



చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెనుగంచిప్రోలు లో కాసినో జూదలు ఏర్పాటు చేస్తున్నారనే వదంతులపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆయా శాఖల అధికారులను కమిటీ గా ఏర్పాటు చేసి కోడి పందాలను జూదాలను నిరోధించదానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఇప్పటివరకు వాహనాల మీద ఉన్న చలానాలను చెల్లించాలని లేనట్లు అయితే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసీపీ తిలక్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపు గుంటూరు కృష్ణా జిల్లాల యువత అభివృద్ధికి మేలిమలుపు : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్,జనవరి 8,ప్రభాతవార్త :** తొలిపొద్దు వెలుగు కిరణంలా స్థానిక నల్లచెరువు వాకింగ్ ట్రాక్ వద్ద తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నజీర్,మాజీమంత్రి ఆలపాటి రాజా ఉదయించారు.వాకింగ్ ట్రాక్‌కు వచ్చిన ప్రజలతో మమేకమవుతూ ఆప్యాయంగా పలకరించి, పట్టభద్రులు,ఉద్యోగులతో మాటామంతి నిర్వహించారు.ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ తీసుకోవాలని,ప్రతి ఒక్కరూ వ్యాయామానికి సమయం కేటాయిసు ్తన్నందుకు అభినందించారు.ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరపున మాజీమంత్రి ఆలపాటి రాజా ఎమ్మెల్సీగా పోటీచేస్తున్నారని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు.నగరంలోని ప్రజలకు ఎలాంటి సమస్యలున్నాయో స్పష్టంగా తెలిసిన నేత ఆలపాటి అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు.విద్యావంతులు ఆలోచించి ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తుకు ఆలపాటి రాజాను పెద్దల సభకు పంపించాలని కోరారు.వారి వెంట టిడిపి నాయకులు, ప్రజలు ఎల్లప్పుడు ఉంటారని ఆకాంక్షిస్తున్నా నని తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి,చిస్టి,చౌదరి శ్రీను,చల్లా ఆంజనేయప్రసాద్, మాలకొండయ్య,రవి వహీద్,చిన్నబుజ్జీ వేముల శ్రీను,ఫిరోజ్,వీరారెడ్డి,వాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులు తమ హయాంలో చేపట్టాం : విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 8,ప్రభాతవార్త:** 2024లో పలు అభివృద్ధి పనులను తమ హయాంలో చేపట్టామని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం కార్పొరేషన్ లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థ లోని ఇన్‌ఫర్‌మేషన్ పార్కు,ఆంధ్ర రత్న పార్క్,కృష్ణానది వారధి వల్ల పైలాన్ పార్క్,వెంకటేశ్వర నగర్ కాలనీ పార్కు,సుందరయ్యనగర్ వద్ద మసీదు పార్క్‌లను రూ.31లక్షల42వేలు వెచ్చించి మూడు సర్కిళ్ళలో పార్కులను అభివృద్ధి చేశామని తెలిపారు. అంతేకాక పచ్చదనాన్ని



పెంపొందించడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం బయట గ్రీనరీ,లోటస్ ల్యాండ్ మార్క్ ప్రాంగణంలో గ్రీనరీ,స్క్రూబ్రిడ్జి నుండి బెంజి సర్కిల్ వరకు రూ.76లక్షల వెయ్యి రూపాయలు వెచ్చించి మూడు సర్కిల్‌లలో గ్రీనరీ అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.వినాయక చవితి,దసరా మహోత్సవాలు,భవానీ దీక్షల విరమణ సందర్భంగా నగరానికి విచ్చేసే భక్తులు,నగర ప్రజలకు వైద్య శిబిరాల ద్వారా ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. కృష్ణవేణి ఘాట్‌లో భవానీ దుస్థులను తొలగించడానికి కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేసామని తెలిపారు. వినాయక చవితి పర్వదినాలలో కాలువల్లోని నీరు కలుషితం కాకుండా ప్రజలకు అవగాహన కల్పించి చెత్త,పూలను విడిగా సేకరించి ప్రాసెస్ చేస్తున్నామన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని షాపు యజమానులకు సర్కిల్స్ నందు ప్రతి మంగళవారం మొబైల్ కోర్టును నిర్వహింపచేస్తున్నామన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ,వాక్సినేషన్ చేయిస్తున్నామని, 69 కి.మీ. మేర లిట్టర్ ఫ్రీ రోడ్లు,ముఖ్య కూడళ్ళలో రోడ్లతో పాటు గన్నవరం విమానాశ్రయం వరకు ఉన్న రోడ్లను డివైడర్‌లను శుభ్రపరుస్తున్నామన్నారు. కంపాక్టర్ వెహికల్స్ పెద్దవి-11,చిన్నవి-34 ద్వారా చెత్తని తరలిస్తున్నామన్నారు. సేకరించిన చెత్తను గుంటూరు లోని నాయుడు పేట వద్ద ఉన్న జిందాల్ సంస్థకు తరలిస్తున్నామని, సింగ్‌నగర్,ఆటోనటర్ వద్ద గల ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు కూడ తరలిస్తున్నామన్నారు.ప్రజలకు ఇబ్బంది కల్గచేస్తున్న కోతులను పట్టి అడవులలో వదులుతున్నామన్నారు.ప్రజారోగ్య విభాగంలో విన్నూత్న సాంకేతికతను వినియోగిస్తున్నామని, రోడ్లు,డ్రెయిన్‌లు,ఖాళీ స్థలాలు,చెత్తకు గురయ్యే ప్రదేశాలు,నల్ల మచ్చలు,కాలువ గట్లు,వివిపి మార్గాలు,ఫ్లై ఓవర్లపై పైలెట్ ప్రాజెక్ట్‌గా పారిశుద్ధాన్ని పరిరక్షించడం,నిరంతర పర్యవేక్షణ కోసం డ్రోన్ల వినియోగాన్ని అమలు లోకి తెచ్చామన్నారు.డ్రోన్ నిఘా సహాయంతో భారీ లోకోమోషన్,పశువులు,వీధి,క్రూరమైన కుక్కల చెదిరిన ప్రాంతాలను గుర్తించారు.

# బస్సు షెల్టర్ల నిర్మాణానికి గ్రహణం పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

**ఎ కొండూరు, జనవరి 8, ప్రభాతవార్త :** విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి విజయవాడ ఎంపి నిధులతో నిర్మాణాలు చేపట్టినా బస్‌షెల్టర్లను గుత్తేదార్ ఎన్నికల అనంతరం నిర్మాణాలను సగంలో నిలిపివేయడంతో కృష్ణారావుపాలెం కేశా గ్యామా తండా



గ్రామాల ప్రజలు అలాగే మాన్‌సింగ్ తండాకి చెందిన గిరిజన లంబాడాలు బస్‌షెల్టర్లు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇకనైనా అసంపూర్తిగా బేస్‌మెంట్ పిల్లర్ల వరకు నిర్మాణంలో ఆగిపోయిన ఈ బస్ షెల్టర్ల నిర్మాణానికి ప్రస్తుత కూటమి వెంటనే విజయవాడ ఎంపి నిధులును మంజూరు చేసి నిర్మాణంలో ఆగిపోయిన బస్‌షెల్టర్ల నిర్మాణాన్ని పూర్తి చేసి తమ ఇబ్బందులను కష్టాలను తొలగించాలని దళిత గిరిజన ప్రయాణీకులు విజ్ఞప్తి చేశారు.

# శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలి



**నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలోని శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెలేయ డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. బుధవారం ప్రకాష్‌నగర్ ప్రాంతంలోని 60 అడుగులరోడ్డు, సిబిఐటి స్కూల్, గ్యాస్ గోడౌన్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అరవింద్‌బాబు పర్యటించారు. స్థానికులు తమ వీధుల్లో రోడ్లకు సంబంధించి, డ్రైన్లకు సంబంధించి ఉన్న సమస్యలను ఎమ్మెల్యే అరవింద్‌బాబు దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన ఆయన సాధ్యమైనంత త్వరగా రోడ్లు, డ్రైన్లకు సంబంధించి పనులు ప్రారంభమవుతాయన్నారు. నిధుల కొరత అధికంగా ఉందని తెలిపారు. మరికొద్ది రోజుల్లో ప్రభుత్వం గ్రాంట్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఖచ్చితంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మౌలిక వసతుల సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పార్టీ నాయకులు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ

**మాచర్ల, జనవరి 8 ప్రభాతవార్త:** పదో తరగతి విద్యార్థులకు ఎస్టీయూ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను తులసీ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలు, సెయింటాన్స్, సెయింట్ జేవీయర్ పాఠశాలలకు చెందిన సుమారు 300 మంది పదో తరగతి విద్యార్థులకు ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా ఎస్టీయూ వారిచే రూపొందించిన స్టడీ మెటీరియల్ అందించడానికి సంస్థ సహకారం అందించిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి స్కాలర్‌షిప్ కూడా అందిస్తున్నామన్నారు. పరీక్షల సమయంలో రెండు నెలలపాటు పోషకాహారం కూడా అందిస్తామని తెలిపారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.గంగాధరబాబు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో రూపొందించామన్నారు. ఎస్టీయూ నాయకులు కృష్ణానాయక్, ఎక్స్‌మస్ జాన్, డేవిడ్ విల్సన్, గోవిందరావు, భాస్కరబాబు, కెనడీ, శ్రీతులసీ ఎడ్యుకేషనల్ ట్రస్టు సహకారంతో 300 మందికి మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు ఎం.రామారావు, యు.థామసమ్మ, క్రాంతికుమార్, పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**మాచర్ల, జనవరి 8 ప్రభాతవార్త:** పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కేసీపీ సిమెంట్స్ జనరల్ మేనేజరు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల విశిష్టత, అవగాహన కల్పించడం కోసం ఈ సంబరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు హరిదాసు, పల్లెపడుచుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. భోగిమంటలు, పొంగళ్లు, బొమ్మలకొలువు, ముగ్గుల పోటీలు, ఆటపాటలతో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వచ్చిన జనరల్ మేనేజరు భార్య సుశీల మాట్లాడుతూ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, సామాజిక స్పృహను, ఆరోగ్యాన్ని, ఆయుష్షును వృద్ధి చేసే ఎన్నో అంశాలతో కూడిన పండుగ సంక్రాంతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీపీ హెచ్‌ఆర్ శ్రీనివాస్, సమస్థితి మహిళా మండలి సభ్యులు, పాఠశాల హెచ్‌ఎం కేవీఎస్‌ఆర్‌కే శాస్త్రి, ఏఓ విజయశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అక్షర దానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది

**దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త :** అన్నదానం ఆకలిని తీర్చగలిగితే అక్షర దానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని శ్రీతులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. బుధవారం 10వ తరగతి విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. దుర్గి జిల్లాపరిషత్, కేజీబివి పాఠశాలలోని 160 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ మండలంలోని మిగిలిన ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలో మెటిరీయల్‌ను అందచేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. ఎస్టియు ఉపాధ్యాయ సంఘం రూపొందించిన మెటిరీయల్‌ను తమ ట్రస్ట్ అందించటంతో పాటు స్కాలర్‌షిప్‌ను కూడా అందిస్తామన్నారు. పరీక్షల సమయంలో రెండు నెలల పాటు పోషకాహారాన్ని అందిస్తామన్నారు. ఈ మెటిరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, నైపుణం గల ఉపాధ్యాయులతో రూపొందించటం జరిగింద న్నారు. కార్యక్రమంలో యస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.గంగాధర్ బాబు, రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ సిహెచ్ అనంత రామయ్య, ఎస్‌టియు నాయకులు నబీసాహెబ్, యర్రం ఏడుకొండలు, హనుమంతరావు, యంఈఒ బెంజిమెన్, ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పట్టణంలో పర్యటించారు. వైకాపా నాయకులు ఆవుల పుల్లయ్య కనుమూయడంతో సమాచారం తెలుసుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించారు. కాంగ్రెస్‌పార్టీతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోనూ సుదీర్ఘకాలం ఆయన సేవలందించారని గుర్తు చేశారు. రేషన్ డీలర్‌గాను ఆయన ప్రజలకు సేవలందించారని తెలియజేశారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు అచ్చి శివకోటి, షేక్.మాబు, అంజి, బహదూర్, సైదా, చిన్నబాబు పాల్గొన్నారు.



**ఏలూరు భాగ్యలక్ష్మికి నివాళులు ...**

పట్టణంలో ప్రముఖ కాపు సంఘం నాయకులు ఏలూరు భాగ్యలక్ష్మి కనుమూశారు. ఆమె మృతి సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా ఆయన ఏలూరు ప్రసాద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఖాదర్‌బాషా, స్థానిక నాయకులు ఉన్నారు.

# వర్క్ బోర్డు అధికారిపై దాడి

**యడ్లపాడు, జనవరి 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుట్టకోట గ్రామంలో వర్క్‌బోర్డు అధికారిపై దాడి జరిగిన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించి ఎస్సై వంకాయలపాటి బాలకృష్ణ వివరిస్తూ పుట్టకోట గ్రామ పరిధిలోని దర్గా హజరత్ బురావుద్దీన్ దర్గ క్రింద 87.20ఎకరాలు ఉందని, అయితే ఈ భూమిని వర్క్ బోర్డు అధ్వర్యంలో వేలం పాట నిర్వహించి రైతులకు కౌలుకు ఇవ్వటం జరుగుతుందని, అయితే గతంలో పాడుకున్న గ్రామానికి చెందిన వారు గత మూడు సంవత్సరాల నుండి కౌలు ఇవ్వటం లేదని, దీనికి సంబంధించి వర్క్ బోర్డు చైర్మన్ అదేశాలను సారంగా అందులో విధులు నిర్వహించుతున్న ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించుతున్న షేక్ కరీముల్లా బాషా మంగళవారం పొలం వద్దకు వచ్చి పొలంలో ఉన్న పంటను ఫోటోలు తీస్తుండగా అక్కడకు వచ్చిన గ్రామానికి చెందిన కాకర్లమూడి మాధవరావు మరో అయిదుగురు వ్యకు_లు అక్కడికి వచ్చి ఇక్కడ ఎందుకు ఫోటోలు తీస్తున్నావు అని ఇతనిని అసభ్యకరంగా మాట్లాడి అతనిపై దాడి చేసి అతని సెల్‌ఫోన్ పగుల కొట్టి మరలా భూమి వైపు వచ్చినుట్లు కనబడితే చంపేస్తామని బెదిరించటం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని వర్క్ బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకు పోగా వారి అదేశాలను సారంగా మంగళవారం సాయంత్ర సమయంలో స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు అందజేయటం జరిగిందన్నారు. వారి ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నట్లు తెలిపారు.

# పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** పూడికతీత పనులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు. సత్తెనపల్లి మండల పరిధిలోని కంటెపూడి గ్రామం చేగు దాబా గార్డెన్స్ వద్ద లింగంగుంట్ల మేజర్ కాలువ పూడికతీత పనులను వేగంగా చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ఉండాలని ఎమ్మెల్యే కన్నా అధికారులకు సూచించారు. కాలువల్లో తూటుకాడ, నాచు పెరగడం వలన నీరు పారేందుకు అవకాశం ఉండటం లేదన్నారు. చివరి భూములకు సాగునీరు అందేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.



# డంపింగ్ యార్డు అగ్నిప్రమాదంపై పిర్యాదు



**చిలకలూరిపేటటౌన్, జనవరి8, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్‌లో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. ఈ సంఘటన యాదృచ్ఛికంగా జరిగినది కాదని, కావాలనే ఉద్దేశపూర్వకంగా డంపింగ్ యార్డ్‌లో నిప్పు పెట్టి అగ్నిప్రమాదానికి కారణం కావచ్చని కమీషనర్ అన్నారు.

# సత్తెనపల్లి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి



**నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త :** సత్తెనపల్లి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి నియమితులయ్యారు. అయితే ఈ నియామకానికి సంబంధించి అధికారికంగా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రకటన వెలువడాల్సి ఉంది. పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి ఎన్నో ఏళ్ళుగా పార్టీకి సేవలందిస్తు న్నారు. వారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రారంభం నుండి పార్టీ అధినేత వై.ఎస్.జగన్ వెంట నడిచారు. ఆయన నిర్వహించిన పాదయాత్రలోనూ వారి కుటుంబం తమవంతు సేవలను అందించింది. అదే విధంగా నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలకు సంబంధించి డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి కుటుంబానికి వ్యక్తిగతంగాను ప్రత్యేక అనుచరవర్గం ఉంది. 2014 నుండి వారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తూ వస్తున్నారు. 2019లో సత్తెనపల్లి నియోజకవర్గంలోనూ వారి కుటుంబసభ్యులు గట్టి ప్రయత్నం చేశారు. 2024 ఎన్నికల్లోనూ నరసరావుపేట నుండి పోటీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ నుండి విరమించుకొని పార్టీ పటిష్టతకు, గెలుపుకు కృషి చేశారు. మొత్తం మీద వారి ప్రయత్నాలు పార్టీ అధినేత వద్ద ఫలించినట్లు వారి కుటుంబ సన్నిహితులు చెప్తున్నారు. అధికారికంగా సత్తెనపల్లిలో పూర్తి స్థాయిలో పార్టీ పగ్గాలను చేపట్టి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆదేశాలు రావాల్సి ఉంది.

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనతో రాష్ట్రానికి మేలు : నాగోతు శౌరయ్య



**నకరికల్లు, జనవరి 8 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటనతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. రెండు లక్షల కోట్ల కు పైగా భారీ ప్రాజెక్టలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖలో ప్రారంభించడం సంతోషమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి కేంద్రం నుండి లక్షల కోట్ల పెట్టుబడులను అందించడం ప్రజలకు ఉపయోగమన్నారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ రూ.1.85 లక్షల కోట్లు, రోడ్డు, రైల్వే పనులు రూ.19.5 వేల కోట్లు, పదికి పైగా కీలక ప్రాజెక్టలకు శంఖుస్థాపన నిర్వహించడం విశేషమన్నారు. అభివృద్ధిలో దేశంలోనే ఏపిని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి ప్రధాని మోడీ పర్యటన మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో జరుగుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నట్లు నాగోతు శౌరయ్య తెలియజేశారు.

# శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవంలో సుందరకాండ హోమం

**గుంటూరు కల్చరల్, జనవరి 8, ప్రభాతవార్త :** స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణంలో శ్రీమారుతీ దేవాలయం, శ్రీరామసేవా సమితి వారణాసి వార్ల సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత ్సవాలు 5వ రోజు కార ్యక్రమంలో భాగంగా ఉదయం కార ్యక్రమంలో అన్ని వైభవంగా సుందరకాండ హోమం నిర్వహించారు. మధ్యాహ్నంన నుండి యుద్ధకాండ హోమం ప్రారంభించారు. ఉదయం 7నుంచి 12గంటల వరకు రామాయణ పారాయణాలు సాయంత్రం 2నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పారాయణ నిర్వహించి తదనంతరం 6గంటల నుంచి హారతి నీరాజనం మంత్రపుష్పములు సమర్పించి దర్బారు సేవ చేసి తీర్థప్రసాద వితరణ జరిగింది. కార ్యక్రమంలో అన్ని శ్రీరామ సేవా సమితి గురువులు బ్రహ్మశ్రీ ఉలిమిరి సోమయాజులు ఆధ్వర్యంలో నిర్వహించుట జరుగుతున ్న కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# రాష్ట్ర మీడియా కార్యదర్శిగా వరికుంట యేసయ్య



**పెదకాకాని, జనవరి8, ప్రభాతవార్త:** ప్రజసంకల్ప వేదిక రాష్ట్ర మీడియా విభాగం కార్యదర్శిగా వరికుంట యేసయ్య ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం ప్రజసంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మేరకు రంగసాయిరెడ్డిచేతుల మీదగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా యేసయ్య మాట్లాడుతూ ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ మిడియా విభాగం కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రంగసాయిరెడ్డికి కృతజ్ఞతలుతెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రజల్లో ఆర్టిఐ పట్ల అవగాహన కల్పించి ప్రజా సంకల్ప వేదిక అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరము ప్రజా సంకల్ప వేదిక సంఘం సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న కార్యవర్గం అభినందించారు.

# నూతన టెక్నాలజీతో రోడ్ల నిర్మాణం

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని రహదారులు గుంతలతో పూర్తిగా పాడైపోయి ఉండడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా అందుకు అయ్యే ఖర్చును కూడా బడ్జెట్‌లో కేటాయించింది. గత వైకాపా ఐదేళ్ళ పాలనలో రోడ్లన్ని పాడైపోయినప్పటికీ ఒక్క పైసా కూడా రోడ్ల నిర్మాణానికి ఖర్చుచేయలేదు. వైకాపా ప్రభుత్వం ఎంత సేపటికి పథకాల అమలుపై దృష్టి పెట్టి రోడ్లను పట్టించుకోలేదు. దీంతో ప్రయాణీకులు, వాహనచోదకులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి నాటికి గుంతల రోడ్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. దీంతో అధికారులు నూతన టెక్నాలజీని ఉపయోగించి రోడ్లు మన్నికకగా ఉండేందుకు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు నుంచి దండమూడి మీదుగా మామిళ్ళపల్లి వెళ్ళే రహదారిని నూతన టెక్నాలజీతో నిర్మాణం చేస్తున్నారు. రోడ్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండేందుకు జియో గ్రిడ్ మ్యాట్‌ను ఉపయోగించి రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. దీని ద్వారా రహదారులు మన్నికకగా ఉండేందుకు అవకాశం ఉంటుందని సంబంధి నిపుణులు చెప్తున్నారు. జియో గ్రిడ్ మ్యాట్ వేయడం వల్ల వర్షపునీరు త్వరగా భూమిలోకి దిగకుండా రోడ్డు మన్నికను కాపాడుతుందని, తద్వారా రోడ్డు పగుళ్ళివ్వడం జరగదంటున్నారు. మండలంలోని రోడ్లన్నింటిని శ్రీ సాయి సిరి కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సంస్థ అధినేత చిడిపోతు సురేష్‌బాబు దగ్గరుండి అత్యాధునిక సాంకేతిక పరిజా ్ఞనంతో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే తాము ఈ టెక్నాలజీని ఉపయోగించి రోడ్లు, కాలువలు కూడా నిర్మాణం చేస్తున్నామన్నారు. దీని ద్వారా మన్నిక ఎక్కువ ఉంటుందన్నారు. కట్టెంపూడి అడ్డరోడ్డు నుండి దండమూడి మీదుగా మామిళ్ళపల్లి రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనా పథకం ద్వారా చేపడుతున్నట్లు చెప్పారు. సుమారు ఆరు కిలో మీటర్ల మేర ఈ రహదారి నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకుగాను సుమారు రూ.6లక్షల నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.



# రవ్వారంలో రెవిన్యూ గ్రామ సదస్సు



**నూజెండ్ల, జనవరి8, ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో రెవిన్యూ గ్రామ సదస్సు బుధవారం అధికారులు నిర్వహించారు. డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, గ్రామ రెవిన్యూ అధికారి పద్మ, పోలయ్య, సర్వేయర్ జయరావు, సిబ్బంది హాజరయ్యారు. లక్ష్మీపురం, జేసీనగర్ గ్రామస్తులు సన్మానం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీలు అందజేశారు. అలాగే రాముడుపాలెం, రవ్వారం గ్రామస్తులు డీకే పట్టాలు, చెరువు సర్వే తదితర భూ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు అందజేశారు.

# విద్యావికాస్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు



**వినుకొండ, జనవరి8, ప్రభాతవార్త:** తెలుగు సంస్కృతి సాంప్రదాయలకు సంక్రాంతి పండగ ప్రతిక అని తెదేపా నాయకులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డు నందు గల విద్యావికాస్ స్కూల్ నందు సంక్రాంతి పండుగ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరు సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలు సాధించాలి

## -గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాఘవ

**బొల్లాపల్లి, జనవరి8, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాలు సాధించాలని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డిసి ఛైర్మన్ గంగినేని రాఘవ అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఫౌండేషన్ తరుపున ఎస్టీయు వారిచే రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత విద్యకు పదోతరగతి పునాది వట్టిందని విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ గంగినేని ఫౌండేషన్ అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించి అండగా ఉండి ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, ఎస్టీయు నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఈపూరు, జనవరి8, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని దుస్మాన్‌పేట తండాలో బుధవారం జరిగింది. సంఘటన వివరాల మేరకు బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెం గ్రామానికి చెందిన కడియం బాలయ్య (45) కూలీ పనుల డబ్బుల కోసం దుస్మాన్‌పేట తండాకు వచ్చి ద్విచక్రవాహనంపై తిరిగి వెళ్తున్న క్రమంలో ఆర్టిసి బస్సు ఎదురుగా ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు కలరు.

# శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వినుకొండ, జనవరి8, ప్రభాతవార్త:** ధనుర్మాసం పురస్కరించుకొని స్థానిక శ్రీనివాసనగర్‌లో వేంచేసి ఉన్న అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం 27వ రోజు కుద్దైరాయ్ పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు



**వినుకొండ, జనవరి8, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజి నందు ఇంటర్ విద్యార్థినులకు ముగ్గుల పోటీలు బుధవారం ఏర్పాటు చేశారు. 158 విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థినులు బి. యేసమ్మ, జె. శ్రీ వల్లి మొదటి బహుమతి గెలుపొందారు. ద్వితీయ బహుమతి చీకటీగలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతి శావల్యాపురం జెడ్పి స్కూల్ విద్యార్థినులు గెలుపొందగా బహుమతులు ప్రధానం చేశారు.

# రంగోత్సవంలో సత్తాచాటిన కొండవీడు పాఠశాల విద్యార్థులు

**యడ్లపాడు, జనవరి 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామంలోని పిఎమ్ శ్రీ ఎంపీయూపి పాఠశాల విద్యార్థులు తమ సత్తాచాటారు. ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో డైట్ కళాశాలలో జరిగిన రంగోత్సవం 2024-25వ సంవత్సరానికి సంబంధించి కార ్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన ఎమ్ సాయి, ఎ చరణ్, షేక్ హఫీసాకౌసర్, రంగోలీలో తృతీయ బహుమతి వై వర్షా, వి కావ్య, డి శ్రీలక్ష్మి, జె శశిలేఖ, ఫోక్ డ్యాన్స్‌లో ద్వితీయ బహుమతి పొందిన షేక్ ఫారహన్, కె స్మైలీ, షేక్ రఫీ బానూ, షేక్ అఫీసా, డి నవ్య, డిజిటల్ కాలేజ్‌లో ద్వితీయ ఎమ్ సాయిచరణ్, తృతీయలో షేక్ షాహిద్ గెలుపొందటం జరిగిందని పాఠశాల హెచ్‌ఎమ్ శ్రీనివాసరావు తెలిపారు. వీరందరికీ గుర్తింపు ప్రసంసా పత్రాలను అందజేసారని, జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాదించిన విద్యార్దులు ఈ నెల 24వ తేది రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్దులకు అభినందనలు తెలిపారు.



# మానవతా విలువలు, నిజాయితీపై విద్యార్థులకు అవగాహన



**యడ్లపాడు, జనవరి 8, ప్రభాతవార్త :** కులము కాదు మానవత్వం ముఖ్యం, అవినీతి వద్దు నిజాయితీ ముఖ్యం అనే నినాదంతో నోకో అర్గనైజేషన్ పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించుతుందని, ఇందులో భాగంగా విద్యార్దులకు మానవతా విలువల గురించి నిజాయితీ గురించి వివరించి తదుపరి విద్యార్దులకు వ్యాసరచన పోటీలను నిర్వహించటం జరిగిందని నిర్వాహకులు జీవన్, సుబ్బారావు, నాగేశ్వరరావు, సైదులు తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియంలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్దులకు గ్లోబు మరియు మీరూ శ్రీలు పుస్తకం, జామెం ట్రీలను అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన, అతిధి పోపూరి వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్దులకు బహుమతులు అందజేసారు.

# తోట పవన్‌కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, జనవరి8, ప్రభాతవార్త:** పురుషోత్తమపట్నం గ్రామానికి చెందిన తోట లక్ష్మీనారాయణ కుమారుడు పవన్ కొంతకాలంగా అస్వస్ధతకు గురై చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం కందిమళ్ల ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులు కందిమళ్ల వాసుదేవను అతని ఆరోగ్య పరిస్థితి గురించి విచారించారు.

# ముగిసిన రెవెన్యూ సదస్సులు

## -పచ్చలతాడిపర్రులో గ్రామ సభకు 7అర్జీలు

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: నెల రోజులపాటు జరిగిన రెవెన్యూ సదస్సులు బుధవారంతో ముగిశాయి. డిసెంబర్ ఆరో తేదీ ప్రారంభమైన రెవెన్యూ సదస్సుల్లో అధికారులు వివిధ గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో ఉండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను నెల రోజుల్లో పరిష్కరించాల్సి ఉంది. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో జరిగిన గ్రామ సభకు రీ సర్వేకి సంబంధించి రెండు అర్జీలు అడంగల్ సవరణకోసం ఐదు అర్జీలు మొత్తం ఏడు అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు.



వీటిని త్వరలో విచారణ చేసి అర్జీదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు రామారావు, హసన్ అహమ్మద్, దేవాదాయశాఖ ప్రతినిధి మల్లెల రమేష్,విఆర్వోలు, సిబ్బంది దేశం నాయకుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

# బొప్పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



చిలకలూరిపేటరూరల్,జనవరి8,ప్రభాతవార్త: మండలంలోని బొప్పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు అమెరికాకు చెందిన బెస్ట్ రన్నర్స్ అధినేత తూబాటి కిషోర్‌కుమార్ అందచేసిన కంప్యూటర్‌ను టీంసభ్యులు పావని బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లుకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో యంఈఓ కె లక్ష్మీ, క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 13న డిఆర్ఎన్ఎస్‌సివిఎస్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త:** పట్టణంలోని డిఆర్ఎన్‌సివిఎస్ కళాశాల, ఎస్‌సివిఎస్ జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఈనెల 13వ తేది పసుమర్రు గ్రామంలోని డిఆర్ఎన్ఎస్‌సివిఎస్ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు తాళ్ల అంజిరెడ్డి బుధవారం తెలిపారు. గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో స్థిరపడ్డ కళాశాలకు చెందిన పూర్వవిద్యార్థులందరూ ఈ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శీలం నాగేశ్వరరావు, హరిదాసుల శ్రీనివాసరావు, శ్రీరాం చలపతిరావు, తోట కిషోర్, మల్లెల శివనాగేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసరావు, సయ్యద్ వహబ్, అడపా రవి, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, పిట్టల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భావన డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్



**నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త :** భావన డిగ్రీ కళాశాల (విక్టరీ)లో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను బుధవారం నిర్వహించారు. హెట్రో ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. బిఎస్సీ, బికాం విద్యార్థులకు వ్రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, ముఖాముఖి ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలకు విద్యార్థులను ఎంపిక చేశారు. మొత్తం 85 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 37 మంది విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. వారికి వార్షిక వేతనం రూ.2.65 లక్షలు ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, శివగణేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కళావేదిక ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**రొంపిచర్ల, జనవరి 8 ప్రభాతవార్త :** కళావేదిక ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను స్థానిక టౌన్‌హాల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయాలని నిర్వాహకులు ఈశ్వరరెడ్డితో పాటు గిరిరాజు అయ్యప్పరాజు, ఎం.గోపాలబాబు, అయినవోలు సాంబశివరావు, బత్తుల మురళి, స్వర్ణ రామిరెడ్డి, కవి వెంకటరెడ్డిలు తెలియజేశారు. పడక సీను పౌరాణిక పద్యనాటిక బి.ఎస్.రెడ్డిచే ఇంద్రజాల ప్రదర్శన, కూచిపూడి డ్యాన్సర్ నృత్య ప్రదర్శన, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు 11,12 తేదీలలో సాయంత్రం జరుగుతాయని వారు తెలియజేశారు.

# రెవిన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులు త్వరగా పరిష్కరిస్తాము


**అమృతలూరు, జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోడపాడు గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సుకు 9 ధరఖాస్తులు వచ్చినట్లు తహశీల్థార్ కె.నెహ్రుబాబు తెలిపారు. బుధవారం బోడపాడులో రెవిన్యూ అధికారులు రెవిన్యూ సదస్సును నిర్వహించారు. 06-12-2024న మండలంలోని కోరుతాడిపర్రు గ్రామంలో మొట్టమొదట రెవిన్యూ సదస్సును నిర్వహించారు. 08-01-2025న బోడపాడు గ్రామంలో రెవిన్యూ సదస్సు ముగిసింది. బోడపాడు రెవిన్యూ సదస్సులో తహశీల్థార్ కె.నెహ్రుబాబు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన కొన్ని ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించామని, మిగిలిన ధరఖాస్తులను పరిశీలించి వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని తహశీల్థార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనగాల శ్రీనివాసరావు, డిటి ఎం.శివయ్య, పంచాయతీ కార్యదర్శి బాగ్యరాజు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# వ్యవసాయాధికారుల సిఫార్సుమేరకే ఎరువులు వాడాలి



**అమృతలూరు, జనవరి 8, ప్రభాతవార్త:** రైతులు విచక్షణారహితంగా పైరులకు రసాయనికి ఎరువులు వినియోగించరాదని ఏఓ వి.లోకేశ్వరి తెలిపారు. మండలంలోని మూల్పూరు, పెదపూడి గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఏఓ లోకేశ్వరి మాట్లాడుతూ వ్యవసాయాధికారుల పిఫార్సు మేరకే మొక్కజొన న్న, తెల్లజొన్న పైరులకు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. మొక్కజొన్న పైరులో కాండంతొలుచు పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి ఆనంద్‌బాబు, ఎఇఓ ఐ.శ్రీకాంత్, విఏఏలు శ్రీమణిపూజ్య, ఫృద్వీరాజ్, రైతులు పాల్గొన్నారు.

# దక్షిణభారత సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైన పల్నాడు విద్యార్థి



**నరసరావుపేట టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :** దక్షిణభారత సైన్స్ ఫెయిర్‌కు పల్నాడుకు చెందిన విద్యార్థి దిలీప్ ఎంపికయ్యారు. గైడ్‌గా వ్యవహరించిన టీచర్ ప్రసాద్ సూచనలతో దిలీప్ అంబుబ్యాగ్ ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నారు. జనవరి 20వతేదీన పాండిచ్చేరిలో జరగబోయే దక్షిణభారత విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్నారు. దిలీప్‌ను కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు రాష్ట్ర సమగ్ర శిక్షా సంచాలకులు బి.శ్రీనివాస్, డైరెక్టర్ ఎం.కృష్ణారెడ్డి అభినందించారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళలు అభినందనలను దిలీప్‌కు తెలియజేశారు.

# వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవిక్లబ్ చిలకలూరిపేట, గోల్డెన్ యంగ్‌స్టార్స్, వనితా డైమండ్ క్లబ్‌ల ఆధ్వర్యంలో జనవరి15వతేదిన పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంనందు మెగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ పిఆర్ఓ మద్ది వెంకట అప్పారావు తెలిపారు. పోటీలలో పాల్గొనేవారు 15వ తేది మద్యాహ్నం 12 గంటలకు కళ్యాణమండపానికి హజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ముక్కోటి ఏకాదశికి ముస్తాబవుతున్న దేవాలయాలు

**పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త:** ఈ నెల పదో తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినానికి పట్టణంలోని పలు దేవాలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామునుంచే భక్తులు దేవాలయాలకు క్యూ కట్టే అవకాశం ఉన్నందున దేవాలయాల వద్ద భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముక్కోటి సందర్భంగా పూర్వ కాలం నుంచి స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకునే ఆనవాయితీ ఉంది. దీంతో భక్తులకు తాకిడికి తగ్గట్లుగా దేవాలయం వద్ద భక్తులకు తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు అధికారులు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీ వాసవీకన్యకపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, స్వర్ణ వెంకటేశ్వరస్వామి దేవాలయం, పాతపొన్నూరు, సాయినగర్, తెలగపాలెంలోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరాల వద్ద కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా దేవాలయాల వద్ద కార్యనిర్వహణాధికారులు నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, గాదె వెంకట అమర్నాథ్, కమిటి నాయకులు కారుమూరి ప్రకాష్, కోటా రవిశంకర్ తదితరులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# అర్చకుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## -నేడు ధర్నాకు పిలుపు -బ్రాహ్మణ సంఘాల డిమాండ్

**పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వల్లీదేవసేన నాగేంద్రస్వామి దేవాలయంలో పనిచేస్తున్న అర్చకస్వామి నూతలపాటి నాగేశ్వరశర్మపై అదే ప్రాంతానికి చెందిన విజయ్‌దినకర్ దాడిచేసిన దృశ్యాలు సీసీటీవిలో రికార్డు అయి వివిధ వాట్సాప్ చానల్స్‌లో, సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. నాగేశ్వరశర్మ ఇంటి వద్ద



విజయ్‌దినకర్ తల్లితో చిన్నపాటి గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో విజయ్‌దినకర్ దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరశర్మపై విచక్షణా రహితంగా దాడిచేసి, పిడిగుద్దులు గుద్ది, ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిడుతున్న సీసీ టీవి దృశ్యాలు కూడా హల్ చల్ చేస్తున్నాయి. విధుల్లో వున్న అర్చకుడిపై దాడి జరగడంతో అర్చకసంఘాలు, బ్రాహ్మణ సంఘాలు, హిందూ సంఘాలు దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అర్చకుడిపై దాడి జరగడంతో అర్చకుడు నాగేశ్వరశర్మ ఊరు వదిలిపెట్టి బంధువుల ఇంటికి వెళ్లి తలదాచుకున్నట్లు తెలుస్తుంది. బ్రాహ్మణ మహాసభ నాయకులు ఈ దాడికి సంబంధించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విధంగా దేవాలయాల్లోకి చొరబడి దాడులు చేస్తుంటే హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందనే ఆవేదనలో హిందూ సంఘాలు,అర్చక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. దాడికి కారణమైనవారిని అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని, దేవాలయాలకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌తో బ్రాహ్మణ సంఘాలు,అర్చక సంఘాలు, హిందూ సంఘాలు గురువారం స్థానిక తెలగపాలెం రామమందిరం వద్ద ధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ విషయం ఇప్పటికే రాష్ట్రం మొత్తం పాకడంతో రాబోయే రోజుల్లో ఈ సంఘటన ఏ పరిస్థితులకు దారితీస్తుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. పోలీసులు ఈ విషయంలో చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# పంట దిగుబడులు సాధించడంపై రైతులు దృష్టి పెట్టాలి

## -మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య

**పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త:** రైతులు పంట దిగుబడులు సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య సూచించారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం, సీతారామపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేగల వెంకట్రామయ్య మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న పంటలలో యాజమాన్య పద్ధతుల గురించి, సస్యరక్షణ చర్యలు గురించి తెలిపారు.మినుము, పెసర పంటలలో నత్రజని, భాస్వరం, పొటాస్ పోషకాలను పిచికారి రూపంలో అందించినట్లయితే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు.మినుము, పెసర, జొన్న పంటలలో కలుపు మందులు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పి.దుర్గమ్మ, డి.యామని,ఎస్.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేత

**నాదెండ్ల,జనవరి8,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామం కెల్లంపల్లి భద్రాచలం జిల్లాపరిషత్ పాఠశాలలో ఎస్‌టియు సీనియర్ నాయకులు దివంగత సింగ్ మదన్‌మోహన్ జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు తూబాటి శ్రీహరిరావు ఆర్థిక సహాయంతో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీహరిరావు మాట్లాడుతూ పాఠశాల పూర్వవిద్యార్థిగా, తన యొక్క భాధ్యతగా విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ అందచేసి నట్లు తెలిపారు. రానున్న 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు తెచ్చు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణానాయక్, జె కోటేశ్వరరావు, దుర్గా ప్రసాద్, టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 160మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.



# మహతీ స్వరసుధ రజతోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,జనవరి 8,ప్రభాతవార్త :** మహతీ స్వరసుధ రజతోత్సవ సందర్భంగా జనవరి 12వ తేది ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదిక పై మధ్యాహ్నం 3నుంచి రాత్రి 9గంటల వరకు అలనాటి సినీ సౌరభాలు శీర్షికతో ఒకప్రత్యేక సంగీత విభావరి,నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతినెల ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షురాలు పత్రి నిర్మల తెలియజేశారు.

# వైయంసిఏ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త:** యంగ్‌మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ చిలకలూరి పేట శాఖ ఆధ్వర్యంలో పురుషోత్తమపట్నం రోడ్‌లోని శాంతినగర్ జంగాల కాలనీలో మంగళవారం రాత్రి పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కె రామమోహనరావు మాట్లాడుతూ చలి తీవ్రత దృష్ట్యా వృద్ధులకు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న పట్టణ ఎస్ఐ శివరామకృష్ణ మాట్లాడుతూ వైయంసిఏ చిలకలూరిపేట బ్రాంచి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైయంసిఏ చిలకలూరిపేట శాఖ గౌరవాధ్యక్షులు చుక్కా విన్సెంట్‌పాల్, బి మాణిక్యాలరావు, ప్రసన్నకుమార్, రోటరిక్లబ్ సభ్యులు అలంగార్ మోహన్, చెంచు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

**నరసరావుపేట టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :** వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఐ.మురళి, డిడిఏ ఎం.శివకుమారి, ఏడిఏ మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబులు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పాలపాడు గ్రామంలో మొక్కజొన్న పంటను వారు పరిశీలించారు. పంటలో కత్తెర పురుగు ఉన్నట్లు గుర్తించారు. గొంగళి పురుగు మొఖం తిరగబడిన వి ఆకారంలో తెల్లని చారలను కలిగి ఉంటుందన్నారు. ఆకులపై రంధ్రాలు చేస్తుందన్నారు. కత్తెరపురుగు నివారణకు దుక్కులు దున్నుకునే సమయంలో దానిని నాశనం చేయాల్సి ఉంటుందన్నారు. వేపనూనెను పిచికారి చేసుకోవాలన్నారు. భాస్వరం ఎరువులను 30 రోజుల్లోపు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసి ఛైర్మన్ పులిమి రామిరెడ్డి, వ్యవసాయ సహాయకులు బోసు తదితరులు పాల్గొన్నారు.

# బ్రోచర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని రఘురాంనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే కన్నా క్యాంప్ కార్యాలయంలో బుధవారం బ్రోచర్ల ఆవిష్కరణ జరిగింది. వావిలాల ఇండోర్ స్టేడియంలో, అమరావతి బస్టాండ్ వద్ద షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ఈ నెల 10వతేదీ లోపు పోటీలలో పాల్గొనదలచినవారు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రథమ బహుమతిగా రూ.15 వేలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



# డిఎం అండ్ హెచ్‌ఓను కలిసిన గ్రామీణ వైద్యులు

**నకరికల్లు, జనవరి 8 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవిని గ్రామీణ వైద్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంక్రాంతి, నూతన స ంవత్సర పర్వదినం సందర్భంగా ఆయనను కలిసిన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సేవలను అభినందించారు. అదే విధంగా ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు మెడికల్ షాపులు, రక్తపరీక్షల ల్యాబ్‌లు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. ఆకస్మిక తనిఖీల సమయంలో ఆర్ఎంపిల వద్ద మందుల నిల్వలు ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. నిబంధనలను పాటించాలన్నారు. చట్ట వ్యతిరేకంగా వైద్యం చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామన్నారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక వైద్యంలో పరిమితులకు మించకుండా వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు షేక్.బాజీ, షేక్.సైదా, కోశాధికారి అంజమ్‌రాజు, నాగేశ్వరరావు, బాపతు చెన్నారెడ్డి, ఎస్.వీరాంజనేయులు, రాజు, ఉప్పలపాటి వెంకట్రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.



# రుణాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి

**అమృతలూరు, జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిరుద్యోగ బిసి, ఈడబ్ల్యూఎస్ యువత బ్యాంక్ లింక్ రాయితీ రుణాల కోసం ఈ నెల 8వ తేది నుండి 16వ తేది లోపు ఓబిఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ బి.మారుతీశేషమాంబ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసిలకు 14యూనిట్‌లకు మొత్తం రూ.27లక్షలు, ఈడబ్ల్యూఎస్ 5 యూనిట్స్‌కు రూ.8లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బిసి-ఎ కు 3యూనిట్‌లు (రూ.5లక్షలు), బిసి-బి కి 3యూనిట్‌లు(రూ.6లక్షలు), బిసి-డి కి 4యూనిట్‌లు(రూ.8లక్షలు), బిసి-ఇ కి 4యూనిట్‌లు(రూ.8లక్షలు), ఈడబ్ల్యూఎస్ కమ్మ 4యూనిట్‌లు(రూ.6.5లక్షలు). జనరిక్ మెడికల్ 1 (రూ.8లక్షలు), ఈడబ్ల్యూఎస్ రెడ్డి 1 (రూ.1.5లక్షలు) అని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని, ధరఖాస్తు గడువు పూర్తి అయిన తరువాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రెడిట్ క్యాంపులు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుతుందని ఎంపిడిఓ తెలిపారు.

# ఆహారం పంపిణీ చేసిన జనచైతన్య సమితి



**పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త :** జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు ఆధ్వర్యంలో పెదకూరపాడులో జరిగిన తిరునాళ్ళలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తిరునాళ్ళ సందర్భంగా బూరలు, బొమ్మలు అమ్ముకునేందుకు వచ్చిన చిరు వ్యాపారులకు తమ సమితి ఆధ్వర్యంలో ఆహారాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. బాలినేని రామయ్య తమ ఇంట్లో జరిగిన ఫంక్షన్‌లో మిగిలిన భోజనం విషయాన్ని తమకు తెలియజేయడంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు తెలిపారు. కార్యక్రమంలో అఖిల్ పాల్గొన్నారు.

# ముగ్గురురాజుల దేవాలయంలో ప్రత్యేక ప్రార్ధనలు

**పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ముగ్గురు రాజుల దేవాలయంలో బుధవారం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. బంధుమిత్రులు సమేతంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభువు అయిన క్రీస్తును ధ్యానిస్తూ ఒత్తులు సమర్పణ చేశారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయడం జరిగింది. అనంతరం బాణాసంచా నిర్వహించారు. తేరు ఊరేగింపు గ్రామంలో జరిగింది.



# నిరుపేదలకు భోజన ప్యాకెట్ల పంపిణీ



**సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేష్ సహకారంతో గుంటూరుకు చెందిన సృజనమ్మ జ్ఞాపకార్థం నిరుపేదలకు, వృద్ధులకు సేవా కార్యక్రమాన్ని బుధవారం రాణి నిర్వహించారు. భోజన ప్యాకెట్లను పేదలకు అందజేశారు. గీతామందిరం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. 668వ రోజు భారతమాత అన్నప్రసాద వితరణ పథకాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దివ్వెల శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, విజయశంకర్, నరేంద్ర పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్ వద్ద బాధితులు ఆందోళన

**సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయం వద్ద బుధవారం బాధితులు ఆందోళనకు దిగారు. నెల రోజులు గడుస్తున్నా తమకు ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ నుండి న్యాయం జరగడం లేదని బాధితులు తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. రూ.50 లక్షల వరకు బంగారం గోల్‌మాల్ అయ్యిందన్నారు. డబ్బులు కడతామన్నా బంగారం తిరిగి ఇచ్చేందుకు ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యం ఒప్పుకోవడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాస పూజలు

**సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ధనుర్మాస పూజలు జరిగాయి. 24వ రోజు దీపోత్సవం సందర్భంగా స్వామివారిని పద్మపీఠ మనోహరమూర్తిగా అలంకరించారు. దీపోత్సవంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. స్వామివారికి విశేష పూజలు, హారతులు అందజేశారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను నిర్వాహకులు అందించారు.

# ప్రతి పాఠశాలలో స్కౌట్స్ ట్రూప్ ఏర్పాటు చేయాలి

## -మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక స్పృహ పెంపొందించేందుకు ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రూపులను ఏర్పాటు చేయాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మామిళ్ళపలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నతపాఠశాలలో సుభాష్ చంద్రబోస్ స్కౌట్స్ ట్రూప్, ఝాన్సీలక్ష్మీబాయి గైడ్ కంపెనీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఈ ట్రూపులలో చేరి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.బాలయేసు, స్కౌట్స్ మాస్టర్ డాక్టర్ సిహెచ్ రమేష్, గైడ్ కెప్టెన్ కె.నీలాబాయి 16మంది బాలురకు, 16మంది బాలికలకు యూనిఫాం దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలోస్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం.ఏడుకొండలు, స్కౌట్స్ మాస్టర్ టి.నరేష్, గైడ్ కెప్టెన్ ఉమాదేవి, సరళాదేవి, ఝాన్సీరాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికి పిఎంఎవై పథకంలో రూ.2.5లక్షలు



**బాపట్ల, జనవరి08,ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన నిరుపేదలందరూ పిఎంఎవై 2.0 పథకం కింద గృహాలు నిర్మించుకోవడానికి కేంద్రప్రభుత్వం రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లాకలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో విజన్ బాపట్ల 2047 అమలు ప్రణాళిక పై 14 శాఖల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యుడిఏ పరిధిలో ఉన్నందున అర్హులైన నిరుపేదలందరికి పిఎంఎవై 2.0 పథకం వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు.సచివాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.సచివాలయాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లాగిన్‌లో వారి వివరాలు పంపాలన్నారు. రాష్ట్రంలో ఒక లక్ష గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా జిల్లాలో గృహాల ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీసారు.గృహాలు పూర్తికాని చోట లక్ష్యాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు,మండలస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉద్యాన రంగం ద్వారా జిల్లాలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసే ప్రజలకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ఐవిఆర్ ఎస్ ద్వారా ఇసుక కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇసుక టెండర్లు పొందిన వారు ఇసుక సక్రమంగా విక్రయిస్తున్నారా లేదాఅధికారులుపర్యవేక్షించాలన్నారు. రాత్రిపూటయంత్రాలతో ఇసుక తవ్వకాలుజరుపుతున్నారని వాటిని నియంత్రించాలన్నారు.అటవీశాఖ ద్వారా 4,13లక్షల మొక్కలను నాటించి జిల్లానుపచ్చగా తీర్చిదిద్దాలన్నారు.బీచ్ వద్ద200 హెక్టార్లలో మడ మొక్కలనునాటి సుందరీకరించాలన్నారు. నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్‌లోని నీటి నిల్వలపై ఆరా తీశారు. నీటి సరఫరా విషయంపై అధికారులనుఅడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని అన్నాక్యాంటీన్లు సక్రమంగానిర్వహించాలన్నారు. సరైనసమయానికి తీయడం లేదని ఫిర్యాదులువస్తున్నాయన్నారు.పారిశుద్ధ్యం సరిగా లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పారిశుద్ధ్యం సరిగా లేదని వివిఆర్ఎస్ కాల్స్‌ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు.ఈ ఫిర్యాదులపై స్పందిస్తున్నారా,సమస్యను పరిష్కరించారా లేదా అని రేపల్లె ,బాపట్ల ,చీరాల అద్దంకి మున్సిపల్ కమీషనర్లను నిలదీశారు.ఈ సమావేశంలో సిపిఓ అధికారి శ్రీనివాస్,14 శాఖల జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన విజ్ఞాన్ స్రవంతి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు-2025

**పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త:** విద్యార్థులు ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించిన తర్వాత వచ్చే కిక్కు, అనుభూతిని మాటల్లో వర్ణించలేమని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక గుంటూరు నగరం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన విజ్ఞాన్ స్రవంతి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు-2025 ఘనంగా ముగిసాయి. చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నప్పుడే భవిష్యత్ గురించి ప్లాన్ చేసుకోవాలన్నారు. జీవితంలో మీకు నచ్చిన రంగాన్నే ఎంచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ డ్రగ్స్‌కు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని కోరారు. అదే విధంగా బైక్‌పై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని హితవు పలికారు.

**మన ప్రవర్తనే మనల్ని నిర్ణయిస్తుంది: యాక్టర్ సంపూర్ణేష్‌బాబు**

జీవితంలో మనం ఎదుటివారితో మాట్లాడే మాటతీరు, ప్రవర్తనే మన స్థాయిని నిర్ణయిస్తుందని ఇండియన్ యాక్టర్ సంపూర్ణేష్‌బాబు అన్నారు. మనం ఇచ్చే సంస్కారమే మనల్ని జీవితంలో ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందన్నారు. విద్యార్థులందరూ కలలు కని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. జీవితంలో దేవుడు మనకు కష్ట సుఖాలతో పాటు అవకాశాలను కూడా ఇస్తాడని, ఆ అవకాశాలను వినియోగించుకున్న ప్రతి ఒక్కరూ జీవితంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. జీవితంలో మనం ఎదగడానికి ఎవరి సపోర్టు అవసరం లేదని,



మన మీద మనకు నమ్మకం ఉంటే అదే విజయానికి దారితీస్తుందన్నారు. మన ఆలోచనలు ఎల్లప్పుడూ గొప్పగా ఉంటేనే మనం కూడా గొప్ప స్థాయికి ఎదగగలమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుడివాడ జూనియర్ సబ్ రిజిస్ట్రార్ వి.మణి చైతన్య మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా వాటిని అధిగమించాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ నిజాయితీ, నమ్మకం, విశ్వాసం,చిత్తశుద్ధితో ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను, మెమెంటోలను అందజేశారు. అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ వి.అనూరాధ, డాక్టర్ రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బజార్ నిరుపయోగంగా ఉండకూడదు

**బాపట్ల,జనవరి08,ప్రభాతవార్త:** మార్కెట్ పరిసరాలు,రైతుబజార్ బయట రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తే సహించేదిలేదని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ హెచ్చరించారు.బాపట్ల పురపాలక సంఘం పరిధిలో నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్‌ను బుధవారం ఎమ్మెల్యే,కమీషనర్‌తోకలిసి ఆకస్మికంగా పరిశీలించారు.మార్కెట్ భవనసముదాయము దాటి బయట ఆక్రమణ నిర్మించిన పందిరిని ,ఇతర ఆక్రమణలను తొలగించారు.రైతు బజార్ బయట ,మార్కెట్ పరిసరాల బయట రోడ్లపై వ్యాపార విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.బాపట్ల రైతు బజార్ నిరుపయోగంగా ఉండటానికి



లేదని ప్రజలు రైతు బజార్‌లోనే అమ్ముకోవాలన్నారు. అడిశా ఆదికారులు చర్యలు తీసుకోవాలన్నారు.హోల్ సేల్ వ్యాపారస్తులకు జిబిసిరోడ్డు వలియంబూత్ కళాశాల దగ్గరలోని స్థలాన్ని కేటాయిస్తామన్నారు.ఈమేరకు అ స్థలాన్ని చదును చేయాలని కమీషనర్‌నుఆదేశించారు. మార్కెట్‌కువచ్చేప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. అనంతరం జిబిసి రోడ్డులోని డ్రైనేజి ని పరిశీలించి డ్రైనేజ్‌నీరు రోడ్డుపై నిలిచి ఉండడాన్ని గురించి సంబందిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు జి.శ్రీనివాసరావు,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.ప్రసాద్,రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు శివరామకృష్ణ,షేక్ ఇమామ్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ డి.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# 1400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు

**వెల్దుర్తి, జనవరి 8 ప్రభాతవార్త:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసుల దాడుల్లో 1400 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసిన సంఘటన వెల్దుర్తి మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్‌కు నాటుసారా కాస్తున్నారనే సమాచారం అందడంతో వారి ఆదేశాల మేరకు



మాచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడులో ఎక్సైజ్ పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో 65 లీటర్ల సారా, 1400 లీటర్ల బెల్లంఊటను గుర్తించారు. వాటిని అక్కడే ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ నాటుసారా అమ్ముతున్నా, తయారీ చేస్తున్న వారి వివరాలు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం అక్రమంగా రవాణా చేయడం, అమ్మడం నేరమన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో మాచర్ల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టిన కూటమి నేతలు

**విజయపురిసౌత్, జనవరి 8 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ విజయపురిసౌత్‌లో జంగిల్ క్లియరెన్స్ పనులను కూటమి నేతలు బుధవారం ప్రారంభించారు. గ్రామంలో పలు వీధుల్లో ముళ్లకంప చెట్లు పెరిగి రోడ్డుకిరువైపులా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని పొక్లెయిన్ సహాయంతో



తొలగించారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బూసా రామాంజనేయులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సొంత నిధులతో విజయపురిసౌత్‌లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ తెదేపా అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి సైదారావు, జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, సత్తిబాబు, స్థానిక జనసేన అధ్యక్షుడు రాహుల్, ఆడెపు కోటయ్య, రమేష్ నాయుడు, రాంచంద్ నాయక్, చరణ్, కట్టారాజు, ఊరే మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి అనుమానాస్పద మృతి

**విజయపురిసౌత్, జనవరి 8 ప్రభాతవార్త:** యువతి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం విజయపురిసౌత్‌కు చెందిన బత్తుల కల్పన (28) ఉరి వేసుకుందంటూ భర్త సురేష్ స్థానిక ప్రభుత్వ



ఆసుపత్రికి తీసుకువచ్చాడు. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. అనంతరం అనుమానం వచ్చిన వైద్యసిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు భర్త సురేష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గంగాధరరావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు గంగాధరరావు పేరుతో వారి కుటుంబసభ్యులు భానుప్రసాద్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని పరివర్తన ఆశ్రమ పాఠశాలలో బుధవారం గంగాధరరావు 5వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కన్నా గంగాధరరావు



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగాధరరావు తనయుడు భానుప్రసాద్ తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం గర్వకారణమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నా వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి : భానుప్రకాష్

**పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని ఎన్ఆర్ఐ మాగులూరి భానుప్రకాష్ కోరారు. బుధవారం మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఐఎఫ్ ప్యానల్స్ బోర్డులు అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను



వివరించారు. తమ ఫౌండేషన్ ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విద్యారత్న అవార్డును పొందిన హెచ్ఎం శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.వి.సుబ్బారావు, రాఘవేంద్ర, పి.సి.ఛైర్మన్ పున్నారావు, ప్రసాద్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపును నిరశించిన కాంగ్రెసు శ్రేణులు

**తెనాలి, జనవరి 8 (ప్రభాతవార్త):** ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల భారాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చెంచుపేటలోని విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసి విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివుడు మాట్లాడుతూ ఎన్నికలప్పుడు విద్యుత్



చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత పలు రకాల చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం తమ ఆలోచన మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న చార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాని సంస్థకు ఇచ్చిన సోలార్ విద్యుత్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెనాలి మండల ప్రెసిడెంట్ కర్లపూడి బుల్లియ్య, ఓబీసీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుర్రపు ద్వారకా శ్రీనివాస్, నాయకులు పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, టి.శివనారాయణ, రాయప్ప శంకర్‌రావు, కె.వీరాస్వామి, బి.శ్రీను, నామన మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులన్నీ తెచ్చుకున్న బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటే ఉద్యమిస్తాం

## -న్యాయవాది పిల్లి విద్యాసాగర్

**తెనాలి, జనవరి 8 (ప్రభాతవార్త) :** భారతదేశంలో ఇన్ని అనుమతులు తెచ్చుకుని ఏనాయకుడి విగ్రహం పెట్టలేదని, అన్ని అనుమతులున్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును మున్సిపల్, పోలీస్ అధికారులు ఏకపక్షంగా అడ్డుకునే ప్రయత్నం చేసే క్రమంలో వారు వ్యవహరించిన తీరు అనైతింగా ఉందని, వాస్తవాలు తెలుసుకుని పద్ధతిగా వ్యవహరించాలని అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు, న్యాయవాది పిల్లి విద్యాసాగర్ వాస్తవాలు మీడియాకు వివరించారు. నెహ్రూరోడ్డు ప్రకాశం రోడ్డు కూడలిలో రజక చెరువు సెంటర్ వద్ద రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు 1992లో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం కోసం విగ్రహ నిర్మాణ కమిటీ దరఖాస్తు చేసుకోగా, 1997లో అనుమతులు మంజూరయ్యాయి. ఈ క్రమంలో మరో సామాజిక వర్గం వారు ఆ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహం పెట్టాలని, ఆ సెంటర్‌కు వైఎస్ఆర్ సెంటర్ అని పేరు పెట్టాలని కొంత హడావిడి చేసి కౌన్సిల్ వరకు తీసుకువెళ్ళిన అది కార్యరూపం దాల్చలేదు. ఈ విషయమే విగ్రహ నిర్మాణ కమిటీ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించింది. 2008లో అప్పటి జిల్లా కలెక్టర్ బి.రామాఆంజనేయులు బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు పూర్తి స్థాయి అనుమతులు ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రత్యర్థులు కోర్టు వరకు తీసుకువెళ్ళారు. హైకోర్టు కూడా వాస్తవ పరిస్థితులను గుర్తించి జిల్లా కలెక్టర్ రామాంజనేయులు ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో విగ్రహ



నిర్మాణ కమిటీ ప్రతినిధులు బుధవారం సాయంత్రం ఐతానగర్‌లోని పొట్టి శ్రీరాములు పార్కు ప్రాంగణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వాస్తవ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాది పిల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైగా రజక చెరువు సెంటర్‌లో బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చట్టపరంగా న్యాయపరంగా సామాజికంగా పోరడుతున్నామని, విగ్రహ నిర్మాణానికి అన్ని అనుమతులు తెచ్చుకున్నామని, బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవాలని చూస్తే ఉపేక్షించబోమన్నారు. ఈ సమావేశంలో దళిత నాయకుడు కోడూరు బాబు, బిఎస్‌పి నాయకులు కారుమంచి సునీల్ సందీప్, సమాజ్‌వాది పార్టీ నాయకులు తమనం భూషణం, బొనిగల ప్రదీఫ్, అక్కిదాసు కిరణ్‌కుమార్, కనపర్తి అబ్రహం లింకన్, యండ్రపాటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో సంక్రాంతిని జరుపుకోండి

## -శ్రీకళానిలయం కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**కొల్లిపర,జనవరి 8 ప్రభాతవార్త:** ప్రజలు ఆనందోత్సాహాలతో సంక్రాంతిని జరుపుకుంటూ శ్రీకళానిలయం ద్వారా అందించే వినోదాత్మక...సాంస్కృతిక సంబరాలు తిలకించాలని శ్రీకళానిలయం కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.బుధవారం శ్రీకళానిలయం కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శ్రీకళానిలయం ఆధ్వర్యంలో సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు జనవరి 13,14,15 తేదీల్లో మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో గాదె సుబ్బారెడ్డి కళావేదికపై నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా



సాంస్కృతిక సంబరాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.13వ తేదీన డాక్టర్ సి.నారాయణరెడ్డి స్మారక కళాప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు కూరపాటి రవిశేఖరరెడ్డిచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభ మవుతుందన్నారు.ఈ కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే అన్నారు.సమావేశంలో శ్రీకళానిలయం కమిటీ అద్యక్షుడు జొన్నల అమ్మిరెడ్డి,కోశాధికారి గుదిబండి మహేశ్వరరెడ్డి,కమిటీ సభ్యులు గుదిబండి సోమశేఖరరెడ్డి,భీమవరపు శివ కోటిరెడ్డి,జొన్నల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలిస్తాం : తహశీల్దార్ సిద్ధార్ధ

**కొల్లిపర,జనవరి 8 ప్రభాతవార్త:** రెవిన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని రికార్డులు పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిద్ధార్ధ



మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ సదస్సులు బుధవారంతో ముగిసాయన్నారు.మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో 139 మంది రైతులు భూమికి సంభందించిన సమస్యలను ధరఖాస్తుల రూపంలో వచ్చాయని వాటిని పరిష్కరించనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక,రిజిస్టార్ ఆదినారాయణరెడ్డి,ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి,ఆర్ఐ కిషోర్,రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో మనమూ పాడుదాం రండి

**గుంటూరు కల్చరల్,జనవరి 8,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం నేడు అనగా జనవరి 9వ తేది గురువారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఔత్సాహిక గాయనీ గాయకులు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సంగీత,హాస్యప్రియులందరూ పాల్గొన్నాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.సంక్రాంతి వేడుకలు కూడా ప్రారంభించబడతాయని ప్రముఖ నాటక రచయిత,దర్శకుడు కావూరి సత్యనారాయణ ప్రారంభిస్తారని ప్రముఖ రంగస్థల నటుటు పల్నాటి సుబ్బారావు పద్యాలాపన కార్య క్రమం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

# నిర్మల ఫార్మసీ కళాశాల్లో నిర్మల ప్లే ఆఫ్ 2025 ఆరంభం

**మంగళగిరి,జనవరి 8,ప్రభాతవార్త :** నిర్మల ఫార్మసీ కళాశాల గుంటూరు ఆధ్వర్యంలో నిర్మల ప్లే ఆఫ్ 2025 కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి మాట్లాడుతూ ఆటలు క్రీడలు వ్యక్తిగత అభివృద్ధికి ఆరోగ్యకరమైన జీవనానికి చాలా ముఖ్యమైనవని ఇవి కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా,మానసిక శక్తిని పెంపొందిస్తాయన్నారు.విద్యార్థులు క్రీడలకు సమయాన్ని కేటాయించడం అవసరం అని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములు రెడ్డి మాట్లాడుతూ



విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనానికి,క్రీడల ప్రాముఖ్యతకు సమగ్రాభివృద్ధికి సంబంధించిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.కార్యక్రమంలో నిర్మల ప్లే ఆఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సౌజన్య,కోఆర్డినేటర్ మిస్ ఆర్.రత్న మంజుల,మిస్టర్ వి.జోజి బాబు,కళాశాల విభాగాధిపతులు డాక్టర్ హరికృష్ణమూర్తి,డాక్టర్ పద్మావతి,డాక్టర్ షేక్ ఆశాభేగం,డాక్టర్ జి.స్వప్న,డాక్టర్‌షేక్ అలీ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది బి.ఫార్మసీ,ఫార్మాడి, ఎం.ఫార్మసీ, డి. ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన సోలార్ స్మార్ట్ హెల్మెట్ ఎగ్జిబిట్

**గుంటూరు విద్య,జనవరి 8,ప్రభాతవార్త :** ఈనెల 4వ తేదిన గుంటూరు ప్రభుత్వ బాలుర పాఠశాల్లో జరిగిన గుంటూరు జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ముట్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సందు పవన్‌దుర్గ,గైడ్ టీచర్ వి.ఎస్. రామాంజనేయులుస్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ప్రదర్శించబడిన సోలార్ స్మార్ట్ హెల్మెట్ ఎగ్జిబిట్‌కు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి అందుకుంది.ఈనెల 21వ తేదినే సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2025విశ్వేశ్వరయ్య ఇండస్ట్రీయల్ టెక్నాలజికల్ మ్యూజియం,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పాండిచ్చేరి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సైన్స్ ఫెయిర్‌లో ఈ ఎగ్జిబిట్ పోటీలో నిలవనుంది.జనవరి 21న పాండిచ్చేరి లోని ఓల్డ్



పోర్టు గ్రౌండ్‌లో సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ జరగనుంది.నేటి సమాజంలో ప్రతిరోజూ అనేకచోట్ల ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ద్విచక్రవాహనదారుల్లో అత్యధిక మంది హెల్మెట్లు ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తుంది.ఇలాంటి ప్రమాదాల నివారణకు సోలార్‌స్మార్ట్ హెల్మెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎగ్జిబిట్ ప్రదర్శిత విద్యార్థి గైడ్ టీచర్లు పేర్కొంటున్నారు.హెల్మెట్‌ధరిస్తే కానీ బైక్ స్టార్ట్ కానీ సాంకేతిక పరిజ్ఞానం ఈ హెల్మెట్‌లో ఉంది.డ్రింక్‌చేసి బైక్ స్టార్ట్ చేయాలని ప్రయత్నించిన స్టార్ట్‌కానీ ప్రక్రియ ఈ హెల్మెట్‌కు ఉంది.బైకు తయారీ కంపెనీలు ఈ తరహా వినూత్న విధానాలను ఉపయోగించి నూతన బైకులు తయారుచేయడం వలన ప్రమాదాల నుండి ద్విచక్రవాహనదారులను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**గుంటూరు విద్య,జనవరి 8,ప్రభాతవార్త :** విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని,బడ్జెట్ స్కూల్ అయినప్పటికి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విజ్ఞానంద బాల కుటీర్ తమ విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు ఆ యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమని గుంటూరు కాంపిటీషన్స్ వ్యవస్థాపకులు బైరిశెట్టి మల్లికార్జునరావు అన్నారు.సాయిబాబా రోడ్డు చైతన్యపురిలోని విజ్ఞానంద బాలకుటీర్ 28వ వార్షికోత్సవ వేడుకలు అమరావతి రోడ్డులోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మల్లికార్జునరావు విచ్చేసి మాట్లాడారు.విజ్ఞానంద బాలకుటీర్ ప్రిన్సిపాల్ చిన్నం సంపూర్ణ ప్రసూన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు.స్కూల్ డైరెక్టర్ చిన్నం సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు ఆస్తిహక్కుకు అర్హులుకారు

**గుంటూరు కల్చరల్,జనవరి 8,ప్రభాతవార్త :** తల్లిదండ్రుల బాగోగులను పట్టించుకోని పిల్లలు ఆస్తిహక్కుకి అర్హులుకారని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం స్వాగతించదగినదని దేశంలో వృద్ధులు పడుతున్న దుర్భర అవస్థకు ఈ తీర్పు అడ్డం పడుతుందని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నవారు తీర్పు పట్ల హర్షం వ్యక్తంచేశారు.సమావేశంలో విద్యావేత్త,విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ఆలనాపాలనా చూసేవారు లేక ఆకలితో అనారోగ్యంతో అలమటించే వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని అలాంటి అభాగ్యుల్లో చాలామంది సొంతవారి చేతుల్లోనే భౌతికదాడులకు గురవుతున్నారన్నారు.ఏజ్‌వెల్ ఫౌండేషన్ సర్వే ప్రకారం దేశీయంగా 71శాతం వృద్ధులు కుటుంబ సభ్యుల దాష్టీకాలను ఎదుర్కొంటున్నారన్నారు.ఈ పరిస్థితులను గమనించి సుప్రీంకోర్టు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలు ఆస్తిహక్కుకి అర్హులు కారని ఇచ్చిన తీర్పు మంచిదేనన్నారు.సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం మాట్లాడుతూ కనిపెట్టుకునే తీరిక,ఓపికలేవంటూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో విడిచిపెడుతున్న వారు కళ్ళల్లోపెట్టుకొని పెంచిన అమ్మనాన్నలను ఊరుకాని ఊరిలో నడిరోడ్డుమీద వదిలేసి పోతున్న ప్రభుద్ధులు ప్రస్తుతం ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ వృద్ధుల దీనస్థితిపై ప్రభుత్వాలు,కోర్టులు తగిన శ్రద్ధ చూపాలన్నారు.తల్లిదండ్రులపై దాడులకు దిగజారుతున్న పిల్లలను కఠినంగా శిక్షించే చట్టాలు రావాలన్నారు.సమావేశంలో సీనియర్ సిటిజన్స్ ఆర్.నాయుడు,జనార్ధనరావు,తదితరులు ప్రసంగించారు.

# విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించండి, సిపిఎం డిమాండ్

**వీరులపాడు జనవరి 8 ప్రభాతవార్త:** విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు ఒట్టి కొండ పార్థసారథి పేర్కొన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరులపాడు గ్రామం నందు బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వట్టికొండ పార్థసారది, కోడూరు. పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీలను 2022,23,24 సంవత్సరాలకు సంబంధించి అదనపు భారాన్ని బిల్లులకు జమ చేయడం సరైనది కాదని అన్నారు. దీనితో



సామాన్యుడు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చెప్పిన చంద్రబాబు నేడు చేస్తున్న పని ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఆదానితో ఒప్పందం పెట్టుకుని ఒక వైపున రైతులకు వివిధ వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తుండటం తప్పు పట్టారు. ఇటువంటి విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చాట్ల రవి మండల కమిటీ సభ్యులు గడ్డం ప్రభాకర్ మరియు వట్టిం కొండ రమేష్ వట్టి కొండ భగీరథ అద్దంకి రవీంద్ర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

9-1Pg5exN.qxd:9-1Pg5exN.qxd 01/01/01 8:39 AM Page 1



# 'ఆప్'కు బెంగాల్ టిఎంసి మద్దతు



## ఢిల్లీలో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం

**న్యూఢిల్లీ, జనవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీకి మంచి బూస్ట్ లభిస్తోంది. ఇండియా కూటమిలోని కీలక పార్టీలన్నీ ఇపుడు కాంగ్రెస్‌కు కాకుండా ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే సమాజ్‌వాది పార్టీప్రకటించగా ఇపుడు కొత్తగా మమతా బెనర్జీ టిఎంసి కూడా మద్దతుపలికింది. దీనితో ఇపుడు కూటమి పరంగా కాకుండా కాంగ్రెస్‌ఒంటరిగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేయాల్సి వచ్చింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టిఎంసి అదినేత్రి మమతా బెనర్జీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పార్టీ అయినప్పటికీ టిఎంసి ఆప్‌కే మద్దతిచ్చేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది. ఈసందర్భంగా ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిజెపితో చేతులు కలుపుతోందని ఢిల్లీలో ఇది బహిరంగ రహస్యమేనన్నారు. ఆప్ టిఎంసి, కాంగ్రెస్, సమాజ్ వాదిపార్టీలు ఇండియా కూటమిలో భాగస్వాములే. లోక్‌సభ ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొన్నాయి కూడా. మాజీ సిఎం కేజ్రీవాల్ తన సోషల్‌మీడియా పోస్టులో టిఎంసి అధినేత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో టిఎంసి ఆప్‌కు మద్దతు ప్రకటించిందని, తాను వ్యక్తిగతంగా తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పోస్టులో వెల్లడించారు. టిఎంసి తమకు కష్టకాలంలో కూడా అండగా నిలిచిందని మాజీ సిఎం అన్నారు. కొన్ని నిమిషాలకే టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఓ బ్రెయిన్ స్పందిస్తూ మీవెనుకే మేం ఉన్నాం అంటూ మరోపోస్టు పెట్టారు. సమాజ్‌వాదిపార్టీ అఖిలేష్‌యాదవ్ కూడా ఆప్‌కు ఈ ఎన్నికల్లో మద్దతుప్రకటించారు. దీనిపైనా కేజ్రీవాల్ తన కృతజ్ఞతలు తెలిపారు. నాతోసహా ఢిల్లీప్రజలు, ఆప్ కేడర్ మొత్తం మీకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. టిఎంసి, సమాజ్‌వాదిపార్టీలు 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసాయి. కానీ బోణీ లేదు. టిఎంసి ఎంపి ఒబ్రెయిన్ కేవలం కేజ్రివాల్‌కే మద్దతు కాదని మొత్తం అందరు ఆప్ అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసారు.

**ఆప్‌లో చేరిన బిజెపి పూజారి నేతలు!**

దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఒకటికిమించి మరోటి ఎన్నికల హామీలు కురిపిస్తున్నాయి. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎలాంటి హామీలు ఇవ్వకూడదని స్పష్టంచేసినప్పటికీ ఎక్కడా తగ్గేదేలే అన్నట్లుగా అన్నిపార్టీలు హోరాహోరీ ప్రచారాన్ని ముమ్మరం చేసాయి. ఆమ్ ఆద్మీపార్టీనుంచి కేజ్రీవాల్, బిజెపి స్టార్ క్యాంపెయినర్ ప్రధానిమోడీలు హోరాహోరీ ప్రచారం చేస్తున్నారు. ఒకవిడత ప్రచారం పూర్తయింది కూడా ఒకేదశలో ఎన్నికలు జరుగుతున్నందున రాజకీయ పార్టీలుకూడా తమ భవిష్యత్తునిర్ణయించుకునే ఎన్నికలుగా వీటిని పరిగణిస్తున్నాయి.

ఈక్రమంలో పలువురు నాయకులు తమకు నచ్చిన పార్టీలను ఆశ్రయిస్తున్నారు. బిజెపికి చెందిన పండిట్‌ప్రకోష్ అంటే పూజారుల విభాగంనుంచి కొందరు ప్రచారకులు, పూజారులు ఆమ్ ఆద్మీపార్టీలోని సనాతన సేవా సమితిలో చేరారు. బిజెపి సనాతన సమితిలోచేరిన బిజెపి పూజారి నేతలు విజయ్‌శర్మ, జితేంద్ర శర్మ, బ్రిజేష్ శర్మ, మనిష్ గుప్తా, దుష్యంత్ శర్మ, ఉదయకాంత్‌ఝాలు తమ పార్టీలోకి రావడం సంతోషకరమని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటిసిఎం మనిష్‌సిసోడియా, సంజయ్‌సింగ్; సౌరభ్‌భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందురోజు ఆప్ అధినేత కేజ్రీవాల్ తన ప్రచారంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే పూజారి గ్రంథి సమ్మాన్ యోజన పథకం ప్రారంభిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. హిందూ దేవాలయాలయ పూజారులకు నెలవారీ 18 వేల భృతిని కల్పిస్తామని పూజారులు, గురుద్వారాల్లోని గ్రంథీలకు కూడా ఈమొత్తం చెల్లిస్తామన్నారు. ఇప్పటివరకూ మేం ఢిల్లీలో ఆరోగ్యపరంగాను, విద్యారంగ పరంగా విప్లవసంస్కరణలు తెచ్చామని, ఇపుడు పూజారుల పరంగా మరింతగా విప్లవాత్మక కార్యాచరణ చేపట్టనున్నామని తెలిపారు. బిజెపిలాకాకుండా ఆప్ తానిచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని చెప్పారు. ఈపూజారులు మార్గదర్శకాలతోనే తాము రూ.18 వేలు నెలసరి భృతిని ఇస్తామని చెప్పారు. ఫిబ్రవరి ఐదో తేదీ జరిగే ఎన్నికలు ఆప్‌కు అత్యంత ప్రతిష్టాకరంగా మారాయి. మూడోసారి అధికారంలోకి వచ్చిన హ్యాట్రిక్ ఆప్‌గా మారేందుకు ఆప్ తన కార్యాచరణను సిద్ధంచేసుకుంది. ఇందులో భాగంగాన ఇతర పార్టీలు ముఖ్యంగా బిజెపినుంచి ఆప్‌లోకి వచ్చేవారిని స్వాగతిస్తోంది.




## ఢిల్లీప్రజలకు కాంగ్రెస్
# జీవన్‌రక్షా యోజన బీమా స్కీం!

**న్యూఢిల్లీ, జనవరి 8:** దేశరాజధాని ఢిల్లీ ఎన్నికలకు సంబందించిన షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం విడుదలచేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీప్రజలకు ఇపుడు ఎన్నికల హామీలు కురిపిస్తోంది. జీవన్‌రక్ష యోజన అనే పథకం కాంగ్రెస్‌ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్యభీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్ బుధవారం ఈపథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నపుడు ఇదే పథకాన్ని అమలు చేసామన్నారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఢిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందనిఆయన అన్నారు. ఇప్పటికే ప్యారీ దీదీ యోజన పథకం కింద ప్రతిమహిళకు ప్రతినెలా 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఆమూడుగ్రామాల్లో ప్రజలకు వారంలోనే బట్టతల
## జుట్టు రాలిపోతుండటంపై ఆరోగ్యశాఖ కలవరం

**బుల్డానా(మహారాష్ట్ర), జనవరి 8:** రాష్ట్రంలోని బుల్డానా జిల్లాలోని మూడు గ్రామాల్లోప్రజలు వట్టిపుణ్యానికి జుట్టురాలిపోతోంది. ఆరోగ్య అధికారులు కలుషిత జలాలు, ఎరువుల వినియోగం అధికం కావడంతోనే జుట్టురాలుతోందని చెపుతున్నారు. గ్రామాల్లోని మంచినీటి శాంపిల్స్‌ను సేకరించి అదికారులు పరీక్షలకు పంపించారు. అలాగే గ్రామస్తుల చర్మ, జుట్టు నమూనాలుకూడా సేకరించి పరీక్షలకు పంపించారు. బోర్గాంవ్, కల్వాద్, హింగ్నా గ్రామాల్లో మహిళలు, పురుషులు ఇద్దరికీ ఇదేవిదంగా జుట్టు రాలుతోంది. క్రమేపీ ఈ గ్రామాల్లోని పురుషుల జట్టు రాలిపోతూ వారికి బట్టతల వచ్చేస్తోందని ఆందోలన వ్యక్తంచేస్తున్నారు. ఒక్కవారంలోనే అందమైన జుట్టుతో ఉన్న తల కాస్తా బట్టతలగా మారుతోందని వాపోతున్నారు. ఈ పరిస్థితిని అద్యయనంచేసేందుకు ఇపుడు రాష్ట్ర అత్యున్నత ఆరోగ్యశాఖ అధికారులు కూడా అక్కడకు వెళ్లారు. 50శాతం ప్రజలకు ఈ సమస్య ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ సమస్య రానురాను మరింతపెరిగేప్రమాదం లేకపోలేదని వైద్యులు చెపుతున్నారు. చర్మం,



జుట్టు నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు.

అలాగే జలకాలుష్యం ఉందేమోననన్న అనుమానంతో నీటి నమూనాలను కూడా సేకరించారు. షేగాంవ్ ఆరోగ్య అధికారి డాక్టర్ దీపాలి రాహేకర్ ఈ బృందంతో కలిసి ఈమూడు గ్రామాలకువెళ్లారు. జలుకాలుష్యం వల్లనే అయి ఉంటుందని ప్రాథమిక అంచనాతో ఉన్నామని, జుట్టురాలడానికి అవకాశాలున్న అన్ని వనరుల నమనాలను సేకరించి పంపించామన్నారు. పరీక్షల ఫలితాలు వస్తే పూర్తి స్థాయిలో చర్యలుచేపట్టే వీలుంటుందని అన్నారు.



## హనీరోజ్‌ను వేధించిన
## చెమ్మనూర్
# అరెస్టు

**తిరువనంతపురం,జనవరి 8:** సినీనటి హనీరోజ్‌ని లైంగికంగా వేధించిన కేసులో కేరళకు చెందినప్రముఖ నగల వ్యాపారి బాబీ చెమ్మనూర్ అరెస్టు అయ్యారు. నటి ఫిర్యాదు అనంతరం కేరళ సర్కారు ఏర్పాటుచేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్‌టీమ్ బుధవారం మధ్యాహ్నం బాబీ చెమ్మనూర్‌ను కస్టడీలోకి తీసుకుంది. హనీరోజ్ ఫిర్యాదుమేరకు కేరళ పోలీసులు ఆయనపై నాన్‌బెయిలబుల్ సెక్షన్లకింద కేసు నమోదు చేసారు. వాయనాడులో ఉన్న ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వ్యాపారి చెమ్మనూర్ అరెస్టుపై నటి హనీరోజ్ స్పందించారు. ఇది తనకు ఎంతోప్రశాంతమైన రోజని అన్నారు. తాను ఈ అంశాన్ని సిఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లగానే వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమెచెప్పారు. 2012లో వచ్చిన త్రివేంద్రమ్ లాడ్జి సినిమాతో మంచి గుర్తింపు పొందిన హనీరోజ్ ఇలాంటి మతిలేని మనుషులగురించి తాను పెద్దగా పట్టించుకోనని, అయితేచెమ్మనూర్ మళ్లీమళ్లీ లైంగికంగా వేధించడంతో పోలీసులకు ఫిర్యాదు చేసానని చెప్పారు. నాలుగునెలల క్రితం ఆయన తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిపారు. దాంతో తన కుటుంబం అంతా ఆవేదన చెందిందని అన్నారు.

# ఇస్రో నూతన సారథిగా వి.నారాయణన్
## సోమనాథ్ స్థానంలో నియామకం



**శ్రీహరికోట (తడ), జనవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నూతన సారధిగా వి.నారాయణన్‌ను కేంద్రప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. రెండేళ్ల పాటు నారాయణన్ అంతరిక్ష శాఖ కార్యదర్శిగాను, అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్‌గాను బాధ్యతలు నిర్వహిస్తారు. వలైమాలలోని లిక్విడ్ ప్రొపల్లెంట్ సిస్టమ్స్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్న వి.నారాయణన్ గత నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాలలో ఇస్రోకు సేవలు అందించారు. తమిళనాడుకు చెందిన నారాయణన్ మహేంద్రగిరిలోని ఎల్‌పిఎస్‌సి సెంటర్‌లో ఎన్నో కీలక పరిశోధనలు చేశారు. ముఖ్యంగా భారీ బాహుబలి రాకెట్‌గా పేరు పొందిన ఎల్‌విఎం3లో సి25 క్రయోజనిక్ దశను అభివృద్ధి చేయడంలో నారాయణన్ పాత్ర ఎంతో ఉంది. జిఎస్‌ఎల్‌వి మార్క్3 ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలు నారాయణన్ ఆధ్వర్యంలో రూపొంది శ్రీహరికోట నుంచి విజయవంతంగా స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించి ఉన్నారు. కొన్ని పిఎస్‌ఎల్‌వి రాకెట్ల రూపకల్పనలోనూ నారాయణన్ పాత్ర ఉంది. ఆయన ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి రజతపతకం, ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నుంచి గోల్డ్‌మెడల్‌తో సహా అనేక అవార్డులు పొంది ఉన్నారు. విశిష్ట కెరియర్ ఎన్‌డిఆర్‌ఎస్ నుంచి నేషనల్ డిజైన్ అవార్డు, విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డుకూడా ఖరగ్‌పూర్ వారి ద్వారా అందుకున్నారు. రాకెట్లు, శాటిలైట్ల తయారీలో కీలక పరిశోధనలుచేసి భవిష్యత్ ప్రయోగాలకు ఊపు తెచ్చిన శాస్త్రవేత్తల్లో నారాయణన్ ఒకరు. శ్రీహరికోటలోను ప్రతి రాకెట్‌ప్రయోగ సమయాన ఆయన వచ్చి ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తుంటారు. నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా ఈ నెల 14న ఎస్.సోమనాథ్‌నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. నారాయణన్ ఆధ్వర్యంలో శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం ఈ నెల 25న జరపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# గుజరాత్‌లో పెచ్చుమీరిన బిజెపి కుమ్ములాటలు!

**అహ్మదాబాద్, జనవరి 8:** గుజరాత్ బిజెపిలో అంతఃకలహాలు రానురాను తారస్థాయికి చేరుతున్నాయి. రాజ్‌కోట్‌నుంచి వడోదరనుంచి ఇపుడు ఖేడా జిల్లాకు సైతం వ్యాపించాయి. ఖేడా జిల్లా సహకార యూనియన్ ఎన్నికల్లో ఫలితాలు ఇందుకు నిదర్శనంగా నిలిచాయి. ఈజిల్లాలోని మాతర్ సీటు మాజీ బిజెపి ఎమ్మెల్యే కేసరిసింహ్ సోలంకికి యుద్ధభూమిగా మారింది. స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేసిన ఆయన నిర్ణయాత్మకమైన విజయంసాధించారు. బిజెపి మద్దతిచ్చిన అభ్యర్థి ఆయనపై పోటీచేసి ఓటమి పాలయ్యారు. దీనితో పార్టీ ర్యాంకుల్లోనే అసమ్మతి పెరిగిపోతోందని తెలుస్తోంది. మాతర్ తాలూకాలోని కార్యకర్తలు జిల్లా కేంద్రంలో భారీ నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేసరిసింహ్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్‌చేసారు. అయితేమాజీ ఎమ్మెల్యే కూడా ఇందుకు ధీటుగా కౌంటర్ ఇచ్చారు. నిరసనకారులపై సోషల్ మీడియాలో ధ్వజమెత్తారు. దీనితో ఉద్రిక్తతలు



మరింతపెరిగాయి. స్థానిక రాజకీయాల్లో ఇపుడు బిజెపి అంతర్గత కలహాలు మరింత బయట పడినట్లయింది.

15నిమిషాలపాటు సోషల్‌మీడియాలో మాజీ ఎమ్మెల్యే సోలంకి తనపై చేసిన విమర్శలు అర్థరహితం అన్నారు. రాజీనామాచేస్తామంటున్న వాళ్లు ఎందుకు రాజీనామాచేయడంలేదని ఎదురుప్రశ్నలువేసారు. రాజీనామాచేస్తామని బెదిరించే నాయకులు ఇపుడు జిల్లా బిజెపి అధ్యక్ష స్థానంకోసం ఫారాలు నింపుతున్నారని ఎద్దేవాచేసారు. బిజెపితోప్రమేయంలేకుండా మీరు ఎన్నికల్లో గెలిస్తే నేను జీవితం మొత్తం బిజెపి ఆఫీసులోనే కూర్చుని కార్యకర్తలకు మంచినీళ్లు అందించే సేవలు చేస్తానని సవాల్ చేసారు. మీకు దమ్ముంటే మాతర్ జిల్లాపంచాయితీస్థానానికి తనపై పోటీచేయాలని బిజెపి గుర్తుకాకుండా స్వతంత్రునిగా రావాలని సవాల్‌చేసారు. బిజెపిలో అంతఃకలహాలు ఇపుడేమీ కొత్తకాదు. నగర, తాలూకా, జిల్లా అధ్యక్షుల ఎన్నికల్లోకూడా ఇదే జరిగింది. వదోదరలో రెండు వేరువేరు సంఘటనల్లో బిజెపి నాయకులు బహిరంగంగానే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. దీనికితోడు రాజ్‌కోట్‌లో కూడా నగర బిజెపి అద్యక్షునికి వ్యతిరేకంగా గ్రూపులన్నీ ఏకం అయ్యాయి. ఇపుడు పార్టీపరంగానే కాకుండా స్థానిక ఎన్నికలపైనా ఈ ప్రభావం పడుతుందని బిజెపి రాష్ట్రకమిటీ కేంద్రానికి సమాచారం ఇచ్చింది.



## నాచిత్రం 'ఎమర్జెన్సీ'ని తప్పకుండా చూడండి
## కాంగ్రెస్ ఎంపి ప్రియాంకకు ఎంపి కంగనా ఆహ్వానం

**ముంబయి, జనవరి 8:** సిమ్లా ఎంపి బాలివుడ్‌నటి కంగనారనౌత్ తాను తీసిన ఎమర్జెన్సీ చిత్రాన్ని చూడాలని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను ఆహ్వానించారు. 1975నుంచి 1977వరకూ జరిగిన పరిణామాల ఆధారంగా ఎమర్జెన్సీ చిత్రం రూపొందించారు. 21నెలల కాలాన్ని ఎంతో అద్భుతంగా సెల్యులాయిడ్‌కు ఎక్కించామని, ప్రియాంక వంటి నేతలు తప్పని సరిగా చూడాల్సిన చిత్రమని కంగనా ఈ సందర్భంగా వ్యాఖ్యలుచేసారు. కంగనా ఈ చిత్రంలో ఇందిరాగాంధీ పాత్రను పోషించారు. ఈనెల 17వ తేదీ ఈచిత్రం దేశవ్యాప్తంగా విడుదలవుతోందన్నారు. ప్రియాంకను తాను పార్లమెంటులో కలిసానని ఎమర్జెన్సీ చిత్రంచూసి తనకు చెప్పాలని కోరినట్లు తెలిపారు. అత్యంత సున్నితమైన సమస్యలో ఉన్న ఒక కీలక మహిళానేత పాత్రను ధరించడం ఎంతో కష్టం అని ఆమె అన్నారు.

అత్యంత హుందాగా తాను ఇందిరాగాంధీ పాత్రను పోషించానని ఆమె హోదాకు తగినట్లుగానే నటించినట్లు ఆమె చెప్పారు. తాను ఈ చిత్రంకోసం రీసెర్చి ప్రారంభించినప్పటినుంచి ఆమె వ్యక్తిగత జీవితం గురించి ఎంతో తెలిసిందని, ఆమె భర్త, స్నేహితులుతో ఉన్న సంబందాలు కొన్ని వివాదాలమయంగా ఉన్నట్లు కూడా గుర్తించామన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ జనప్రేమికురాలుకూడా అని ఆమె కితాబునిచ్చారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా కొనసాగడం అనేది సామాన్యం కాదని అది ఆమెకే చెల్లిందని కంగనా అన్నారు.

## లైంగిక దాడి భరించలేక
## తండ్రిని సజీవదహనం
# చేసిన కూతుళ్లు




**లాహోర్, జనవరి 8:** కన్నతండ్రే కూతుళ్లపై లైంగిక దాడులకు దిగడాన్ని ఇద్దరు మైనర్ కుమార్తెలు తట్టుకోలేక పోయారు. దీనితో కన్న తండ్రిపై పెట్రోలు పోసి నిప్పంటించి సజీవ దహనంచేసారు. పాకిస్థాన్ పంజాబ్‌ప్రావిన్స్‌లోని గుజ్రన్‌వాలా మొఘల్‌చౌక్‌లో ఈ ఘటన జరిగింది. తండ్రి తమపై చేస్తున్న లైంగిక దాడి భరించలేకనే విధిలేక ఈ చర్యలకు దిగామని వారన్నారు. 48 ఏళ్ల అలీ అక్బర్‌కు ముగ్గురు భార్యలు. మొదటి భార్య మరణించగా మిగిలిన ఇద్దరు భార్యలు, పది మంది పిల్లలతోకలిసి అద్దె ఇంట్లోనివసిస్తున్నాడు.

సోమవారం పడుకుని ఉన్న అక్బర్‌పై ఆతని 12, 15 ఏళ్లకుమార్తెలు పెట్రోలు చల్లి నిప్పంటించారు. తీవ్ర గాయాలతో ఆయన ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించాడు. కంటికి రెప్పలా కాపాడాల్సిన నాన్నే మాపై లైంగిక దాడి చేస్తున్నాడు. ఇక మా బాధ ఎవరికి చెప్పుకోవాలి. దీనితోవిదిలేని పరిస్థితుల్లో ఆతడిని చంపాలని నిర్ణయించుకున్నామని ఆయన బైక్‌లోని పెట్రోలు తీసి చల్లి తగలబెట్టామని ఆ బాలికలు పోలీసులకు తెలిపారు.

# ఎన్నికలవేళ రాజకీయ పార్టీల్లో శీష్‌మహల్ దుమారం!

**న్యూఢిల్లీ, జనవరి:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఢిల్లీలో రాజకీయ పార్టీల ప్రచారం వేడెకినకంది. ఆప్ బిజెపిలు ఏ వేదికను కూడా వదులుకోకుండా విమర్శలకు దిగుతున్నాయి. ఈ సమయంలో సీఎం బంగ్లా వివాదం రాజకీయంగా దుమారం రేపింది. ఈ బంగ్లాను శీష్‌మహల్‌అంటూ బిజెపిచేస్తున్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా నిజాన్ని చూపిస్తాం అంటూ ఆ పార్టీ సంజయ్‌సింగ్, సౌరభ్‌భరద్వాజ్ మీడియాను తీసుకుని ఆ అధికారిక నివాసం వద్దకువెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపి అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్‌నేతలు మండిపడానదరు. దాంతో సీఎం నివాసంముందు గందరగోళ వాతావరణం నెలకొంది. అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్‌నేతలకు అనుమతిలేదనిపోలీసులు చెప్పారు. అంతేకాకుండా బారికేడ్లు ఏర్పాటుచేసారు. భారీగా పోలీసులను మొహరించారు. ఎవ్వరినీ లోపలికి అనుమతించొద్దంటూ పైనుంచి ఆదేశాలున్నాయని పోలీసులు తెలిపారు. తర్వాత సింగ్‌తో కొద్దిసేపు ధర్నాకుకూర్చుని ప్రధాని అధికారిక నివాసంఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మరోవైపుఆప్‌కు కౌంటర్‌గా బిజెపి ఢిల్లీసీఎం అదికారిక నివాసం వద్దకు వెళ్లింది.

ఢిల్లీలోని 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను శీష్‌మహల్‌గా బిజెపి వర్ణిస్తోంది. ప్రజాధనం దుర్వినియోగంచేసి ఆయన సెవెన్‌స్టార్ రిసార్టుగా మార్చుకున్నారని విమర్శించింది. ఇందుకు కౌంటర్‌గా పీఎం నివాసాన్ని రాజ్‌మహల్ అంటూ ఆప్ విమర్శలు చేస్తోంది.

## ఇకపై దేశీయ విమాన సర్వీసుల నుంచి
# వాతావరణ సమాచారం
## వాతావరణ శాఖకు విమాన సంస్థల నివేదికలు



**న్యూఢిల్లీ, జనవరి 8:** వాతావరణ సమాచార సేకరణ అంశంపై కేంద్రప్రభుత్వం కొత్తప్రణాళిక రచిస్తోంది. ఇకపై స్వదేశీ విమానాల సాయంతో వాతావరణ పరిస్థితికి సంబందించిన సమాచారాన్ని స్వీకరించాలని నిర్ణయించింది. విమానాలు ఆ డేటాను భారత వాతావరణశాఖతో తప్పనిసరిగా పంచుకునేలా చర్యలుచేపట్టింది. నిత్యం దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న స్వదేశీ విమానాలు వాతావరణ సమాచారాన్ని సేకరిస్తుంటాయి. టేకాఫ్, ల్యాండింగ్ సమయాల్లో వాతావరణపరిస్థితిపై కచ్చితమైన సమాచారంతో ప్రయాణిస్తుంటాయి. ఇకపై ఈ సమాచారం విదిగా వాతావరణశాఖతో పంచుకునేలా కేంద్ర ప్రభుత్వం కొత్తప్రణాళికను తెస్తోంది. ముందస్తు వాతావరణసూచనను మరింతగా మెరుగపరిచే అవకాశం ఉంటుందని భూ విజ్ఞాన మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి ఎం రవిచంద్రన్ అన్నారు.

ప్రస్తుతం దేశంలో విమానసేవలు విస్తరించాయని ప్రతిరాష్ట్రంలో 10నుంచి 15 ఎయిర్ పోర్టులున్నాయని అన్ని దేశీయ విమానయాన సంస్థలు ఈ డేటాను అందించగలిగితే మన సామర్థ్యాలు అంచనాలకు మించి ఉంటాయని అన్నారు. ఈ అంశంపై త్వరలో పౌరవిమానయాన మంత్రిత్వశాఖతోచర్చలు జరుపుతున్నామని ఆయన అన్నారు.

# అమెరికాలో అలాస్కా, మిన్నెసోటా కొనేస్తాం
## ట్రంప్ విలీనం హెచ్చరికలపై ఓంటారియో ప్రీమియర్ ఆఫర్

**ఒంటారియో, జనవరి 8:** అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా విలీనం అవడం మంచిదని అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ చేసిన సూచనకు కెనడా సీనియర్ అధికారి ఒకరు తీవ్ర స్థాయిలో స్పందించారు. అవసరం అనుకుంటే తామే రెండు అమెరికా రాష్ట్రాలను కొనుగోలు చేస్తామని ఆఫర్ ఇచ్చారు. ఆర్థికంగా ఉన్న అన్నివనరులను వినియోగించి అమెరికాలో కెనడా విలీనం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అయితే ఇందుకు సంబంధించి ఒంటారియో ప్రీమియర్ డౌగ్ ఫోర్డ్ తీవ్రంగా స్పందించారు. కెనడాను తీసుకోవాలన్న ధృఢ సంకల్పంతో అమెరికా ఉంటే అందుకు ప్రతిగా తామే అమెరికాలోని రెండు రాష్ట్రాలను కొనుగోలు చేస్తామని ఆఫర్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాస్కా, మిన్నెసోటా రాష్ట్రాలు మాకిస్తే కొనేసుకుంటామని అన్నారు. అమెరికా అద్యక్షుడు జోక్‌గానే చెపుతున్నా తాను మాత్రం సీరియస్‌గా చెపుతున్నానని ఈ ఆఫర్‌కు ఇష్టం అయితే తమకు తెలియజేయాలనికోరారు. ఓపక్క కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి పార్టీ అద్యక్షపదవినుంచి కూడా దిగిపోయిన తరుణంలో ఇపుడు ఒంటోరియో ప్రీమియర్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అవసరమైతే ఆర్థిక శక్తివంతమైన వనరులను వినియోగిస్తామని, అమెరికాలో విలీనం అయ్యేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా మరోపోస్టులో ట్రంప్ ఒక మ్యాప్‌ను పోస్టుచేసారు. ఈ మ్యాప్‌లో కెనడా అమెరికాలో అంతర్భాగంగా ఉందని పేర్కొనడం గమనార్హం.

9-01pg6exHMNWJQE.qxd:9-01pg6exHMNWJQE.qxd 01/01/01 9:52 AM Page 1



# తెలుగు రాష్ట్రాల్లో రూ.5,718కోట్లతో పూర్తయిన రైల్వే అభివృద్ధి పనులను జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

## - మరో రూ.5,562కోట్లతో చేపట్టనున్న రైల్వే పనులకు శంకుస్థాపనలు



**గుంతకల్లు రైల్వే,జనవరి 8,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో పూర్తి అయిన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్ని రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం విశాఖపట్నంలోని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ రూ.11.270కోట్ల భారీ రైల్వే ప్రాజెక్టులను శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించారు. కేంద్రమంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్‌నజీర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్,వంగలపూడి అనిత తదితరుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో బెంగళూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గుత్తి-ధర్మవరంల మధ్య రూ.998కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 90.20కి.మీల డబ్లింగ్ రైలు మార్గంతో పాటు గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గిద్దలూరు- దిగువమెట్టల మధ్య రూ.108కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 12కి.మీల డబ్లింగ్ రైలు మార్గాన్ని,విజయవాడ- గుడివాడ-భీమవరం-నర్సాపూర్,గుడివాడ-మచిలీపట్నం-భీమవరం-నిడదవోలు స్టేషన్ల మధ్య రూ.4,162కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 221కి.మీ డబ్లింగ్ రైలు మార్గాలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అలాగే బెంగళూరు- సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలో రూ.352కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 29.225కి.మీ గుత్తి-పెండేకల్లు డబ్లింగ్ రైలు మార్గంతో పాటు సికింద్రాబాద్-డోన్ ప్రధాన రైలు మార్గంలో అంచనావ్యయంతో రూ.2,208కోట్ల అంచనా వ్యయంతో డోన్-మహబూబ్‌నగర్‌ల మధ్య 196.80కి.మీ డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గానికి రూ.2,853కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుంటూరు-బీబీనగర్‌ల మధ్య 239కి.మీ డబ్లింగ్ రైలు మార్గాలతో పాటు రూ.149కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న విశాక కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణంతో పాటు గంగవరం పోర్టు- విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్,దువ్వాడ-సింహాచలం,విశాఖపట్నం-గోపాలపట్నం,మూడవ ,నాల్గవ రైలు మార్గాల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, అధ్యక్షురాలు పురందేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ

## కడప, రాయచోటిలో టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్రమంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రధాన జాతీయ రహదారుల నిర్మాణానికి, అనుసంధానికి,నిర్దిష్ట వ్యవధిలో వాటిని పూర్తి చేయడానికి కేంద్రం ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.న్యూఢిల్లీలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో ఆయన నివాసంలో కలసి సుమారు 45 నిమిషాల పాటు సమావేశమై పలు రవాణా అంశాలపై చర్చించారు. రోడ్డు భద్రతా ప్రమాదల నివారణ లో భాగంగా కడప రాయచోటిలో 4 కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం కాగా ఇటీవల సమగ్ర నివేదిక కేంద్ర రవాణా బృందంసిద్ధం చేసిందని, నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం ఆమోదం రూపంలో సహకారం అందివ్వాలని మంత్రి రాంప్రసాద్ కోరారు.అందులో భాగంగా రాయచోటి లో సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ నిధుల ద్వారా రోడ్ల విస్తరణ గ్రామాల మండలాల కేంద్రాల, జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీ సులువుతరం చేసేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు.ఎన్ హెచ్ నేషనల్ హైవేస్ లాజిక్ మేనేజ్మెంట్ ప్రాజెక్టును ఆమోదించి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, కడప నుండి రాయచోటి వరకు 4 లైన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు., రాజంపేట రాయచోటి కదిరి రహదారి రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మెరుగుపరిచేందుకు శాఖపరమైన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి కోరారు. దీనిపట్ల కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు స్పందిస్తూ రాష్ట్ర రవాణా అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. న్యూ ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఎపి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భేటీ తరువాత మీడియాతో మాట్లాడుతూ కడప నుండి రాయచోటి వరకు 4 లేన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రమంతి నితిన్ గడ్కరిని కోం.నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తామని కేంద్రమంత్రి తెలిపారు.ఈ భేటీ అంశాలను రాజంపేట రాయచోటి కదిరి రహదారి రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. రాయచోటిలో రోడ్ల విస్తరణ గ్రామాలు, మండల కేంద్రాలు మరియు జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీని సులభతరం చేసేందుకు.సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధుల ద్వారా పనులకు.. .. అనుమతులు కోరిన మంత్రి.

# నైరుతిలో రైలు మార్గం పనులు!

## - గోవా వెళ్లే రైళ్లు హుబ్లీ వరకే

**గుంతకల్లు రైల్వే,జనవరి 8,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్ళే రైళ్ళు ఏప్రిల్ వరకు హుబ్లీ వరకు మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ క్యాజల్ రాక్-కూలెం స్టేషన్ల మధ్య 26కి.మీలు రైలు మార్గం మార్పిడికి సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున ఇప్పటికే షాలిమార్-వాస్కోడిగామా-షాలిమార్ మధ్య తిరిగే నెంబర్ 18047/48 అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను హుబ్లీ- వాస్కోడి గామాల-హుబ్లీ మధ్య పాక్షికంగా రద్దు చేసిన రైల్వే శాఖ,తాజాగా తిరుపతి/హైదరాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లేనెంబర్ 17419/ 17021లింక్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16నుంచి ఏప్రిల్ 10వరకు అలాగే వాస్కోడిగామా నుంచి తిరుపతి/హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17420/17022 లింక్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17నుంచి ఏప్రిల్ 11వరకు హుబ్లీ- వాస్కో డిగామా- హుబ్లీ మధ్య పాక్షికంగా రద్దు చేశారు. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 17039బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17నుంచి ఏప్రిల్ 16వరకు,వాస్కోడిగామా నుంచి సికింద్రా బాద్ వెళ్లే నెంబర్ 17040బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను 18నుంచి ఏప్రిల్ 17వరకు వాస్కోడిగామా-హుబ్లీ-వాస్కోడిగామాల మధ్యపాక్షికంగా రద్దు .

# హైకోర్టులో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఊరట

## - జగన్‌కు పాస్‌పోర్ట్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన హైకోర్టు



**విజయవాడ, జనవరి 8, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టు లో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. 5 ఏళ్ల వ్యవధికి జగన్‌కు పాస్‌పోర్ట్ మంజూరు చేయాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా గతంలో ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. 2024 ఆగస్టులో వైఎస్ జగన్ తన కుమార్తెల పుట్టినరోజు కోసం విదేశాలకు వెళ్లేందుకు రెగ్యులర్ పాస్‌పోర్టు జారీ చేయాల్సిందిగా కోర్టును ఆశ్రయించారు. అయితే, దీనిపై విచారించిన ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు తోసిపుచ్చింది. 5 ఏళ్ళకి పాస్‌పోర్టు మంజూరు చేయాలని అందుకు ఎన్వోసీని ఇవ్వాలని ప్రజా ప్రతినిధుల కోర్టును జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. పాస్ పోర్ట్ మంజూరు చేయాలంటే 20వేల పూచీకత్తుతో పాటు ప్రత్యక్షం హాజరుకావాలని వైఎస్ జగన్‌కి గతంలోనే ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ప్రజా ప్రతినిధుల కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన సోమవారం వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యక్షంగా హాజరు కావాలని 20వేల పూచీకత్తు సమర్పించాలని విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. దాంతో వైఎస్ జగన్‌కు ఊరట దక్కింది. ఐదేళ్ల పాస్‌పోర్టు జారీకి నిరంభ్యంతర పత్రాన్ని కూడా ఇవ్వాలని ఆదేశించింది. అంతకుముందు ఐదేళ్ల కాలానికి పాస్‌పోర్టు ఇవ్వాలని సీబీఐ కోర్టు ఆదేశించగా, ఆ కోర్టు ఉత్తర్వులపై ప్రజాప్రతినిధుల కోర్టు స్టే విధించింది. ఇందులో ఏడాది రెన్యువల్ చేసేందుకు మాత్రమే అంగీకరించింది. అందులో కొన్ని షరతులు కూడా పెట్టింది. రూ. 20 వేల రూపాయల పూచీకత్తు సమర్పించాలని కోర్టు సూచించింది. తాజాగా ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పును ఏపీ హైకోర్టు కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. గత ఏడాది సెప్టెంబర్‌లో విదేశాలకు వెళ్లేందుకు ఆయన పాస్‌పోర్టు రెన్యువల్ కోసం అభ్యర్థించారు. ఐదేళ్లకు రెన్యువల్ చేయాల్సిందిగా సీబీఐ కోర్టు ఆదేశాలను జత చేశారు. ఆ కేసులో ఎన్‌వోసీ తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే జగన్ విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కానీ, విజయవాడ కోర్టు జగన్ పిటిషన్ కొట్టేసింది. కేవలం ఒక ఏడాది మాత్రమే రెన్యువల్ చేసుకునేందుకు అంగీకరించింది. రూ. 20వేల పూచీకత్తు ప్రత్యక్షంగా హాజరై ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

# అక్షరానికి అంతం లేదు, భాషలు కనుమరుగు కావు

## విజయవాడ అక్షర జాతరలో ఆలరిస్తున్న విజ్ఞాన పొత్తాలు

**విజయవాడ.జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పుస్తకాల ప్రదర్శన ఉత్సవం జాతరలాగా సాగుతుంది.సృజనాత్మక శక్తులను పెంపొందించే అభ్యుదయ రచనలు, సైన్స్, కథలు, గొప్ప వ్యక్తుల జీవితచరిత్రలు, కథలు, కళలు, పిల్లల కథలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలెన్నో విజయవాడ పుస్తకమహోత్సవంలో సాక్షాత్కరించాయి. పుస్తకాలు అక్షరాలు అద్దిన కాగితాల సంపుటి కాదు,ప్రపంచాన్ని మస్తిష్కానికి సాక్షాత్కరింపచేసే ఓ హస్తభూషణమన్నట్లు ప్రతి పొత్తంలో పట్టలేనంత జ్ఞాన సంపదను అందిపుచ్చుకుంటున్నాం.ఈ ఉత్సవాలపై పలువురు ప్రచురణ కర్తల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.ఈ పుస్తక ఉత్సవాలు ఈ ఏడాది ఆశజనంగా ఉన్నాయి.చూసేవారు కాక కొనేవారు బాగున్నారని తెలిపారు.సంస్థ ద్వారా ఆంధ్రా, ఒడిశా, తెలంగాణ, కర్ణాటక, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లోని పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లోని లైబ్రరీలకు పుస్తకాలను సరఫరా చేస్తున్నామని హిమాన్షు పబ్లికేషన్స్ ముదిలి శ్రీనివాసరావు తెలిపారు.పుస్తకాల పట్ల అయితే భాష పరిపుష్టం కావటానికి పుస్తక పఠనం నిరంతరం అవసరం. పుస్తక మహోత్సవంలో అనేక మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేయించే పుస్తకాలు ఉన్నాయని అధ్యక్షులు,ఎస్ఆర్. పరిమి వ్యాఖ్యానించారు. ఈ ఏడాది 270 స్టాళ్లతో ఈ ఏడాది నిర్వహించటం సంతోషంగా ఉంది. అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పుస్తక ప్రియులు వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీతెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విజయవాడలో గత కొన్నేళ్లుగా పుస్తక మహోత్సవ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తుండటం అభినంద నీయమన్నారు. విజయవాడ, విశాఖపట్టణంలలో మాత్రమే కాకుండా పట్టణాలకు కూడా పుస్తక మహోత్సవాన్ని తీసుకెళ్లాల్సిందిగా నిర్వాహకులకు మనవి చేసారు. విజయవాడ అక్షరం అంతం కాదు. భాషలు కనుమరుగు కావు. సాహిత్యం ఎప్పుడూ చిరస్థాయిగా నిలుస్తుంది. పాఠకులు మెచ్చేలా మంచి సాహిత్యాన్ని అందించేందుకు మా వంతుగా ముద్రణల ద్వారా కృషి చేస్తున్నాం. సాంకేతికత, సాంకేతిక విప్లవం ద్వారా భాషలు కనుమరుగు కావు. సాంకేతికతను ఉపయోగించుకుంటూనే పుస్తకాభిలాషను కొనసాగించాలి. మేము ఇలా పుస్తకాలను చదివే ఈ స్థాయికి వచ్చాం.

# ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**సచివాలయం,జనవరి 8,ప్రభాతవార్త :** ఈనెల 9,10తేదీల్లో (నేడు,రేపు) ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరవుతున్నారు.కేంద్ర విదేశీ వ్యవహార శాఖమంత్రి ఎస్.జైశంకర్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఈ సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఆహ్వానం మేరకు రాష్ట్రప్రభుత్వం తరపున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను రాష్ట్రప్రభుత్వం తరపున సమావేశంలో పాల్గొనాల్సిందిగా ముఖ్య మంత్రి ఆదేశించారు. సమావేశంలో పాల్గొనే నిమిత్తం మంత్రి శ్రీనివాస్ ఈరోజు రాత్రి విజయనగరం నుండి బయలుదేరి భువనేశ్వర్ వెళుతున్నారు. రేపు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే "ప్రవాస భారతీయ దివస్" కార్యక్రమం రెండు రోజులు పాటు జరుగుతుంది.ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో నివసించే భారతీయమూలాలున్న వారందర్ని ఏకం చేయడంతో పాటు,ఆయా దేశాల్లో భారతీయ సంతతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి తగిన పరిష్కారం కనుగొనడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉన్న ప్రవాస భారతీయ ప్రముఖులు పలువురు ఈ సమావేశాల్లో హాజరవుతారు.వివిధ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్ళడం తోపాటు, భారతీయ సంతతిలో విదేశాల్లో ఎక్కువగా నివసించే ప్రవాసాంధ్రులను ఏకతాటిపై తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు.ఇంతటి ప్రాముఖ్యత గల ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వం తరపున తనకు పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

## మావోయిస్టుల నుంచి ముప్పు ఉందన్న సమాచారంతో

# సిఎం ప్రత్యేక సెక్యూరిటీ దళంలో మార్పులు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుభద్రతలో మార్పులు చేశారు. మావోయిస్టుల నుంచి ముప్పు ఉన్నదనే సమాచార నేపథ్యంలో ప్రత్యేక సెక్యూరిటీ దళంలో మార్పులు జరిగాయి. సీఎం భద్రతా వలయంలోకి కౌంటర్ యాక్షన్ బృందాలు చేరాయి. ఎన్ఎస్‌జీ, ఎస్ఎస్‌జీ, స్థానిక సాయుధ బలగాలకు అదనంగా ఆరుగురు కమాండోలతో కౌంటర్ యాక్షన్ టీంను ఏర్పాటు చేశారు. ఎస్ప్రజీ ఆధ్వర్యంలో కౌంటర్ యాక్షన్ టీంకు శిక్షణ ఇస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు భద్రతా వలయంలో కౌంటర్ యాక్షన్ టీంలు రంగ ప్రవేశం చేశారు. దేశంలో బ్లాక్ క్యాట్ కమాండోలు, ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ ఉన్న అతికొద్ది మంది వ్యక్తుల్లో చంద్రబాబు ఒకరు. తిరుపతిలోని అలిపిరి వద్ద ఆయనపై నక్సల్స్ దాడి చేసిన తర్వాత ఆయనకు ఎన్ఎస్‌జీ బ్లాక్ క్యాట్ కమాండోలు వచ్చారు. ఈ బ్లాక్ క్యాట్ కమాండోలతో పాటు చంద్రబాబుకు భద్రతా వలయం కూడా ఎప్పుడూ కూడా కట్టుదిట్టంగా ఉంటుంది. చంద్రబాబుపై దాడి చేయడానికి వచ్చిన వారిని, బాబుకు అపాయం తలపెట్టడానికి వచ్చిన వారిని ఎదుర్కోవడంలో కౌంటర్ యాక్షన్ టీంకు శిక్షణ ఇచ్చారు. మొదటి రెండు బృందాలు ఏదైనా దాడి జరిగితే చంద్రబాబును సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు. మూడో బృందంగా ఉండే కౌంటర్ యాక్షన్ టీం మాత్రం.. దాడికి వచ్చిన వారిని తదముట్టించే వరకు వదిలే ప్రసక్తే ఉండదు. ఆ మేరకు కౌంటర్ యాక్షన్ టీంకు శిక్షణ ఇచ్చారు. స్పెషల్ సెక్యూటిరిటీ గ్రూప్‌కు చెందిన ఈ కమాండోలు విదేశాలకు, దేశంలో వివిధ అత్యుత్తమ శిక్షణ ఇచ్చే కేంద్రాలకు వెళ్లి వీరికి శిక్షణ ఇప్పించి.. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడుకు భద్రత కల్పించే టీంలో వీరిని రంగప్రవేశం చేయించారు. వారం నుంచి చంద్రబాబుకు ఈ కమాండోలు భద్రతగా ఉన్నప్పటికీ నిన్నటి నుంచి అధికారికంగా కౌంటర్ యాక్షన్ టీంను ముఖ్యమంత్రి భద్రతా వలయంలో చేర్చారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2019 నుంచి 2024 వరకు పలు మార్లు దాడులు జరిగిన సమయంలో కూడా ఎన్ఎస్‌జీ కమాండోల సంఖ్యను పెంచారు. ముందు ఆరుగురు కమాండోలు ఉండగా.. చంద్రబాబు బయటకు వెళ్లే సమయంలో ఆ సంఖ్యను 12కు చేశారు. వీరు నిత్యం కంటికిరెప్పలా చంద్రబాబును కాపాడుతూ ఉండేవారు. అయితే ఇప్పుడు నక్సల్స్ ప్రభావం పెరిగిన నేపథ్యంలో కౌంటర్ యాక్షన్ టీంను రంగంలోకి దింపారు. ఆయనకు భద్రతావలయంలో మొత్తం మూడు వలయాలుగా ఏర్పడి చంద్రబాబుకు రక్షణ కల్పిస్తారు. మొదటి మూడంకెల భద్రతా వలయంలో ఎన్ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గ్రూప్), రెండవ వలయంలో ఎస్ఎస్‌జీ(స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్) ఉంటారు. చంద్రబాబు వివిధ ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లిన సమయంలో వీరందరికి దూరంలో ఆరుగురు కౌంటర్ యాక్షన్ కమాండోలు ఉంటారు.

# మచిలీపట్నంలో వడ్డీ వ్యాపారి దారుణ హత్య

**విజయవాడ,.జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నంలో ఓ వడ్డీ వ్యాపారి హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు పథకం ప్రకారం ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు హంతకుల కోసం గాలింప చర్యలు చేపట్టిన పోలీసులు. చిలకలపూడి కి చెందిన అడపాల రవి వడ్డీ వ్యాపారం చేస్తూ ఉంటాడు. వారం రోజుల క్రితం రేవతి సెంటర్లో ఓ ముఠాతో రవి ఘర్షణ పడినట్లు తెలుస్తుంది. జరిగిన ఘర్షణలో మృతుడు రవి ప్రత్యర్థ్య ముఠాలోని ఒకరిని కొట్టగా సదరు ముఠాలోని ముగ్గురు వ్యక్తులు పథకం ప్రకారం మద్యం మత్తులో ఉన్న రవిని మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత వెంబడించి చిలకలపూడి లోని ఆయన ఇంటి ముందే కత్తులతో పొడిచి హతమార్చారు. కత్తిపోటులకు తీవ్రంగా గాయపడిన రవి రక్త శ్రావమవుతుండగా సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లి ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని కోరారు. బంధువులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రవి మృతి చెందాడు. జరిగిన సంఘటన పై సమాచారం అందుకున్న చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజీల ఆధారంగా హంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెరగనున్న మద్యం దుకాణాల సంఖ్య

విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:ఉమ్మడి కృష్ణా జిల్లాలో మద్యం దుకాణాల సంఖ్య పెరగనుంది. నూతనంగా మరో 25 షాపులు ఏర్పాటు కానున్నాయి. దీనికి సంబంధించి ప్రకటన త్వరలో వెలువడనుంది. కొత్త దుకాణాలను గీత కార్మికులకు కేటాయించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెచ్చిన కొత్త మద్యం పాలసీ ప్రకారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో 256 దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో 113, కృష్ణా జిల్లాలో 123 దుకాణాలు ఉన్నాయి. విజయవాడలో మొత్తం 39, మచిలీపట్నంలో 5 షాపులు ఏర్పాటయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో అన్ని మండలాల్లో కలిపి 58, కృష్ణా జిల్లాలో ఉన్న మండలాల్లోనూ కలిపి 98 షాపులు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎనిమిది ఎక్సైజ్ స్టేషన్లు ఉండగా విజయవాడలో మూడు ఉన్నాయి. విజయవాడ తూర్పు, పశ్చిమ, భవానీపురం స్టేషన్లు ఉన్నాయి. ఇవి కాకుండా జగ్గయ్యపేట, కంచికచర్ల, మైలవరం, నందిగామ, తిరువూరులో ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో మొత్తం ఎనిమిది స్టేషన్లు ఉన్నాయి. మచిలీపట్నం, అవనిగడ్డ, బంటుమిల్లి, గన్నవరం, గుడివాడ, మొవ్వ, నందివాడలో స్టేషన్లు ఉన్నాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు కేటాయించిన షాపులు కాకుండా కల్లు గీత కార్మికులకు కొన్ని షాపులు రిజర్వ్ చేస్తామని ప్రకటించింది. దీని ప్రకారం నూతనంగా 23 షాపులు రానున్నాయి.



శ్రీనివాస్‌గౌడ్ రచించిన అంబపలుకు కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవులు ఖాదర్ మొహిద్దీన్,యాకోబు కవి,సీనియర్ జర్నలిస్టు శాంతిశ్రీ, కవయిత్రి పద్మకళ తదితరులు

# పత్రికల భాషకీ, కవిత్వ భాషకీ తేడా ఉంటుంది

## ఫాసిస్టు విధానాలపై నిరసనను వ్యక్తం చేసే కవిత్వం 'అంబపలుకు'

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** కవిత్వ భాషకు ఎప్పటికప్పుడు తాజాదనాన్ని అద్దుతుంటేనే కవి కొత్త చిగుర్లు తొడుగుతాడని అన్నారు సుప్రసిద్ధ కవి."పుట్టుమచ్చ"ఖాదర్ మొహియుద్దీన్ అన్నారు.35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో చెరుకూరి రామోజీరావు సాహిత్యవేదిక పై మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ నిర్వహణలో పి. శ్రీనివాస్ గౌడ్ రాసిన "అంబపలుకు" కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికల భాషకీ, కవిత్వ భాషకీ చాలా తేడా వుంటుందన్నారు. కవిత్వ భాషలో ప్రతీ పదానికి చాలా అర్థాలుంటాయన్నారు. అంబపలుకు కవితా సంపుటిలో కవి చాలా సరళమైన భాష వాడారని, అందుకే దీనిని గొప్ప కవిత్వంగా భావిస్తున్నానని అన్నారు. సమీక్షకుడు డా సుంకర గోపాల్ మాట్లాడుతూ కవిత్వానికి ఆధార్ కార్డు వుండదన్నారు. ఫాసిస్టు విధానాలపై నిరసనను వ్యక్తం చేసే కవిత్వం రాసిన గొప్ప కవి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సభాధ్యక్షులు బండ్ల మాధవరావు మాట్లాడుతూమూధత్వపు సమాజంపై కవి విసిరిన పంజా అంబపలుకు కవిత్వమని అన్నారు. కవిసంగమం వ్యవస్థాపకులు కవి యాకూబ్ మాట్లాడుతూ ఏ కవిత్వమైనా మనుషుల్ని కలిపేవిధంగా వుండాలి తప్ప విడదీసేదిగా వుండకూడదన్నారు. మానవత్వాన్ని పూజించే కవిత్వానికి స్వాగతం పలుకుతున్నానన్నారు.

సాహిత్య ప్రస్థానం మాసపత్రిక సంపాదకులు సత్యాజీ మాట్లాడుతూ సమాజాన్ని సరికొత్తగా నిర్మాణం చేసే దిశగా శ్రీనివాస్ గౌడ్ కవిత్వముందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెతీగ కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు శాంతిశ్రీ, కవయిత్రి పద్మకళ పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్ గౌడ్ కవిగా స్పందిస్తూ తనకు సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బి.ఆంజనేయరాజు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

## ఖరీఫ్ 2024 కరువు పరిస్థితిపై సమగ్ర వివరాల ఆరా

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాలో ఖరీఫ్-2024 కరువు పరిస్థితులకు సంబంధించి మొత్తం 112.05 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. అనంతపురం మండలం మన్నీల గ్రామంలో బుధవారం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్‌టీం సభ్యులు అండర్ సెక్రటరీ రూరల్ డెవలప్‌మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుసామితో కూడిన బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇందులో ముందుగా మన్నీల గ్రామానికి చేరుకున్న కేంద్ర కరువు బృందానికి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఖరీఫ్-2024 కరువు పరిస్థితులపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్రం ప్రదర్శనను బృందం పరిశీలించింది. కరువు పరిస్థితిపై సమగ్ర వివరాలను ఆరా తీయగా వారికి జిల్లాలో నెలకొన్న కరువు పంట నష్టం పరిస్థితులను పరిపూర్ణంగా జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కూడా వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టం, ఇతర నష్టాల వివరాలు బృందానికి వివరించారు. అనంతరం మన్నీల గ్రామానికి చెందిన రైతు వన్నప్ప పొలంలో పాడైపోయిన ఆముదం పంటను కేంద్ర కరువు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతుతో బృందం సభ్యులు మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారు ఎంత నష్టం జరిగింది పొలం పక్కన రైతులు ఏ పంటలు సాగు చేశారు. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు వన్నప్ప మాట్లా దుతూ తాను 4.36 ఎకరాల్లో ఆముదం పంట సాగుచేశానని ఎకరానికి 10 నుండి 12 వేల రూపాయలు ఖర్చు అయిందని అంతకుముందు వచ్చిన వర్షం వల్ల జూన్‌లో పంట సాగుచేయగా అనంతరం వర్షాభావంతో పంట పాడైపోయిందని 500 అడుగుల వరకు బోరు వేసినా నీరు పడలేదని ప్రభుత్వ సాయం కొరకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.



అధికారులు మాట్లాడుతూ పంట నష్టం సంబంధించి వివరా లను ప్రభుత్వానికి పంపి ంచడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, పశుసంవర్ధక, గ్రామీణ, పట్టణ నీటి సరఫరా, డ్వామా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టాలు ఇతర నష్టాల వివరాల గురించి తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పశుసంవర్ధక, పట్టణ, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా శాఖల పరిధిలో మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.

ఇందులో వ్యవసాయశాఖ కింద 10.93 కోట్ల రూపాయలు, పశు సంవర్ధకశాఖ కింద 12.15 కోట్ల రూపాయలు, గ్రామీణ నీటి సరఫరా కింద 6.73 కోట్ల రూపాయలు,

పట్టణ నీటి సరఫరా కింద 3.35 కోట్ల రూపాయలు, డ్వామా పరిధిలో 78.89 కోట్ల రూపాయలు మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లాకు అందించాలన్నారు.

9-1PØg7exHMNWJQE.qxd:9-1PØg7exHMNWJQE.qxd 01/01/01 9:50 AM Page 1






పరిశుభ్రతా అవార్డును కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నుంచి అందుకుంటున్న సీఎండీ బలరామ్

# సింగరేణికి ప్రతిష్టాత్మక పురస్కారం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** పరిస రాల పరిశుభ్రత విషయంలో సింగరేణికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అధిక సంఖ్యలో పరిసరాల పరిశుభ్రత కార్యక్ర మాలను నిర్వహించినందుకు గాను కేంద్ర ప్రభు త్వం ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.0లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్రత పరిధిని (మ్యాగ్జి మమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్) విభాగంలో అవార్డుకు ఎంపికైంది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో భాగంగా రాత్రి జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి నుంచి ఈ అవార్డును సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ అందుకున్నారు. కాగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ ఇండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్‌లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుండి 31వ తేదీ వరకూ స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 ప్రాంతాల్లో పరిస రాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే అంతకన్నా ఎక్కువగా 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను సింగరేణి చేపట్టి విజయవంతంగా వాటిని పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణికి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ బలరామ్ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో, ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి సంస్థ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్‌దేవ్ దత్, అదనపు కార్యద ర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

# జోరుగా యాసంగి నాట్లు

### క్యూ కట్టిన పొరుగు రాష్ట్రాల కూలీలు

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** ప్రస్తుత యా సంగి సీజనులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే కూలీల కోసం రైతులు పడరానిపాట్లు పడుతున్నారు.దీంతో రైతులు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి నాట్లు వేయిస్తు న్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి వస్తున్న కూలీలు ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో నెల పాటు ఇక్కడే ఉంటారు. ప్రధానంగా వరి నాట్లకు విని యోగంలోకి తీసుకొచ్చిన యంత్రాలు మెరుగైన ఫలితాన్ని ఇవ్వకపో వడంతో రైతులు కూలీలపైనే ఆధారపడుతున్నారు.ఇతర రాష్ట్రాల కూలీలకు నాటు వేసినందుకు ఎకరానికి రూ.4,500 తీసు కుంటున్నారు.మొత్తం 40మంది ముఠాగా ఏర్పడి రోజుకు ఐదెకరాల్లో నాట్లు వేస్తున్నారు. వరి నాట్లే కాకుండా మిర్చి ఏరడం, ఇతర వ్యవ సాయ పనులు కూడా చేస్తుండడంతో ఖమ్మం, కొత్తగూ డెం తదితర జిల్లాల్లో వీరికి మంచి ఆదరణ లభిస్తోంది. ఆయా జిల్లాల్లో నాట్లు పూర్త య్యాక ఆదిలాబాద్,నిజామాబాద్, కరీంనగర్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాలకు వెళ్తామని వలస కూలీలు చెబుతున్నారు.

# జొన్నల టెండర్లు రద్దు: మార్క్‌ఫెడ్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జొన్నలకు సంబంధించి విక్రయ టెండర్లు రద్దు చేస్తూ తెలంగాణ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) కీలక నిర్ణయం తీసుకుంది. గుత్తేదా రులు తక్కువ ధర కోట్ (నమోదు) చేయడంతో ఈ టెండర్లు రద్దు చేసినట్లు మార్క్‌ఫెడ్ అధికా రులు ఒక ప్రకటనలో తెలిపారు.

కాగా 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి కనీస మద్దతు ధరకు 94 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. వీటిని వేలంపాట ద్వారా విక్రయించేం దుకు టెండర్లు పిలిచింది. తొలిసారి టెండరు నోటిఫికేషన్ విడుదల చేస్తే అందులో 15 మంది గుత్తేదారులు పాల్గొన్నారు. క్వింటాలుకు 1,800 రూపాయలు చొప్పున కోట్ చేశారు. అయితే రైతుల నుంచి మార్క్‌ఫెడ్ క్వింటాలుకు 3,180 రూపాయల చొప్పున కనీస మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసింది. గుత్తేదారులు చాలా తక్కువ ధర కోట్ చేయ డంతో ఆ టెండర్లను రద్దు చేశారు. ఇటీవల రెండోసారి టెండర్లు పిలిచారు. ఈసారి 12మంది గుత్తేదారులు రెండోసారి కూడా సిండికేట్‌గా ఏర్పడి క్వింటాలుకు మళ్లీ 1,800 రూపాయలు చొప్పున బిడ్లు దాఖలు చేశారు. దీంతో మరోసారి ఈ టెండర్లను కూడా రద్దు చేస్తూ మార్క్‌ఫెడ్ అధికారులు నిర్ణయించారు.

# వ్యవసాయంలో 75% యాంత్రీకరణ లక్ష్యం

### ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్ ఎస్ఎన్ ఝూ

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:**వ్యవ సా యంలో 2047నాటికి 75 శాతం యాంత్రీ కరణ సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని ఇం డియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డిప్యూడీ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఎస్ ఎన్ ఝూ అన్నారు. హైదరాబాద్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సిఐఏఈ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సంస్థలు సం యుక్తంగా నిర్వహించిన ఫార్మ్ ఇంప్లిమెంట్స్ మరియు మెషినరీపై 39వ వార్షిక వర్క్‌షాప్‌లో పాల్గొన్న డాక్టర్ ఝూ మాట్లాడుతూ ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహ కరించాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖలలో వ్యవసాయ ఇంజనీరింగ్ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ ఝూ సూచించారు. అలాగే ఉత్పాదకతను పెంచడానికి మరియు వ్యవ సాయ రంగానికి యువతను ఆకర్షించడానికి అధు నాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మరిన్ని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు అవసరమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ రాబోయే సంవత్సరాల్లో కనీస మానవ జోక్యంతో కొత్త వ్యవసాయ పద్ధతులు ఉద్భవించాయి. వ్యవ సాయ యాంత్రీకరణలో మరింత అధునాతన సాధనాలు మరియు యంత్రాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పి రఘురామిరెడ్డి, డాక్టర్ జె సత్యనారాయణ, డాక్టర్‌కెఎన్ అగర్వాల్, డాక్టర్ విఎం మాయాండే, డాక్టర్ సిఆర్ మెహతా, డాక్టర్ కెపి సింగ్, డాక్టర్ పి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు రక్షణ చట్టం తీసుకురావాలి

### ముఖేష్ చంద్రాకర్ హత్యను తీవ్రంగా ఖండించిన పౌర, జర్నలిస్టు సంఘాలు

### న్యాయ విచారణ జరిపి, నిందితులను అరెస్టు చేయాలి




బుధవారం మీడియా మాట్లాడుతున్న గడ్డం లక్ష్మణ్. చిత్రంలో జి.ఆంజనేయులు, నారాయణరావు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 8 ప్రభాతవార్త:** ఛత్తీస్‌గడ్‌లో స్వతంత్ర జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ హత్యను పౌర హక్కుల సంఘం, జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించాయి. ఈ హత్యా సంఘటనపై న్యాయ విచారణ జరిపి నిందితులందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, చంద్రాకర్ హత్యకు ఛత్తిస్‌ఘడ్ ప్రభు త్వమే బాధ్యత వహించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్. నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జి.ఆం జనేయులు (ఎపిడబ్ల్యూజేఎఫ్), నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఏజే) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య మాట్లాడుతూ చంద్రాకర్ హత్య పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు వంటిదన్నారు. ఈ హత్యతో ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిష్ట దిగజారిందని 2024లో పత్రికా స్వేచ్ఛ రంగంలో 180 దేశాల్లో భారత్ ర్యాంకు 159గా మిగిలిందని, నిరంకుశ, రాచరిక దేశాలు మనకంటే ముందున్నాయని చెప్పారు. బస్తర్ జంక్షన్ యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తూ, ప్రజ లకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై తెలియజేస్తున్న చంద్రాకర్ 50 కోట్లతో మొదలు పెట్టిన రోడ్డు 150 కోట్లకు ఏలా చేరుకుందని ప్రశ్నించినందుకు ఈ నెల 1వ తేదీన రోడ్డు కాం ట్రాక్టర్ సురేష్ చంద్రాకర్ అతని గుండాలు ముఖేష్ చంద్రాకర్‌ను భయానకంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేయడం దారుణమన్నారు.

# చేవెళ్ల అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేస్తాం

### రోడ్ల భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి



బుధవారం చేవెళ్ళలో సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమిటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తదితరులు

**చేవెళ్ల, జనవరి 8, ప్రభాతవార్త:** చేవెళ్ల నియోజక వర్గం అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేస్తా మని రోడ్ల భవనాల మంత్రి కోమటిరెడ్డి వెం కట్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం చేవెళ్ల సహకార సంఘం భవనం,గోదాం, ముడిమ్యాల-మేడిపల్లి వరకు 24 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్డు పనులకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనసభ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య,చేవెళ్ల మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్‌లతో కలిసి బిటి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా రోడ్ల భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి రైతులకు మెరుగైన సేవలందించే ఉద్దేశంతో స్వంత నిధులతో సహకార భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు.చేవెళ్ల నియోజకవర్గంకు రోడ్లకు కావాల్సిన నిధులను మంజూరు చేస్తామన్నారు.చేవెళ్ల జాతీయ రహదారి అభివృద్ధి చేయడానికి మరింత సహకారం అందించాలని, రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ నుండి చేవెళ్ల రోడ్డుకిరువైపుల గల చెట్లను నష్టపోకుండా వాటిని రోడ్డుకు ఇరువైపుల మరాలా తీసి పెట్టడానికి ప్రత్యేక మిషనరీలను ఏర్పాటు చేస్తామన్నారు. జీవితంలో పోగొట్టుకున్నవి సంపాదించుకోవచ్చు కాని తిరిగి సంపాదించుకోలేనిది ప్రాణం మాత్ర మేనని, చేవెళ్లలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయన్నారు. వారి ప్రాణాలను మాత్రం తిరిగి ఇవ్వలేమని, వారి ప్రాణాలు కోల్పో కుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చేవెళ్లలో దేవర వెంకటరెడ్డి, ఆగిరెడ్డి, ముడిమ్యాలలో ప్రతాప్‌రెడ్డిలు నాకు మంచి మిత్రులన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పడాల వెంకట్ స్వామి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతా ప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెం కట్‌రెడ్డి,సర్దార్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సురేందర్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, జనార్ధన్‌రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, బల్వం తొరెడ్డి,పడాల ప్రభాకర్,నస్సీన్ వసంతం, గుండాల రాములు, మధుసూదన్‌గుప్తా, గోపాల్ రెడ్డి, మహిళ నాయకురాళ్లు గోనే సరిత ప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల సమత వెంకట్‌రెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరుకు నీటిపారుదలశాఖలో పదోన్నతులు, బదలీలు

### పైరవీలకు ఆస్కారంలేకుండా ఫైవ్ మెన్ కమిటీ సిఫార్సులు ప్రామాణికం

### అప్పులు, వడ్డీల చెల్లింపులకే సరిపోయిన రూ.11,000 కోట్ల నీటిపారుదల బడ్జెట్

### ఈ యేడాదిలోగా 700 ఎఇఇలు,1800 లష్కర్ల నియామకం పూర్తి

### మరో 1300 ఉద్యోగాల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు నివేదించాం

### నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో జనవరి మాసాంతానికి పదోన్నతులతో పాటు బదిలీల ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో తెలంగాణ ఎఇఇల అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్‌నాథ్,ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇ.ఎన్.సి జెనరల్ అనిల్ కుమార్,ఇ. ఎన్.సి ఓ యం విజయభాస్కర్ రెడ్డిలతో వేసిన ఫైవ్ మెన్ కమిటీ సిఫార్సుల మేరకే పదోన్నతుల ప్రక్రియ ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దా కాలంగా నీటిపారుదల రంగం గాడితప్పిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి నీటిపారుదల శాఖాసంవత్స రానికిఅప్పులకు,వడ్డీలకే రూ. 11,000 వేలకోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్ప డిందన్నారు. గడిచిన ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేసి తక్కువ ప్రయోజనం పొందిందని, ఆ ఫలి తం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా పరిణ మించిందన్నారు. సంవత్సరం వ్యవధిలో 700 ఏఇఇలను నియమించడంతోపాటు 1800 మంది లష్కర్‌లను నియమించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మరో 1300 ఉద్యగాల నియమాకాలకై పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌కు అనుమతి చ్చామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ లోనూ నీటిపారుదలశాఖ అత్యంత ప్రతిష్టాత్మక మైనదన్నారు. అటువంటి శాఖా ప్రతిష్ఠతను నిలిపేందుకు యువ ఇంజనీర్లు కృషి చేయాల న్నారు. ఇ.ఎన్.సి అనిల్‌కుమార్, హరేరాం, డిప్యూటీ ఇ.ఎన్.సి కె.శ్రీనివాస్‌లతో పాటు అసో సియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస రావు, సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# 130మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు జీతాలివ్వండి

### ప్రధాన కార్యదర్శికి నీటిపారుదలశాఖ మంత్రి ఆదేశాలు

**హైదరబాద్,జనవరి8,ప్రభాతవార్త:**రాష్ట్రపతి ఉత్త ర్వులకు భిన్నంగా పోస్టింగ్ ఇచ్చిన 130మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు జీతాలు వెం టనే చెల్లించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్త మ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. నీటిపారు దలశాఖలో సెప్టెంబర్‌లో 677మంది కొత్త ఎఇఇ లను టిజిపిఎస్‌సి ద్వారా నియమించారు. వీరికి జలసౌధలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి నియామక పత్రాలు అందజేశారు. ఐతే గత నాలుగు నెలలుగా వారు పనిచేస్తున్నా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు. వీరికి రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగాపోస్టింగ్ ఇచ్చారని తొలుత నిజామాబాద్ జిల్లా పెఅండ్‌అకౌంట్స్ ఆఫీసు అధికారులు జీతాలు చెల్లించడానికి అభ్యంతరం తెలిపారు.దీనితో మిగితా యూనిట్లలోని సిఇలు, ఇఎన్‌సిల పరిధిలోని వారు కూడా జీతాలు చెల్లించడం మానేశారు. దీనితో యువ ఇంజనీర్లు చాలా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.



బుధవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి ఈటల రాజేందర్

# కార్యాలయంపై దాడి ఘటనకు మండిపడిన బిజెపి ఎంపిలు

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** బిజెపి కార్యాలయంపై దాడి ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, సీనియర్ నేత గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం వచ్చిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పథకం ప్రకారం ఒక పార్టీ నాయకులు ఇంకొక పార్టీ ఆఫీసుపై దాడి చేసిన ఘటనలు లేవు అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ, పథకం ప్రకారం దాడి చేయడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత బలహీనంగా ఉందా..? అంటూ ప్రశ్నించారు. స్వయంగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్నారని, అదేవిధంగా అనుభవం కలిసిన సిపి సివి ఆనంద్ ఉన్నారు కానీ వందలాది మంది కర్రలు, రాళ్లతో బిజెపి పార్టీ ఆఫీసుకు రెండు వైపుల నుంచి వచ్చి, కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. బిజెపి కార్యకర్తల రక్తాన్ని కళ్లజూసే నీచానికి ఒడిగట్టారు. అయినా పోలీసులు నిలువరించలేదన్నారు. మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైందా..? లేదా మీరే పథకం ప్రకారం ఈ దాడికి ప్రోత్సహించారా? జవాబు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలకు గతంలో ప్రధాని నరేంద్ర మోడి స్వయంగా సమాధానం చెప్పా రని, కాంగ్రెస్ నాయకుల అనవసర విమర్శలు, తిట్లే తమకు నిజమైన ఆశీర్వాదాలని, వారి విమ ర్శలను డైజెస్ట్ చేసుకుని మరింత శక్తివంతమవు తున్నామని, దేశాన్ని మరింత పురోగమింపజే యడమే మా ఎజెండా అని కాంగ్రెస్ నాయకుల తిట్లకు తగిన రీతిలో సమాధానం ఇచ్చారు. అది పరిపక్వత అంటే అన్నారు. దాడులకు పాల్పడితే చిల్లర నాయకులవుతారు తప్పితే పెద్ద నాయకులు కారనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.

# యక్షగాన జానపద కళలకు ప్రత్యేక అకాడెమీ ఏర్పడాలి

### రవీంద్ర భారతి శిష్టకళలకు వేదికే తప్పా గ్రామీణ కళాకారులకు చేసిదేమి లేదు



బుధవారం చిందు, బేడ బుడిగా యక్షగాన కళాకారుల సదస్సు దృశ్యం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చి 11 సంవత్సరాలైనా జానపద వృత్తి కళాకారుల బతుకుల్లో కనీస మార్పులు రాలేదని తక్షణమే తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ నుండి వేరుచేసి ప్రత్యేకమైన జానపద వృత్తి కళాకారుల అకాడెమీని వెంటనే ఏర్పాటు చేయాలని బుధవారం బాగ్‌లింగంపల్లి సుంద ˇరయ్య విజ్ఞానకేంద్రంలో చిందు, బేడ బుడిగా యక్షగాన కళాకారుల సదస్సు డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో యక్షగాన కళాకారులు రెండు లక్షల మంది ఉన్నా వాళ్లకు పట్టెడన్నం, పాత వస్త్రం తప్ప యక్షగాన జానపద కళాకారులకు తెలంగాణ సర్కార్ నేటికీ ఏమి ఇచ్చింది లేదన్నారు. రవీంద్ర భారతి శిష్ట కళలకు వేదికగా ఉంది తప్ప గ్రామీణ కళాకారులకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ జానపద సాహిత్యం కనుమరుగైపో తుంటే తెలంగాణ భాష సంస్కృతిక శాఖ రవీంద్ర భారతి సన్మానాలకు సత్కారాలకు సత్కారాలకు మాత్రమే పరిమితమైందన్నారు. 2 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన యక్షగానం నేడు కాలగర్భంలో కలిసిపోక ముందే దీన్ని భావితరాలకు అందజేయాలంటే డిజిటల్ చేయడంతోపాటు ఆ కళాకారుల్ని ప్రోత్సహించాల న్నారు. అంతేకాదు కళారూపాల్ని ఆధునికరిం చాలన్నారు. తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండూరి భాస్కర్ మాట్లాడుతూ జానపద వృత్తి కళాకా రులకు గుర్తింపు కార్డులు, వృద్ధాప్య పింఛ, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి తక్షణమే ఇవ్వాలని కోరారు వృత్తి కళాకారులకు జానపద కళాకా రులకు సంక్షేమ బోర్డు కేటాయించి 500 కోట్లు వెంటనే విడుదల చేయాలని కళాకారుల వాయిద్య పరికరాలకు ప్రభుత్వం సబ్సిడీతో అందజేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. జనార్దన్ అధ్యక్షతన జరిగింది పాల్గొన్నారు లక్ష్మమ్మ, శారదాదేవి, తూర్పటి నర్సింహులు కె.అం జయ్య,ఎస్.నర్సింహులు, అయోధ్య,కె.శంక రయ్యపాల్గొన్నారు.జనవరి 30న రాష్ట్ర జానపద వృత్తికళాకారుల ధర్నా నిర్వహించి మంత్రికి మెమోరాండం సమర్పించాలని నిర్ణయించింది.

# ఎస్పీడిసిఎల్‌లో పెరుగుతున్న కరెంటు డిమాండ్

### ఈ వేసవిలో 90 మిలియన్ యూనిట్ల అంచనా

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:**రాష్ట్రంలో ప్రధానమైన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో యేటా కరెంటు వినియోగం పెరుగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్న భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య, వ్యాపార సముదా యాలు, కుటీర పరిశ్రమలు, హబ్‌లు వంటివి కీలకంగా మారడంతో విద్యుత్ వినియోగం భారీగా జరుగుతోంది. ప్రధానంగా హైదరాబాద్ పరిధిలో ఏటా విద్యుత్తు వినియోగం పెరుగు తుంది. 2023లో సంవత్సర సగటు డిమాండ్ 2917 మెగావాట్లు ఉండగా, 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి 10.18 శాతంగా నమోదు అయింది. హైదరాబాద్ నగర పరిధిలో 2024 డిసెంబరు నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. అంతకు ముందు ఏడాదిలో 60.26 లక్షలు ఉన్నాయి. ఏటా రెండు లక్షలకు పైగా కొత్త కనెక్షన్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్తు వాడకం మార్చి నెల నుంచి పెరుగు తుంది. ఏప్రిల్, మే వరకూ ఈ మూడు నెలలు వార్షిక సగటు వినియోగం కంటే అధికంగా ఉంటుంది. పెరుగుదలలో ఏకంగా గత మార్చి నెలలో 24.52 శాతం, ఏప్రిల్‌లో 19.66, మేలో 13.46 శాతం రికార్డు స్థాయిలో నమో దైంది. జూన్‌లో తగ్గినా జులైలో 12.91 శాతం పెరిగింది.

ఈ నేపథ్యంలో ఎస్పీడీసీఎల్ అప్రమ త్తమైంది. గత రెండు సంవత్సరాల్లో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదు కాగా,ఈసారి సెంచరీదాటుతుందని అంటున్నారు. గరిష్ఠ డిమాండ్ 5వేల మెగా వాట్లకు తగ్గట్టుగా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం


### ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయని ఈ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు. బుధవారం సచివాలయంలోని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క కార్యాలయంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలు, అవసరాలు ప్రతిపాదనలపై చర్చించారు. ఈ ప్రీ బడ్జెట్ సమావేశంలో శాఖలకు సంబంధించిపలు అంశాలను చర్చించారు. జువైనల్ హోమ్స్‌లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయి, ఇందుకుగాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్‌కిడ్స్ అందిస్తామని డిప్యూటి సిఎం సంబంధిత అధికారులకు తెలిపారు. స్పోర్ట్స్‌కిట్స్ అందజేయాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థచైర్మన్ శివసేన రెడ్డికి సమావేశం నుంచి సూచించారు. శిశువిహార్‌లో ప్రస్తుతం ఉన్న శిశువుల సంఖ్య వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సహాయం తదితర అంశాలపై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితి పైన డిప్యూటి సిఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు డిప్యూటి సిఎం ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్ జెండర్‌ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్ళలో వినియోగిస్తున్నారు, ఈ ప్రయోగం విజయవంతం అయితే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్‌ల సేవలు వినియోగిస్తామని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డిప్యూటి సిఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారులు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారులు నిర్మిస్తున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. బుధవారం ఎర్రమంజిలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్, ఈఎన్సి కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సిఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2.60 కోట్ల మంది ప్రజలకు పంచాయతీరాజ్‌శాఖ ప్రాతినిధ్యం వహిస్తుందని, సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడమే పల్లెల వెనక బాటుకి కారణమన్నారు. సిఎం ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మి స్తున్నాం అన్నారు. రోడ్ల నిర్వాణ కోసం 1600 కోట్లు వెచ్చిస్తున్నామని, 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరు గుపరచాలన్నారు. అదే రీతిన రూరల్ ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలకు పనికిరావా లన్నారు.

జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు సమీక్ష నిర్వహించాలన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించాలని, రూరల్ ఇంజనీర్లు తమ పనిత నాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఎం డ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారన్నారు. రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉం డవద్దని, ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ భాగం పని చేయాలన్నారు.



బుధవారం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

# ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్..
# భారత్ నుండి బరిలో 21 మంది
## అంతర్జాతీయ స్టార్ ఆటగాళ్లు రాక



**ఢిల్లీ:** భారత్‌లో జరిగే అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇండియా ఓపెన్ ఈసారి స్టార్ ఆటగాళ్లతో కళకళలాడనుంది. ఈనెల 14 నుంచి 19 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో భారత్ నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 21 మంది క్రీడాకారులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పివి సింధు, లక్ష్యసేన్‌తో పాటు, పారిస్ ఒలింపిక్ చాంపియన్స్ డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్సన్, దక్షిణ కొరియాకు చెందిన అన్ సెయంగ్, ప్రపంచ నంబర్ వన్ చైనాకు చెందిన షియుకి వంటి అంతర్జాతీయ స్టార్లు ఇందులో భాగం కానున్నారు.

భారత్ నుంచి పురుషుల సింగిల్స్‌లో ముగ్గురు, మహిళల సింగిల్స్‌లో నలుగురు, పురుషుల డబుల్స్‌లో రెండు జోడీలు, మహిళల డబుల్స్‌లో 8 జంటలు, మిక్స్‌డ్ డబుల్స్‌లో 4 జోడీలు ఈ టోర్నీలో ఆడనున్నాయి. ఈ ఏడాది పురుషుల సింగిల్స్‌లో టాప్-20 నుంచి 18 మంది, మహిళల సింగిల్స్‌లో టాప్-20 నుంచి 14 మంది ఈ టోర్నీలో ఆడనున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత ఆటగాళ్ల జాబితాలో పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్, మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, మాళవిక బన్సోడ్, అనుపమ ఉపాధ్యాయ్, ఆకర్షి కశ్యప్, పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, సాయి ప్రతీక్-పృథ్వీరాయ్.

మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ, అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో, రుతుపర్ణ-శ్వేతపర్ణ, మానస రావత్-గాయత్రి రావత్, అశ్విని భట్-శిఖా గౌతమ్, సాక్షి-అపూర్వ, సానియా సికందర్-రష్మీ గణేశ్, మృణ్మయి దేశ్‌పాండే-ప్రేరణ అల్వేకర్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో, సతీశ్ కుమార్-ఆద్య వరియత్, రోహన్ కపూర్-రుత్విక శివాని, అశిత్ సూర్య-అమృత ఉన్నారు.



## మలేసియా ఓపెన్‌లో.. గాయత్రి, ట్రెసా జోడీ శుభారంభం

**ఢిల్లీ:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్- 1000టోర్నీలో తొలిరోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. కౌలాలంపూర్‌లో ప్రారంభమైన ఓపెన్ వరల్డ్ టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ శుభారంభం చేసి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూ సుకెళ్లగా, పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ నవంబర్ వన్ లక్ష్య సేన్ తొలి రౌండ్‌లోనే ఇంటి దారి పట్టాడు. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-10, 21- 10తో థాయ్‌లాండ్‌కు చెందిన ఓర్నిచా-సుకీత్త జోడీపై విజయం సాధించింది. 30 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆద్యంతం భారత జంట ఆధిపత్యం కనబరిచింది. రెండో గేమ్‌లో స్కోరు 11-9 వద్ద గాయత్రి-ట్రెసా ఒక్కసారిగా విజృంభించి వరుసగా ఎనిమిది పాయింట్లు గెలిచి 19-9తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఒక పాయింట్ ప్రత్యర్థి జంట నెగ్గినా, ఆ వెంటనే భారత జోడీ రెండు పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 12వ ర్యాంకర్ లక్ష్యసేన్ 14-21, 7-21తో చైనీస్ తైపీకి చెందిన చి యు జెన్ చేతిలో ఓడిపోయాడు.

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో బుమ్రా
## మెరుగుపడిన రిషబ్ ర్యాంక్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) విడుదల చేసిన టెస్ట్ రేటింగ్‌లో బౌలింగ్ విభాగంలో టీమ్ టీమ్ ఇండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలోను, బ్యాటింగ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తనస్థానాన్ని మెరుగుపరచుకోగా, ఆల్ రౌండర్లలో టీమిండియా ఆటగాడు రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్‌లో బుమ్రా కెరీర్ టెస్ట్ రేటింగ్ 908 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా సారథి కమిన్స్, దక్షిణాఫ్రికా పేసర్ రబాడ తలో స్థానం మెరుగు పరచుకుని రెండు, మూడు స్థానాలకు చేరారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన చివరిటెస్ట్‌లో 10వికెట్లు తీసిన ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ ఏకంగా 29 స్థానాలు మెరుగు పరచుకుని 10వ ప్లేస్‌కు చేరాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో 11 వికెట్ల ప్రదర్శన నమోదు చేసిన ఆఫ్ఘనిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ 54వ స్థానానికి ఎగబాకాడు. భారత్ నుండి బుమ్రాతో పాటు, రవీంద్ర జడేజా టాప్ 10బౌలర్ల జాబితాలో ఉన్నారు. జడ్డూ 9వ స్థానానికి ఎగబాకాడు. ఆసీస్‌తోజరిగిన చివరి టెస్ట్‌లో అద్భుతంగా రాణించిన భారత్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ 42 స్థానాలు మెరుగు పరచుకుని 93వ ప్లేస్‌కు చేరాడు. ఇకబ్యాటింగ్ విభాగంలో భారత్‌నుండి రిషబ్ పంత్‌తో పాటు, యశస్వీ జైస్వాల్‌టాప్10లో ఉన్నాడు. జైస్వార్4వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ ఆటగాళ్లు జో రూట్, హ్యారీ బ్రూక్ మొదటి 2 స్థానాల్లో కొనసాగుతుండగా, న్యూజిలాండ్ మాజీ సారథి కేన్ విలియమ్సన్, ఆసిస్ విధ్వంసకర బ్యాటర్ ట్రవిస్ హెడ్ 3, 5 స్థానాల్లో నిలిచారు. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబాబవుమా 3స్థానాలు మెరుగుపరచుకుని 6వ ప్లేస్‌కు చేరుకున్నాడు. లంక ప్లేయర్ కమిందు మెండిస్ ఒక స్థానం పెరిగి 7వ ప్లేస్‌లో ఉన్నాడు. భారత్‌తో జరిగిన చివరి టెస్ట్‌లో ఆశించినంతగా రాణించ లేకపోయిన ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఒక స్థానం కోల్పోయి 8వ ప్లేస్‌కు పడిపోయాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీలు చేసిన పాక్ మాజీ కెప్టెన్ బాబర అజమ్ 5 స్థానాలు మెరుగుపరచుకుని 12వ ప్లేస్‌కు ఎగబాకాడు. కాగా ఆల్ రౌండర్ల ర్యాకింగ్స్‌లో టీమిండియా స్టార్ రవీంద్ర జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో జన్సెన్ 2 స్థానాలు మెరుగు పరచుకుని 2వ ప్లేస్‌కు చేరాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ కోసం..
# టీమిండియా రెడీ
### ఈ టీమ్‌లో వీరు ఔట్.. స్క్వాడ్‌లో యువ ఆటగాళ్ల ప్లేస్

ఆట




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి రంగం సిద్ధమైంది. పాకిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నీ జరగనుంది. 8 జట్ల మధ్య జరగనున్న ఈ టోర్నీ 8 ఏళ్ల తర్వాత తిరిగి రాబోతోంది. ఈ టోర్నీకి టీమిండియాలో ఎవరు ఉంటారు, ఎవరిని పక్కనపెడతారనేదానిపై సెలక్టర్లు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రాలకు అవకాశం దక్కడం దాదాపు ఖాయం. అదే సమయంలో, కొంతమంది యువ ఆటగాళ్లు కూడా ఈసారి జట్టులో భాగమయ్యే రేసులో ఉన్నారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ భారత జట్టును ఎంపిక చేస్తోంది. ఈ టోర్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ ఆటగాళ్లకు అవకాశం దక్కడం ఖాయం. ఈ ఆటగాళ్లు ఇటీవలి కాలంలో వన్డే ఫార్మాట్‌లో అద్భుతంగా రాణించారు. అదే సమయంలో, రోహిత్‌తో ఓపెనింగ్ చేయడానికి శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లను జట్టులో ఉంచవచ్చు. జైస్వాల్‌ఇంకా భారత్ తరపున వన్డేల్లో అరంగేట్రం చేయలేదు. కానీ, అతని ఇటీవలి ఫామ్ చాలా బలంగా కనిపిస్తోంది. రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా కూడా సెలక్టర్ల మొదటి ఎంపిక కానున్నారు. ఈ జట్టులో బ్యాకప్ వికెట్ కీపర్‌గా కూడా సంజూ శాంసన్‌ని చూడొచ్చు. శ్రేయాస్ అయ్యర్, నితీష్‌కుమార్ నుంచి ఎవరైనా ఒక ఆటగాడిని ఎంచుకోవచ్చు. శ్రేయాస్ అయ్యర్‌కు వన్డే ప్రపంచకప్‌లో ఆకట్టుకున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా పర్యటనలో నితీష్ రెడ్డి తనదైన ముద్ర వేశారు. వీరితో పాటు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలను కూడా ఆల్ రౌండర్లుగా జట్టులోకి తీసుకోవచ్చు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు మహ్మద్ సిరాజ్‌కు కూడా అవకాశం దక్కడం దాదాపు ఖాయం. అదే సమయంలో, వన్డే ప్రపంచ కప్ 2023 నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న మహ్మద్ షమీని కూడా జట్టులో చేర్చవచ్చు. వీరే కాకుండా జట్టులోని నాలుగో ఫాస్ట్ బౌలర్‌గా అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్‌కు కూడా చోటు దక్కవచ్చు. కాగా ఈ నెల 12 లోగా అన్ని జట్లు తమ తాత్కాలిక బృందాన్ని ఐసీసీకి సమర్పించాల్సి ఉంటుంది. మొత్తం 8 జట్లు తమ తాత్కాలిక జట్టును సమర్పించాలి. ఆయా దేశాల క్రికెట్ బోర్డులు ఫిబ్రవరి 13 వరకు జట్టులో మార్పులు చేయవచ్చు. సమర్పించిన జట్టును ఫిబ్రవరి 13న మాత్రమే ఐసీసీ విడుదల చేస్తుంది. అయితే, జనవరి 12 నాటికి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం భారత జట్టును ప్రకటించవచ్చు.



# న్యూజిలాండ్‌దే వన్డే సిరీస్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** శ్రీలంకతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. హ్యామిల్టన్ వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ 113 పరుగుల తేడాతో గెలుపొందింది. వర్షం కారణంగా 37 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (63 బంతుల్లో 79, 9 ఫోర్లు, సిక్స్) మెరుపు అర్ధ శతకం బాదగా, వన్ డౌన్ బ్యాటర్ మార్క్ చాప్మన్ (52 బంతుల్లో 62, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. డారిల్ మిచెల్ (38), గ్లెన్ ఫిలిప్స్ (22), కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (20) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, విల్ యంగ్ 16, టామ్ లాథమ్ 1, నాథన్ స్మిత్ 0, మ్యాట్ హెన్రీ 1, విలియమ్ ఓరూర్కీ 3 పరుగులు (నాటౌట్) చేశారు. ఈ మ్యాచ్‌లో లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. 35 ఓవర్‌లో ఆఖరి రెండు బంతులకు వరుసగా రెండు వికెట్లు తీసిన తీక్షణ, ఆ తర్వాత 37వ ఓవర్ తొలి బంతికి మరో వికెట్ పడగొట్టి వన్డేల్లో తన తొలి హ్యాట్రిక్‌ను నమోదు చేశాడు. మిచెల్ సాంట్నర్‌ను తొలుత ఔట్ చేసిన తీక్షణ, ఆ తర్వాత వరుసగా నాథన్ స్మిత్, మ్యాట్ హెన్రీని ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 ఓవర్లు వేసిన తీక్షణ, 44 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. తీక్షణతో పాటు హసరంగ (2), ఎషాన్ మలింగ (1), అశిత ఫెర్నాండో(1) వికెట్లు తీశారు. అనంతరం 256 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. కమిందు మెండిస్ (64), జనిత్ లియనాగే (22) ఆదుకునే ప్రయత్నం చేశారు. లియనాగే 16వ ఓవర్ ఆఖరి బంతికి ఔట్ కావడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. చమిందు విక్రమసింఘే (17) క్రీజ్లో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. అనంతరం వచ్చిన ఆటగాళ్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఫలితంగా శ్రీలంక 30.2 ఓవర్లలో 142 పరుగులకే చాప చుట్టేసింది. లంక ఇన్నింగ్స్‌లో నిస్సంక 1, అవిష్క ఫెర్నాండో 10, కుసాల్ మెండిస్ 2, అసలంక 4, హసరంగ 1, తీక్షణ 6, మలింగ 4 పరుగులు చేసి ఔటయ్యారు. కివీస్ పేసర్ విలియమ్ ఓరూర్కీ కీలకమైన కమిందు మెండిస్ వికెట్ పడగొట్టడంతో పాటు, ఇద్దరు చివరి వరుస ఆటగాళ్లను పెవిలియన్‌కు పంపాడు. జేకబ్ డఫీ 2 వికెట్లు పడగొట్టగా, మ్యాట్ హెన్రీ, నాథన్ స్మిత్, మిచెల్ సాంట్నర్ తలో వికెట్ తీశారు. కాగా, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్ తొలి వన్డేలోనూ విజయం సాధించింది. ఇరు జట్ల మధ్య నామమాత్రపు చివరి వన్డే ఈ నెల 11న ఆక్లాండ్‌లో జరుగనుంది.

# వాణిజ్యం

# ఓలాకు సెబి వార్నింగ్




**ముంబై, జనవరి 8:** సాధారణంగా కంపెనీకి సంబంధించిన అన్ని ప్రణాళికలను ముందుగా ఎక్స్ఛేంజీలకు వెల్లడించాల్సి ఉంటుంది. కానీ ఒలా ఎలక్ట్రిక్ సిఇఒ భవీష్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల కంపెనీ 4 రెట్లు పెంచు తున్నట్లు ఎక్స్ వేదికగా ప్రారంభించింది. కస్టమర్లకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష ...్యంతో ప్రస్తుతం ఉన్న 800 స్టోర్ల సంఖ్యను 4000కు పెంచనున్నాం అని 2024 డిసెంబర్ 2 ఉదయం 9.58 గంటలకు సోషల్ మీడియా వేదికగా ఏర్పాటు చేయబడింది. అయితే స్టాక్ఛేంజీలకు ఈసమాచారం మధ్యాహ్నం 1:36 గంటల నుంచి 1:41గంటలకు అందిందని సెబి ప్రకటించింది. రెగ్యులేటర్ నియమాల ప్రకారం, స్టాక్‌లో నమోదిత సంస్థలకు సంబంధించిన అన్ని ఈవెంట్‌లు లేదా ఇతర సందర్భాల్లో ఏదైనా బహిర్గతం చేసే ముందు స్టాక్ ఎక్స్ఛేంజీలకు వివరాలు అందించాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత స్టాక్ ఎక్స్చెంజీ లకు తెలిపిందని సెబీ ప్యాకేజీ. నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని, ఈ నిబంధనల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణించారు. సంస్థ ఓలాకు హెచ్చరిక లేఖ నియంత్రణ జారీ చేసింది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించింది. సెబిలేఖపై ఓలా స్పందించింది. హెచ్చరిక కారణంగా ఎలాంటి ఆర్థికపరమైన చిక్కులు ఉండవని సూచిస్తున్నాయి. ఈ వివరణతో షేర్లు కాస్త కోలుకున్నాయి.


# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం మార్కెట్ ప్రారంభంలోనే నష్టాల్లోకి జారుకున్నసూచీలు ఆ తర్వాత కాస్త కోలుకున్నాయి. ఐటి ఎఫ్‌ఎంసిజి, గ్యాస్ షేర్లలో కొనుగోళ్ల సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 50 పాయింట్లు నష్టపోయి 78,148.49 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ చివరకు 18 పాయింట్లు నష్టపోయి 23,688 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మారుతిసుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.72 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,667.30 డాలర్ల వద్ద కొనసాగింది.

# జిందాల్ ఒక్కో షేరుకు 4 షేర్లు

**ముంబై, జనవరి 8:** మరికొద్ది రోజుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లలో కార్పొరేట్ లిస్టెడ్ కంపెనీలు తమ మూడు త్రైమాసిక ఫలితాలను ప్రకటించటానికి సిద్ధంఅవుతున్నాయి. ఈ క్రమంలో చాలా మంది చూరుకుగా ఉండే ట్రేడర్లు అవి అందించే బోనస్ షేర్లు, డివిడెండ్లను అందిపుచ్చుకునేందుకు ఆసక్తిగా ట్రేడింగ్ ప్లాన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో జిందాల్ గ్రూప్ కంపెనీ అయిన జిందాల్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ తన పెట్టుబడిదారులకు పెద్ద శుభవార్తను ప్రకటించింది. సంక్రాంతికి మరోవారం రోజులు మిగిలి ఉండగానే కంపెనీ ఇన్వెస్టర్లకు పెద్ద బహుమతిని ప్రకటించింది. పెట్టుబడిదారులకు 4:1 రేషియోలో బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. ఈవార్తలో ఇంట్రాడేలో స్మాల్ క్యాప్ కంపెనీ షేర్లు దాదాపు 5 శాతానికి పైగా లాభపడ్డాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు తమ 52 వారాల గరిష్ఠ ధర రూ.463.9ని తాకాయి. దీంతో గడచిన ఏడాది కాలంలో కంపెనీ షేర్లు తమ ఇన్వెస్టర్లకు 47 శాతానికి పైగా భారీ రాబడిని అందించింది. కంపెనీ ఉచితంగా అర్హులైన ఇన్వెస్టర్లకు షేర్లను భారీగానే ఇస్తోంది. ఇన్వె




స్టర్లు హోల్డ్ చేస్తున్న ప్రతి షేరుకు అదనంగా 4 షేర్లను అందించాలని ప్రస్తుతం నిర్ణయించింది. ఈనెల 7న జరిగిన బోర్డు మీటింగ్‌లో ఈ మేరకు నిర్ణయం తీసుకోబడింది. దీనికి సంబంధించి రికార్డు తేదీని త్వరలోనే ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అలాగే అర్హులైన పెట్టుబడిదారుల డీమ్యాట్ ఖాతాల్లో బోనస్ షేర్లను మార్చి6, 2025నాటికి జమ చేయబడతాయని పేర్కొంది. దీనికోసం అర్హత పొందాలని భావించే ఇన్వెస్టర్లు త్వరలో కంపెనీ ప్రకటించే రికార్డు తేదీ నాటికి వారి డీమ్యాట్ ఖాతాలో షేర్లను కలిగిఉండి కంపెనీ పుస్తకాల్లో షేర్ హోల్డర్‌గా ఉండాల్సి ఉంటుంది. వాస్తవానికి జిందాల్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ రూ.18,000 కోట్ల బీసీ జిందాల్ గ్రూప్‌లో భాగం.

# ఫ్యాక్ట్ చెకింగ్ నిలిపేసిన మెటా

**వాషింగ్టన్, జనవరి 8:** మెటా గ్రూప్ తన ఆన్‌లైన్ సర్వీసులైన ఫేస్‌బుక్, థ్రెడ్స్, ఇన్‌స్టాగ్రామ్‌ల్లో ఫ్యాక్ట్ చెకింగ్‌కు సంబంధించి కీలక నిర్ణ యం తీసుకుంది. ఇకపై వీటిల్లోని థర్డ్ పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ ప్రోగ్రాము నిలిపినట్లు ప్రకటించారు. బదులుగా దీనికి కంపెనీ కమ్యూనిటీ నోట్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు స్పష్టం చేసింది. కమ్యూనిటీ నోట్స్ అంటే కమ్యూనిటీ ఆధారిత వ్యవస్థ వల్ల తప్పుదోవ పట్టించే పోస్టు లను కట్టడి చేయవచ్చని మెటా తెలిపింది. ఇప్పటికే ఈ వ్యవస్థను ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో వాడుతున్నట్లు తెలుస్తుంది. ట్రంప్ త్వరలో అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టనున్న తరుణంలో మెటా ఈ ఫ్యాక్ట్ చేపడుతున్న సదుపాయాన్ని నిలిపి వేస్తున్న నిర్ణయం పట్ల కంపెనీపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూడాలని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే ప్రధాన కంపెనీలు కొత్త ప్రభుత్వం పట్ల అభిమానాన్ని చూరగొనడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మార్పుపై ట్రంప్ అధికారులకు మెటా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అల్టిమేట్ ఫైటింగ్ ఛాంపియన్ షిప్ అధినేత, ట్రంప్ చిరకాల మిత్రుడు డానా వైట్‌ను మెటా బోర్డులో చేర్చుకున్నట్లు కంపెనీ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికి ప్రకటించారు. కఠిన నిర్ణయాలు తప్పవు రాబోయే రోజుల్లో అమెరికాలో మార్పు రావాలని ఆశిస్తున్నట్లు మార్క్ చెప్పారు. అందరూ స్వేచ్ఛగా భావ వ్యక్తీకరణ చేయాలని చెప్పారు. ప్రస్తు తం సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. దాంతో కంపెనీలు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఇటీవల మార్క్ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి నిటిజన్ల మిశ్రమంగా ఉంది. ఇప్పటివరకు మెటా అనుసరించిన ఫ్యాక్ట్ చెకింగ్ విధానంతో ఇటీవల అధికారంలోకి వచ్చిన కన్జర్వేటివ్ పార్టీ నేతలను అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలో భావించారు. ట్రంప్ అధికారంలోకి వస్తే మెటాకు వ్యతిరేకంగా తీసుకునే అవకాశం ఉంటుందని భావించి ముందుగానే మార్క్ ఈ మార్పులు చేశారని కొందరు అభిప్రాయపడుతున్నారు. కన్జర్వేటివ్ మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. అయితే అనేక డిజిటల్ హక్కుల సంఘాలు మాత్రం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. కంపెనీ తీసుకున్న నిర్ణయంతో తప్పుడు సమాచారం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి.



# ఓపెన్ ఎఐ సిఇఒపై సోదరి సంచలన ఆరోపణలు

**వాషింగ్టన్, జనవరి 8:** ఓపెన్ ఐఏ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ (ఓపెన్‌ఏఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్)పై సంబంధిత వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దాదాపు పదేళ్లపాటు సామ్ ఆల్ట్ మన్ తనను ఆసక్తిగా వేధించినట్లు (లైంగిక వేధింపుల ఆరోపణలు) ఆయన సోదరి గుర్తింపు. ఈ మేరకు మిస్సోరీ డిస్ట్రిక్ కోర్టులో దావా వేశారు. తనకు మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచే ఆ దారుణాలను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మిస్సోరీ క్లేటన్‌లోని మా ఇంట్లో నాకు వేధింపులు ఎదురయ్యాయి. నాకు మూడేళ్లు ఉన్నప్పుడు సామ్‌కు పన్నెండేళ్లు. అప్పటి నుంచే వేధింపులు ఎదుర్కొన్నారు. 1997 నుంచి 2006 వరకు అతడు నాపై దారుణంగా వేధింపులకు పాల్పడ్డాడు. చాలాసార్లు వేధింపులను ఎదుర్కోవలసి వచ్చింది. భవిష్యత్తులోనూ కొనసాగుతుందేమో అని సామ్ సోదరి తన దావాలో పేర్కొన్నారు. ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌పై ఆమె గతంలోనూ ఓసారి ఎక్స్ వేదికగా ఈ ఆరోపణలు చేశారు. అయితే, ఈ సారి మాత్రం కోర్టును ఆశ్రయించారు. దీంతో సామ్ ఆల్ట్ మన్ విచారణను ఎదుర్కోవాల్సి ఒందే. అయితే, వేధింపుల ఆరోపణలను ఖండిస్తూ సామ్ ఆల్ట్‌మన్, ఆయన తల్లి, సోదరులు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. సామ్ సోదరి మానసిక స్థితి సరిగా లేదు. ఆమె ఆరోగ్యంపై మేం చాలా ఆందోళన చేస్తున్నాం. మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వారిని జాగ్రత్తగా చూసుకోవడం చాలా కష్టం. ఆమెకు అండగా ఉండేందుకు ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తున్నాం. ఆర్థికంగా సాయం చేసినప్పటికీ.. ఇంకా డబ్బుకోసం డిమాండ్ చేస్తున్నాం. తండ్రి ఆస్తిని అక్రమంగా ఆక్రమించి సొంత కుటుంబసభ్యులపైనే ఆరోపణలకు దిగింది. ఈ పరిస్థితుల్లో, మా కుటుంబగోప్యతను



గౌరవించాలని ప్రతి ఒక్కరికీ కావాలి. ఆమెకు మానసిక ప్రశాంతత చేకూరాలని ప్రార్థిస్తున్నాం. ఆమె వ్యక్తిగత గోప్యతపై దృష్ట్యా మేం దీనిపై బహిరంగంగా స్పందించొద్దని అనుకున్నాం. కానీ ఇప్పుడు కోర్టుకు వెళ్లడంతో ఈ ప్రకటన విడుదల చేయాల్సి వచ్చిందని సామ్ కుటుంబం ప్రకటనలో పేర్కొంది.

# లియో డ్రైఫ్రూట్స్ ఐపిఒ షురూ

**ముంబై, జనవరి 8:** స్టాక్ మార్కెట్లో జాబితా అయిన లియో డ్రైఫ్రూట్స్ అండ్ స్పైసెస్ కంపెనీ బీఎస్‌ఈ ఎస్‌ఎమ్‌ఈ కేటగిరీలో వచ్చిన ఐపీవో 30.77శాతం ప్రీమియం ధర వద్ద లిస్ట్ కావటంతో పెట్టుబడిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక్కో షేరు రూ.68 రేటు వద్ద మార్కెట్లోకి గ్రాండ్ ఎంట్రీని నమోదు చేశాయి. దీంతో ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.116.29 కోట్లుగా కొనసాగుతోంది. వాస్తవానికి కంపెనీ తాజా ఐపీవోద్వారా దేశీయస్టాక్‌మార్కెట్ల నుంచి రూ.25.12 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 48.30 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. లియో డ్రైఫ్రూట్స్ అండ్ స్పైసెస్ కంపెనీ తన ఐపీవోను సాధారణ ఇన్వెస్టర్లకోసం జనవరి 1 నుంచి జనవరి 3 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంచింది. కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.5152గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇదేక్రమంలో లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించటంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1,04,000 పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఐపీవో ప్రక్రియలో భాగంగా కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.6.88 కోట్లను సమీకరించింది. ఐపీవోకి ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 52.21శాతంగా ఉండగా ప్రస్తుతం 38.11 శాతానికి తగ్గింది. మహారాష్ట్ర కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీ తాజా ఐపీవో ద్వారా సమీకరిస్తున్న మొత్తాన్ని ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరా లతో పాటు బ్రాండింగ్, అడ్వర్టైజింగ్ అండ్ మార్కెటింగ్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14